


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX


**పవన్ కల్యాణ్ పుట్టినరోజున కీలక ఘట్టం.. రేపు 'జనసేన యువజన విభాగం' ఆవిష్కరణ**




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 237 | బుధవారం 02 - 09 -2026 | పేజీలు : 12 | వెల-3


## మహిళా శక్తికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి నిదర్శనం





**మొగల్తూరు బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 1 నంది పత్రిక** జిల్లా అభివృద్ధిలో పురుష కలెక్టర్‌తో సమానంగా సమర్థవంతంగా పనిచేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. జిల్లా అభివృద్ధి కోసం మహిళా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పురుష కలెక్టర్‌తో సమానంగా ఎంతో సమర్థవంతంగా పనిచేస్తున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. మొగల్తూరులో నిర్వహించిన 'పేదల సేవలో ప్రజా వేదిక'

2లో

## మత్స్యకారునికి పెన్షన్ అందజేసిన సీఎం చంద్రబాబు నాయుడు





2లో

**మొగల్తూరు బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 1 నంది పత్రిక**

పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం నియోజకవర్గం మొగల్తూరులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం పర్యటించారు. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా మత్స్యకారుల కుటుంబాలకు పింఛను పంపిణీ చేశారు. వేటకు వెళ్లే ఫెర్రీ పాయింట్‌కు ముఖ్యమంత్రి మొదట చేరుకున్నారు. పడవల వద్ద కూర్చున్న పలుగురు మత్స్యకారులతో ముచ్చటించారు. తిరుమని స్వామి అనే మత్స్యకారునికి స్వయంగా సీఎం పింఛను సొమ్మును అందజేశారు. వారి కుటుంబాల యోగక్షేమాలు, సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే పథకాల పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. వేట సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను కూడా సీఎం అడిగి తెలుసుకున్నారు. సముద్రంలో మత్స్యకారులు గల్లంతవుతున్న ఘటనలపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల దాదాపు 20 రోజుల పాటు సముద్రంలో కనిపించకుండా పోయిన కోనసీమకు చెందిన మత్స్యకారులను సురక్షితంగా తిరిగి తీసుకురావడంలో కోస్ట్‌గార్డ్, నేవీ, కేంద్ర మెరైన్ విభాగాల సహకారం తీసుకున్న విషయాన్ని సీఎం చంద్రబాబు వారికి వివరించారు. మత్స్యకారుల భద్రతకు అత్యంత

# పెన్షన్లతో ఆర్థిక భరోసా

**భీమవరం, బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 1 నంది పత్రిక**

**కుటుంబంలో పెరిగిన గౌరవం**

**ఇప్పటి వరకూ రూ. 75 వేల 503 కోట్ల పెన్షన్లు ఇచ్చాం**

**వీటితో మూడు పోలవరాలు కట్టగలం**

**మంచి కోసం సూచనలు,సలహాలు స్వీకరిస్తా**

**అభివృద్ధిని అడ్డుకుంటున్న గొడ్డలిపార్టీ**

**మీ దీవెనలు ఇలాగే ఉంటే ఇంకా అభివృద్ధి చేస్తా**

**మొగల్తూరు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో చంద్రబాబు**

2లో

భీమవరం,సెప్టెంబర్1(ఆర్ఎన్ఎ): పెన్షన్లతో పేద కుటుంబాల్లో భరోసా నింపామని సిఎం చంద్రబాబు



పెన్షన్లతో పేద కుటుంబాల్లో భరోసా నింపామని సిఎం చంద్రబాబు

## అక్షర ఆంధ్రకు అద్భుత ఫలితాలు.. వచ్చే సెప్టెంబరుకు 100 శాతం అక్షరాస్యత

- పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య శాఖలపై మంత్రి నారా లోకేశ్ సమీక్ష
- వచ్చే ఏడాది సెప్టెంబర్ నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధనకు పక్కా ప్రణాళికలు
- అక్షర ఆంధ్ర కార్యక్రమంతో ఏడాదిలో 25 లక్షల మందికి అక్షరజ్ఞానం
- బడిబయట ఉన్న 1.64 లక్షల మంది పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని ఆదేశం
- మధ్యాహ్న భోజనంపై ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని తల్లిదండ్రులకు, టీచర్లకు సూచన
- ఇంటర్ విద్యార్థులకు 'తల్లికి వందనం' కింద రూ.1051 కోట్ల ఆర్థిక సాయం

2లో



రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేసి, సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. 'అక్షర ఆంధ్ర' కార్యక్రమం ఉద్యమంలా సాగుతోందని, దీని ద్వారా వచ్చే ఏడాది సెప్టెంబర్ నాటికి రాష్ట్రాన్ని వంద శాతం అక్షరాస్యత సాధించిన రాష్ట్రంగా నిలపాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో

## స్వదేశీ నినాదంతో ముందుకు సాగండి

**బంగారాన్ని అనవసరంగా కొనకండి**

2లో

**డెస్టినేషన్ పేరుతో విదేశాల్లో పెళ్లిళ్లకు దూరం కండి**

**దేశప్రజల సమిష్టి కృషితోనే జిడిపి వృద్ధిరేటు**

**దేశ జీడీపీ 7.8 శాతం మేర వృద్ధి సాధించడం గర్వకారణం**

**ఇన్‌స్టా వేదికగా ప్రధాని మోడీ దేశ ప్రజలకు అభినందనలు**



భారత్ సాధించిన వృద్ధి రేటు దేశ సమష్టి శక్తికి నిదర్శనమని భారత ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. నిరాశావాదులు మాత్రం తమ అసత్యాలను వ్యాప్తి చేస్తూనే ఉన్నారని విమర్శించారు. యుద్ధాలు, సరఫరా వ్యవస్థల్లో అడ్డంకుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నప్పటికీ భారత్ మెరుగైన వృద్ధి రేటు సాధించిందని చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారత దేశ జీడీపీ ఏకంగా 7.8 శాతం మేర వృద్ధి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు అభినందనలు చెప్పారు. 7.8 శాతం వృద్ధి రేటు నమోదవడంతో దేశవ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోందని అన్నారు.

## జిడిపి వృద్ధిరేటు గణాంకాల గారడీ

**ధరలు మోత మోగిస్తుంటే..వృద్ధి ఎలా సాధ్యం**

**ప్రధాని వ్యాఖ్యలపై మండిపడ్డ జైరామ్ రమేశ్**



భారత దేశ జీడీపీ 7.8 శాతం మేర వృద్ధి సాధించిందన్న ప్రధాని మోదీ వ్యాఖ్యలపై రాజ్యసభ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు. అవన్నీ ప్రచారార్భాటమేనని కొట్టిపారేశారు. గణంకాల గారడీతో మోదీ

## పులివెందులలో జగన్ కు ఘనస్వాగతం పలికిన వైసీపీ శ్రేణులు

**రెండు రోజుల పర్యటన నిమిత్తం పులివెందుల చేరుకున్న జగన్**

**తన క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన వైసీపీ అధినేత**

**రేపు వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొననున్న జగన్**

2లో



వైసీపీ అధినేత జగన్ రెండు రోజుల పర్యటన నిమిత్తం పులివెందులకు చేరుకున్నారు. సెప్టెంబర్ 1, 2 తేదీల్లో సాగనున్న ఈ పర్యటనలో భాగంగా ఈరోజు మధ్యాహ్నం 12 గంటలకు ఆయన పులివెందుల చేరుకోగా... హెలిప్యాడ్ వద్ద పార్టీ నాయకులు, స్థానిక శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా జగన్ భాకరాపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో

# ఎల్‌నినోపై 'డీప్' అస్త్రం!

**కేంద్ర పోర్టల్ ద్వారా విద్యుత్ కొనుగోలుకు టెండర్ల ఆహ్వానం**

**తక్కువ ధరకే కరెంటు లభించే అవకాశం**

**సమన్వయ కమిటీ భేటీలో విజయానంద్**

2లో



ఎల్‌నినోతో రాష్ట్ర విద్యుత్ సంస్థలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి. తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా ప్రధాన రిజర్వాయర్లలో నీటి నిల్వలు అడుగంటడంతో జలవిద్యుదుత్పత్తి దాదాపు నిలిచిపోయింది. మరోవైపు విద్యుత్ డిమాండ్ గతేడాది ఇదే సమయానికంటే 20 శాతం పెరిగింది. ఈ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు విద్యుత్ శాఖ ప్రయత్నాలు ప్రారంభించింది. ఎల్‌నినో కష్టాలను డీఈఈపీ (డిస్కవరీ ఆఫ్ ఎఫిషియంట్ ఎలక్ట్రిసిటీ ప్రైస్-డీప్)తో ఎదుర్కోవాలని నిర్ణయించింది. రానున్న వేసవి డిమాండ్‌ను తీర్చేందుకు కావలసిన విద్యుత్‌ను అతితక్కువ ధరకే సమకూర్చుకునేందుకు రాష్ట్ర డిస్కంలు కేంద్ర విద్యుత్ శాఖ నిర్వహించే 'డీప్' పోర్టల్‌లో టెండర్లను ఆహ్వానించినట్లు ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మంగళవారం వెల్లడించారు. విజయవాడ విద్యుత్ సౌధలో ఏపీ విద్యుత్ సమన్వయ కమిటీ (ఏపీపీసీసీ), రాష్ట్ర డిస్కంల అధికారులతో ఆయన సమావేశమయ్యారు. రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితి, సెప్టెంబరు, అక్టోబరులో కరెంటు సరఫరా ప్రణాళికలపై చర్చించారు. సెప్టెంబరులో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ సుమారు 13,500 మెగావాట్లు,

# పెన్షన్లతో ఆర్థిక భరోసా

ఇప్పుడు ఆయా కుటుంబాల్లో పెద్దలకు గౌరవం దక్కుతోందన్నారు. మహిళలు స్వయం సమృద్ధి సాధించడానికి డ్వాక్రా సంఘాలను స్థాపించామని సీఎం తెలిపారు. తన తల్లికి వచ్చిన కష్టం ఎవరికీ రాకూడదని దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామన్నారు. ప్రస్తుతం మగవారితో సమానంగా ఆడవారు ఎదిగారని అన్నారు. భవిష్యత్తులో మగవారిని మించిపోయినా ఆశ్చర్యపోనక్కర్లేదని చెప్పుకొచ్చారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెన్షన్లు ఇస్తూ ఆదుకుంటున్నామన్నారు. దేశంలో నాలుగు వేలు, ఆరువేలు, పదివేలు, పదిహేను వేలు పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం ఏపీనే అని అన్నారు. ఇప్పటి వరకూ 75 వేల 503 కోట్ల రూపాయలను పెన్షన్లు ఇచ్చామని.. ఆ డబ్బుతో మూడు పోలవరం ప్రాజెక్టులు కట్టవచ్చున్నారు. ఆర్థిక అసమానతలు పోవాలని.. అందరికీ సంక్షేమం అందాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. 45 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎన్నోసార్లు నరసాపురం వచ్చానని..అనేక పాలనా సంస్కరణలకు నాంది పలికామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మొగల్తూరులో లబ్దిదారులకు పెన్షన్లను పంపిణీ చేసిన అనంతరం ప్రజావేదిక సభలో సీఎం మాట్లాడుతూ.. తనకు మొగల్తూరు కొత్తేమీ కాదన్నారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, ఉపసభాపతి రఘురామకృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు. ప్రజా కార్యక్రమాల్లో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో కోలుకోలేని విధ్వంసం జరిగిందని విమర్శించారు. అటువంటి పరిస్థితి నుంచి 94 శాతం సీట్లలో, 54 శాతం ఓట్లతో కూటమిని ప్రజలు గెలిపించారని అన్నారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి ఇంకా బాగా జరగాలి.. అందుకోసం సలహాలు, సూచనలు చెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. సంక్షేమం పేదవాడిని నిలబెట్టాలి.. తాత్కాలిక ఉపశమనం ఉండాలన్నారు. చైనా సామెతను ఉదాహరిస్తూ..చేపలు అందించడం కాదు..చేపలు పట్టించడం నేర్పాలని అన్నారు. ప్రతి ఒక్కరూ స్వయం సమృద్ధి సాధించాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. ఆడ బిడ్డలు ఎక్కడికి వెళ్లాలన్నా.. ఉచిత బస్సులు తెచ్చాం. దీపం పథకం ద్వారా 3 సిలిండర్లు ఇస్తున్నాం. పేదల సేవ కోసమే మొగల్తూరు వచ్చాను. సీఎం స్థాయిలో అనేక మార్పులు చేశాను. ఎంత సేవ చేసినా మీ రుణం తీర్చుకోలేను. అనేక సంస్కరణలకు నాంది పలికాం.. ప్రజా చైతన్య కార్యక్రమాలు తెచ్చాం. ఎన్నికల్లో మీరిచ్చిన తీర్పును ఎన్నటికీ మర్చిపోలేను. వైకాపా హయాంలో రాష్ట్రానికి కోలుకోలేని నష్టం జరిగింది. కూటమిగా ఏర్పడి రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెడుతున్నాం. 45 సంవత్సరాలుగా వెనుకబడిన వర్గాలు తెదేపాని అంటిపెట్టుకునే ఉన్నాయి. ఆర్టీసీలో మహిళా కండక్టర్ల వ్యవస్థను తీసుకొచ్చాం. త్వరలో మహిళా డ్రైవర్ల వ్యవస్థను తీసుకొస్తాం. వడ్డెర సమాజిక వర్గానికి మైనింగ్ లీజులు పెట్టాం. గౌడ్ కులానికి మద్యంషాపులు కేటాయిస్తున్నాం. డీఎస్సీపై వైకాపా 350 కేసులు వేసింది. వైకాపా చేస్తోన్న ప్రచారాన్ని డీఎస్సీ ఉద్యోగులు వ్యతిరేకిస్తున్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పింఛన్లు పెంచాం. పేదల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. పేదలకు చేయూతనిస్తే ఏదైనా సాధించే సత్తా ఉంటుందని చంద్రబాబు అన్నారు. కొన్ని రోజుల్లో ఎలక్ట్రిక్ బస్సులు వస్తున్నాయని.. వాటిని మహిళలు నడపాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. డ్వాక్రా ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి అయ్యేలా చూస్తామని చెప్పారు. మత్స్యకారులకు వేట విరామ సమయంలో ఆర్థిక సహాయాన్ని ఇవ్వడాన్ని తానే ప్రారంభించానని తెలిపారు. ఎలాంటి మంచి పనులు చేసినా అడ్డుపడుతున్నారని ప్రతిపక్షంపై మండిపడ్డారు. ఏజెన్సీలోని పిల్లలకు మెరుగైన విద్య అందిస్తే, ప్రపంచంలోనే మెరుగైన అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని అన్నారు. వాటన్నింటికీ గొడ్డలి పార్టీ అడ్డుపడుతోందని విమర్శించారు. 'ఎంత అడ్డుపడినా నా ఆశయాన్ని ఆపలేరు' అని స్పష్టం చేశారు. డీఎస్సీని అడ్డుకోవడానికి 350 పిటిషన్లు వేశారని.. పారదర్శకంగా ఉద్యోగాలు ఇస్తే, కోడిగుడ్డుకు ఈకలు పీకుతున్నట్లు వ్యవహరిస్తున్నారంటూ ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎస్సీలో టీచర్లుగా ఎంపికైన వారు గొడ్డలి పార్టీని హెచ్చరించినా వారిలో మార్పులేదన్నారు. త్వరలో ఏసీ బస్సులు వస్తున్నాయని.. మహిళలు ఉచితంగా ఆ బస్సుల్లో ఎక్కే రోజులు రాబోతున్నాయని తెలిపారు. మహిళలు ఇంటిపైన సోలార్ పెట్టుకుంటే విద్యుత్ తయారు అవుతుందని.. దానివలన కొన్ని రోజుల్లో ఉచితంగా కరెంటు పొందవచ్చని సూచించారు. వేసవికాలంలో ఎండలు ఎక్కువ ఉంటాయి కాబట్టి.. ఏసీలు పెట్టుకోవచ్చని.. అదనంగా ఉండే విద్యుత్‌ను అమ్ముకోవచ్చ న్నారు. ప్రతి ఇంట్లో ఒక చిన్న పారిశ్రామికవేత్త రావాలని వన్ హౌస్- వన్ ఆంత్రప్రెన్యూర్ అనే పథకాన్ని తీసుకువచ్చినట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. అందరూ ప్రయత్నం చేస్తే మార్పు ఖచ్చితంగా వస్తుందని.. అనుకుంటే సాధించగలుగుతారని చంద్రబాబు అన్నారు. ఇప్పటికే 5 లక్షల 90 వేలు ఇళ్లు పూర్తి చేశామని.. మరో అయిదు లక్షల ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. అప్పట్లో పరిశ్రమలను పారద్రోలారని.. కూటమి అధికారంలోకి వచ్చాక 22 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని చెప్పుకొచ్చారు. వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బుధవారం గోదావరి నీటిని ఉత్తరాంధ్రకు తీసుకెళ్లబోతున్నామని.. చరిత్రను మార్చబోతున్నామని తెలిపారు. భవిష్యత్తులో గోదావరి, కృష్ణా, కావేరి నదులను అనుసంధానం చేస్తామని వెల్లడించారు. మూడేళ్లుగా కరెంటు ఛార్జీలు పెంచలేదని, తగ్గించామని సీఎం అన్నారు. వైసీపీ హయాంలో 9 సార్లు 32 వేల కోట్ల రూపాయల మేర ఛార్జీలు పెంచారని చెప్పారు. లక్షా 50 వేల కోట్లు విద్యుత్ నిమిత్తం అప్పులు చేశారని వివరించారు. రెండు రూపాయలకు కిలో బియ్యం ఇచ్చి పేదలను ఆదుకున్న యుగపురుషుడు ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. యూనిట్ రూపాయిన్నరకే ఆక్వాకు కరెంటు ఇస్తూ.. రూ.1200 కోట్లు సబ్సిడీ ఇస్తున్నామని అన్నారు. కేరళంలో ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అనునిత్యం ప్రజల గురించే ఆలోచిస్తున్నారని తెలిపారు. గొడ్డలి పార్టీకి వణుకు పుట్టిందని.. స్థానిక ఎన్నికల్లో ఏకగ్రీవం అయితే ఊరుకోమని అంటున్నారని చంద్రబాబు తెలిపారు. ప్రజలు ఏకగ్రీవం చేస్తే వారేం చేస్తారని ప్రశ్నించారు. ఆయారాం, గయారాంలకు చెక్ పెట్టేందుకే మున్సిపల్ ఎన్నికల్లో ప్రత్యక్ష ఎన్నికలను తీసుకువచ్చామన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు తీసుకువస్తే, మళ్లీ గొడ్డలి పార్టీ కోర్టుకు వెళ్లిందని.. చిత్తుచిత్తుగా ఓడిపోతామనే భయంతో సర్ పేరుతో మళ్లీ కోర్టుకు వెళ్లారని దుయ్యబట్టారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉంటే చాలదని.. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఉండాలని అన్నారు.

సమాజంలో కలుషితం పోవాలని తెలిపారు. జనవరి నుంచి సంజీవని పథకాన్ని తీసుకొస్తున్నామని.. అప్పుడు డాక్టర్లే ప్రజల దగ్గరకు వస్తారన్నారు. 'రాబోయే రోజుల్లో మీ ఫోనే మీకు సర్వస్వం. ఏ పని చేయాలన్నా ఫోన్ ద్వారా చేయవచ్చు. మీ అందరూ ఆనందంగా ఉండడానికి ఏమైనా చేస్తాను. దానిని మీరు కూడా ఉపయోగించుకోవాలి. గొడ్డలి పార్టీ కులాలు, మతాల పేరుతో రెచ్చగొడుతోంది. ప్రజలు కూడా ఆలోచించుకోవాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# అక్షర ఆంధ్రకు అద్భుత ఫలితాలు.. వచ్చే సెప్టెంబరుకు 100 శాతం అక్షరాస్యత

మంగళవారం పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య శాఖల ఉన్నతాధికారులతో మంత్రి నారా లోకేశ్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా విద్యావ్యవస్థలో చేపడుతున్న సంస్కరణలు, కార్యక్రమాల పురోగతిని ఆయన సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... 2024 నాటికి రాష్ట్ర అక్షరాస్యత శాతం కేవలం 72.6 శాతంతో దేశంలోనే అట్టడుగున ఉందని, అయితే గత ఏడాదిగా కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో కేవలం ఒక్క ఏడాదిలోనే 25 లక్షల మంది నిరక్షరాస్యులు అక్షరాస్యులుగా మారారని తెలిపారు. ఈ కృషిని కేంద్ర ప్రభుత్వం కూడా అభినందించిందని అధికారులు మంత్రి దృష్టికి తీసుకురాగా, ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల కేంద్రం విడుదల చేసిన వయోజన విద్య పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర అక్షరాస్యత శాతం 10 శాతం పెరిగి 82.1 శాతానికి చేరుకుందని, ఇదే స్ఫూర్తితో 2027 సెప్టెంబర్ నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధించాలని కోరారు. ఇందుకు అనుగుణంగా 2027 మార్చి నాటికి మరో 25 లక్షల మందిని, ఆపై సెప్టెంబర్ నాటికి మిగిలిన 27 లక్షల మందిని అక్షరాస్యులుగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు అధికారులు వివరించారు. 11 ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ బృహత్ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి, ప్రజల్లో విస్తృత చైతన్యం తీసుకురావాలని మంత్రి నారా లోకేశ్ సూచించారు.

**బడిబయట పిల్లలందరినీ బడిలో చేర్పించాలి**

పాఠశాల విద్యపై సమీక్షిస్తూ, రాష్ట్రంలో బడిబయట ఉన్న 1,64,821 మంది పిల్లలను గుర్తించి, వారందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. ఈ ఏడాది ఇప్పటికే 33 వేల మందిని పాఠశాలల్లో చేర్పించామని, మిగిలిన వారి వివరాలను 'లీప్' యాప్ ద్వారా ప్రధానోపాధ్యాయులకు పంపామని పాఠశాల విద్య డైరెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. పిల్లలను బడికి పంపేలా తల్లిదండ్రులను చైతన్యవంతం చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల హాజరు శాతం 98.97 శాతంగా ఉండటంపై సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, విద్యార్థుల హాజరు శాతాన్ని కూడా పెంచాలని సూచించారు. వరుసగా మూడు రోజులు బడికి రాని విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వాలని, ఈ బాధ్యతను పాఠశాల యాజమాన్య కమిటీలకు అప్పగించాలని స్పష్టం చేశారు.

**ఇంటర్ విద్యలో పురోగతి**

ఈ ఏడాది ఇంటర్మీడియట్ రెండో సంవత్సరంలో మంచి ఉత్తీర్ణత సాధించామని, గత ఏడాదితో పోలిస్తే సుమారు 10 వేల అడ్మిషన్లు పెరిగాయని ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ రంజిత్ బాషా తెలిపారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం 'సంకల్ప్ అకడమిక్ సపోర్ట్ ప్రోగ్రామ్' కింద ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు రూట్ మ్యాప్ సిద్ధం చేశామన్నారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా ఈ ఏడాది ఇంటర్ విద్యార్థులకు రూ.1051 కోట్లు అందించామని, మొదటి సంవత్సరం విద్యార్థులకు కూడా త్వరలో అందిస్తామని చెప్పారు. ఇంటర్ విద్యార్థులకు సంబంధించి నూరుశాతం అపార్ (ఞాా=) ఐడీ ఇంటిగ్రేషన్ పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

**మధ్యాహ్న భోజనం నాణ్యతపై రాజీ లేదు**

మధ్యాహ్న భోజనం పథకం నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. నాణ్యతపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు 'లీప్' యాప్ ద్వారా ఎప్పటికప్పుడు ఫీడ్‌బ్యాక్ అందించాలని కోరారు. అలాగే, విద్యార్థుల్లో ఒత్తిడి లేని అభ్యసన వాతావరణాన్ని కల్పించడంపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని సూచిం చారు. ఉపాధ్యాయులకు ఏఐ టూల్స్‌పై శిక్షణ ఇచ్చేందుకు 'ఏఐ సమర్థ్' కార్యక్రమం చేపడుతున్నామని, ఈనెల 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 192 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తామని అధికారులు తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు స్పెషల్ టెట్ నిర్వహణ, పదో తరగతి విద్యార్థుల కోసం 'మిషన్ మార్చి-2026'పై కూడా సమావేశంలో చర్చిం చారు. రాష్ట్రవ్యాప్తంగా 125 కేంద్రాల్లో ఆటిజం సెంటర్లు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి శ్యామలరావు, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. శ్రీనివాసరావు, పాఠశాల విద్య మౌలిక సదుపాయాల సంస్థ ఎండీ దీవెన్ రెడ్డి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎల్‌నినోపై 'డీప్' అస్త్రం!

అక్టోబరులో 12 వేల మెగావాట్లు ఉండే అవకాశం ఉందని.. దాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు సిద్ధమవ్వాలని అధికారులను ఆదేశించారు. రానున్న వేసవిలో డిమాండ్‌ను ఎదుర్కొనేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇందులో భాగంగానే 'డీప్' టెండర్లను ఆహ్వానించామని, పునరుత్పాదక ఇందన ఉత్పత్తిపై కూడా దృష్టి సారించాలని స్పష్టంచేశారు.

**డీప్‌తో ప్రయోజనమిదీ..** రాష్ట్రంలో డిమాండ్‌కు తగినట్లుగా ఉత్పత్తి లేని సమయంలో బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అప్పటికప్పుడు కొనాలంటే యూనిట్‌కు రూ.10వరకు వెచ్చించాల్సి ఉంటుంది. కొనుగోలు వ్యయాన్ని తగ్గించుకోవాలంటే ముందస్తు ప్రణాళిక ముఖ్యం. దీనికి 'డీప్' పోర్టల్ బాగా ఉపయోగపడుతుంది. ఈ పోర్టల్ ద్వారా టెండర్లను ఆహ్వానిస్తే అతి తక్కువ ధరకు.. యూనిట్ రూ.4లోపే విద్యుత్ లభ్యమయ్యే అవకాశం ఉంటుంది.

**సోలార్ రూఫ్‌టాఫ్‌లో 4వ స్థానం**

సోలార్ రూఫ్‌టాప్ కనెక్షన్లలో ఆగస్టు 30 వరకు 4.93 లక్షల కనెక్షన్లు ఏర్పాటు చేయడం ద్వారా ఏపీ జాతీయస్థాయిలో 4వ స్థానంలో నిలిచిందని విజయానంద్ తెలిపారు. ఇందులో ఎస్సీ, ఎస్టీ వినియోగదారుల కోసం ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేసిన 3.01 లక్షల కనెక్షన్లు కూడా ఉన్నాయని చెప్పారు. వీరికి ఈనెలాఖరుకల్లా సోలార్ రూఫ్‌టాప్ ఇన్‌స్టాలేషన్లు పూర్తి చేయాలని డిస్కంలను ఆదేశించారు.

**సవాళ్ల నడుమే సమర్థ సరఫరా**

రాష్ట్ర థర్మల్ సామర్థ్యం 8902 మెగావాట్లు కాగా.. ఆగస్టులో సగటున 5904 మెగావాట్లు మాత్రమే అందుబాటులోకి వచ్చింది. విద్యుత్ లభ్యత తగ్గడానికి.. ఎన్‌టీటీపీఎస్‌లో యూనిట్-3, 4.. ఆర్‌టీపీపీ యూనిట్-5, 6.. హిందూజా నేషనల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో యూనిట్-2.. ఎస్‌డీఎస్‌టీపీఎస్‌లో యూనిట్-3లో జరిగిన మరమ్మతులు, ఓవర్‌హాల్ పనులే ప్రధాన కారణం. ఇన్ని సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ ఆగస్టులో రాష్ట్ర గ్రిడ్ డిమాండ్‌ను సగటున రోజుకు 269 మిలియన్ యూనిట్ల మేర తీర్చామని చెప్పారు.

**91.30 కోట్లు బకాయిలు విడుదల**

వివిధ ప్రభుత్వ శాఖల విద్యుత్ బకాయిల కోసం రూ.91.30 కోట్లను విడుదల చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల విద్యుత్ వినియోగ చార్జీల చెల్లింపుల కోసం ఈ మొత్తాన్ని డిస్కంలకు చెల్లించనున్నారు. పంచాయతీరాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, సాగునీటి శాఖ మినహా మిగిలిన ప్రభుత్వ శాఖలకు సంబంధించి 2026-27 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికం వరకు ఉన్న విద్యుత్ బిల్లుల చెల్లింపుల కోసం ఈ నిధులను కేటాయించారు.

**రాజధాని విద్యుత్ ప్రణాళిక భేష్**

రాజధాని అమరావతి ప్రాంతంలో అమలు చేయనున్న విద్యుత్ ప్రణాళికను డెన్మార్క్ బృందం ప్రశంసించింది. భారత్-డెన్మార్క్ ఇంధన భాగస్వామ్యంలో భాగంగా మంగళవారం డెన్మార్క్ ప్రతినిధులు సీపీడీసీఎల్ అధికారులతో సమావేశమయ్యారు. సీఎండీ పుల్లారావు అమరావతి విద్యుత్ ప్రణాళికను వివరించారు. సమావేశంలో సీపీడీసీఎల్ డైరెక్టర్లు ఆవుల మురళీకృష్ణ, టీవీఎసఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి నిదర్శనం

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని ఉద్దేశించి ముఖ్యమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చూపిస్తున్న చొరవ, పనితీరు అభినందనీయమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మహిళల్లో ఎంతో శక్తి, సామర్థ్యం ఉందని, వాటిని సద్వినియోగం చేసుకుంటే మరింత ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. జిల్లా కలెక్టర్‌గా చదలవాడ నాగరాణి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారని ప్రశంసించారు.మహిళా సాధికారతకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఒక స్ఫూర్తిదాయకమైన ఉదాహరణగా నిలుస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు. మహిళలు ఆమెను స్ఫూర్తిగా తీసుకుని అన్ని రంగాల్లో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహిళలకు ఉన్న శక్తి, సామర్థ్యాలను గుర్తించి, వాటిని ప్రజాసేవ, సమాజ అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు సేవ చేయడంలో మహిళలు ఎక్కడా వెనుకబడాల్సిన అవసరం లేదని, సమర్థత, అంకితభావంతో పనిచేస్తే ఏ బాధ్యతనైనా విజయవంతంగా నిర్వహించగలరని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పనితీరును స్వయంగా ప్రశంసించడం పట్ల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా వర్గాలు హర్షం వ్యక్తం చేశారు.

## మత్స్యకారునికి పెన్షన్ అందజేసిన సీఎం చంద్రబాబు నాయుడు

ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పథకాలు అమలవుతున్న తీరును సీఎం చంద్రబాబుని అడిగి తెలుసుకున్నారు. మత్స్యకారుల సేవలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న రూ.20 వేల ఆర్థిక సాయం వేట నిషేధ సమయంలో తమను ఆదుకుంటోందని మత్స్యకారులు సీఎంకు తెలిపారు. ఈ సమయంలోనే తమతో పాటు పడవలోకి రావాలని ఓ మత్స్యకారుడు సీఎంను ఆహ్వానించారు. వారి ఆహ్వానం మేరకు మత్స్యకారులతో కలిసి బోటులో ప్రయాణించారు. సముద్రంలో వేటకు వెళ్లినప్పుడు రోజువారీ జీవితం ఎలా ఉంటుంది? ఎన్ని గంటలు సముద్రంలో ఉండాలి? ఆ సమయంలో భోజనం ఎలా చేస్తారు? వంటి విషయాలను సీఎం అడిగి తెలుసుకున్నారు.

## స్వదేశీ నినాదంతో ముందుకు సాగండి

దేశ ప్రజల పట్టుదల, శక్తిసామర్థ్యాలు గొప్పవని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నా భారత్ వృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. భారత దేశ ప్రగతిని ఇలాగే కొనసాగించాల్సిన అవసరం ఉందని కూడా ప్రధాని చెప్పారు. ఆత్మనిర్భరత సాధించడం అవసరమని మరోసారి చెప్పారు. స్వదేశీ వస్తువులకు దేశ ప్రజలు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనవసర విదేశీ పర్యటనలు, బంగారం కొనుగోళ్లు వద్దని అన్నారు. విదేశీ మారకనిల్వల పొదుపు కోసం భారత్‌లోనే వివాహాది శుభకార్యాలు జరుపుకోవాలని సూచరించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు అభినందనలు తెలిపిన ఆయన.. గతంలో చేసిన విజ్ఞప్తినే మరోసారి గుర్తుచేశారు. స్వదేశీ వస్తువులనే కొనుగోలు చేయాలని, విదేశీ ప్రయాణాలు వద్దని, అవసరం లేకుండా బంగారం కొనొద్దని మరోసారి కోరారు. ప్రస్తుతం కిర్గిస్థాన్ పర్యటనలో ఉన్న ఆయన ఈ మేరకు ఇన్‌స్టా వీడియో విడుదల చేశారు. దేశ ప్రజలకు అభినందనలు. 7.8? వృద్ధి గొప్ప విషయం. ప్రజల సంకల్ప బలం, కృషికి ఇది నిదర్శనం. ప్రపంచం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో భారత్ ఈ అసాధారణ ఘనతను దక్కించుకుంది. ప్రపంచం యుద్ధంలో మునిగిపోయింది. ఎటుచూసినా యుద్ధ వార్తలే.. సంక్షోభాలే. సరఫరా గొలుసు పూర్తిగా దెబ్బతింది. 2020లో కొవిడ్ తర్వాత నుంచి నేటి వరకు ఎక్కడా స్థిరత్వం కనిపించడం లేదు. అయినా భారత్ పురోగమిస్తోందని మోదీ తన వీడియోలో పేర్కొన్నారు. పర్యటనల కోసం విదేశాలకు వెళ్లొద్దు. విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు దూరంగా ఉండండి. 'భారత్‌లోనే వివాహం చేసుకోండి' అనే మంత్రాన్నే మనం పాటిద్దాం. అవసరం లేకపోతే బంగారాన్ని కొనడం మానుకోండి. స్థానికంగా తయారైన వస్తువులు, సేవలు ఎంత ఎక్కువగా ఎంచుకుంటే.. దేశం అంత ఎక్కువగా అభివృద్ధి చెందుతుంది. మనం స్వావలంబనకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉంటే.. స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తయ్యేనాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదుగుతామనే విశ్వాసం నాకు ఉందని మోదీ పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనా వేసిన 7 శాతం కంటే ప్రస్తుత వృద్ధి రేటు ఎక్కువ. అమెరికా- ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయంగా అనిశ్చితులు, ఇంధన సరఫరాకు అవరోధాలు వంటి పరిస్థితులను తట్టుకొని భారత ఆర్థిక వ్యవస్థ రాణించడం విశేషం. ఈ వృద్ధిని దేశ ప్రజలు వేడుకలా నిర్వహించుకోవాలి. అదే సమయంలో వికసిత్ భారత్ దిశగా కృషి చేయాలి. 140 కోట్ల మంది ప్రజల ఐక్యత.. దేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్తుందని ప్రధాని అన్నారు.

## జిడిపి వృద్ధిరేటు గణాంకాల గారడీ

ప్రభుత్వం ప్రజలను భ్రమల్లో ముంచెత్తు తోందని ఎంపీ జైరాం రమేశ్ ఆరోపించారు. దేశంలో పెట్టుబడులు, వినియోగం మందగించాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 'హై వోల్టేజ్' ధరల భారాన్ని సామాన్యులపై మోపుతోందని ఆరోపించారు. ముడిసరకుల ధరలు పెరగడంతో సామాన్యుల సొంతింటి కలలు కల్లలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ధరాభారం కేవలం వంటింటికే పరిమితం కాలేదని అన్నారు. రాగి వైర్ ధర రూ. 850 నుంచి రూ. 1,700 కి, అల్యూమినియం ధర రూ. 350 నుంచి రూ. 650 కి చేరిందని వెల్లడించారు. 1,000 చదరపు అడుగుల ఇంటికి వైరింగ్ ఖర్చు రూ. 50 వేల నుంచి లక్ష రూపాయిలకు పెరిగిందని చెప్పారు. హోమ్ అప్లయన్సెస్, ఎల్ఈడీ లైట్లు, ఫ్యాన్లు, సోలార్ ప్యానెళ్ల ధరలు 10 నుంచి 20 శాతం వరకు పెరిగాయని అన్నారు. స్విచ్ సాకెట్లు, మెయిన్ లైన్ కేబుల్స్, టైల్స్, కార్మికులు ఖర్చు ఇలా అన్ని పెరిగాయని అన్నారు. ధరాభారం అన్ని వైపుల నుంచి ప్రజలకు షాకులిస్తోందని వ్యాఖ్యానించారు. ఇంత జరుగుతున్నా కూడా మోదీ ప్రభుత్వం మాత్రం వాస్తవాలను మరుగున పరిచి, గణాంకాలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తూ ఉందని మండిపడ్డారు. త్రైమాసిక జీడీపీ గణాంకాలు దేశంలోని పరిస్థితుల్ని తప్పుగా చూపిస్తున్నాయని అన్నారు. వీక్ సెంటీమెంట్‌ను ప్రతిఫలించట్లేదని చెప్పారు. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారత జీడీపీ 7.8 శాతం వృద్ధి సాధించడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. భారత్ ప్రగతిబాటలో దూసుకుపోతుంటే నిరాశావాదులు మాత్రం అసత్యాలను ప్రతిధ్వనిస్తున్నారని విమర్శించారు. ఈ వృద్ధి రేటు భారతీయుల సమష్టి శక్తికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఈ వృద్ధి రేటుకు కొనసాగించేందుకు భారతీయులు దేశీయ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని కూడా సూచించారు.

## పులివెందులలో జగన్ కు ఘనస్వాగతం పలికిన వైసీపీ శ్రేణులు

'ప్రజాదర్బార్' నిర్వహించారు. సొంత నియోజకవర్గం పులివెందులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తూ, వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ రాత్రికి ఆయన పులివెందులలోని తన స్వగృహంలోనే బస చేయనున్నారు. రేపు ఉదయం 7.45 గంటలకు జగన్ ఇడుపులపాయకు బయల్దేరి వెళతారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, నివాళులు అర్పిస్తారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన తాడేపల్లికి తిరుగు ప్రయాణం కానున్నారు.

## కోటికి చేరువైన 'ఇంటింటికీ తెలుగుదేశం2026'

తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఇంటింటికీ తెలుగుదేశం 2 ఏళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా కొనసాగుతోంది. మంగళవారం నాటికి ఈ కార్యక్రమం 37వ రోజుకు చేరుకుంది. ఇప్పటివరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 97.32 లక్షల ఇళ్లను సందర్శించి, కోటి ఇళ్ల సందర్శన లక్ష్యానికి చేరువయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా, ఈ రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడం, ప్రభుత్వ పనితీరుపై వారి అభిప్రాయాలను నేరుగా తెలుసుకోవడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 1,52,172 ఇళ్లను టీడీపీ శ్రేణులు సందర్శించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# సాగు (తాగు )నీటి కోసం

# రోడ్డెక్కిన రైతులు, వైసీపీ నేతలు







**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 1 :** సాగు తాగునీటి కోసం వైసిపి నాయకులు వేలాదిమంది అన్నదాతలతో కలిసి రోడ్డుపై బైఠాయించారు. బండి ఆత్మకూరు బస్టాండ్ నే వేదికగా చేసుకొని శ్రీశైలం, నంద్యాల,నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి, శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తలతో కలిసి వెలుగోడు రిజర్వాయర్ ను మంగళవారం ముట్టడించేందుకు రైతులకు పిలుపునిచ్చారు. వైసీపీ నాయకులకు ముందస్తు అనుమతి లేదంటూ పోలీసులు ట్రాక్టర్ యజమానులకు పార్టీ ప్రధాన నాయకులకు మూడు రోజుల క్రితమే నోటీసులు జారీచేశారు. ఈ నేపథ్యంలో రిజర్వాయర్ ముట్టడించే క్రమం ఆందోళనకరంగా మారింది. ఒకవైపు మాజీ ఎమ్మెల్యేలను ముందస్తుగా అరెస్టు చేస్తారని ప్రచారం జరిగింది. ఈ సమాచారంతో ఇరువురు మాజీ ఎమ్మెల్యేలు నంద్యాల నుండి అదృశమయ్యారు. బండి ఆత్మకూరులో ఓ పార్టీ నాయకుడి ఇంట్లో తలదాచుకున్నారు. ఉదయం 9 గంటల ప్రాంతంలో ఇరువురు మాజీ ఎమ్మెల్యేలు అక్కడినుండి బయటికి వచ్చి మోటర్ సైకిల్ పై వెళ్ళిపోతుండగా పోలీసులు వెంటనే ఈ విషయాన్ని గుర్తించి వారిని అనుసరించారు. బండి ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో ఉన్న వంతెన పై చక్రపాణి రెడ్డి రవి చంద్ర కిషోర్ రెడ్డిలను పోలీసులు అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశారు. ఈ ప్రయత్నంలోనే కొద్దిసేపు కార్యకర్తల మధ్య పోలీసుల మధ్య తోపు లాట జరిగింది. ఈ కారణంగా కొద్దిసేపు ఆ ప్రాంతంలో దరిద్రమైన వాతావరణం నెలకొంది. ఓ కానిస్టేబుల్ రైతులను తోయడంతో రైతులు కార్యకర్తలు పోలీసులపై ఎదురు తిరిగారు. పోలీసులు తమను అడ్డుకోవడంతో నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి కిషోర్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తాము పోరాటం చేస్తుంటే పోలీసులు అడ్డు తగలడం భావ్యంగా లేదని అన్నారు. ప్రతి విషయానికి అనుమతులు లేవంటూ మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. రైతుల కోసమే తాము పోరాటం చేస్తున్నామని, పోలీసులు కూడా రైతు కుటుంబాల నుంచి వచ్చామన్న విషయాన్ని గుర్తించాలని, ఆందోళన కార్యక్రమంలో తమకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు విజ్ఞప్తి మేరకు ఆందోళన కార్యక్రమానికి సడలింపు ఇవ్వడంతో, బండి ఆత్మకూరు బస్టాండ్ లోని చక్రపాణిరెడ్డి రవి చంద్ర కిషోర్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు రైతులతో కలిసి రోడ్డుపై బైఠాయించారు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పి పి నాగిరెడ్డి,జిల్లా వైఎస్ఆర్ పార్టీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజం రెడ్డి సుజాతమ్మ, వైయస్సార్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శశికళా రెడ్డి, తదితరులు కూడా రోడ్డుపై బైఠాయించారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని భగ్నం చేయాలని పోలీస్ యంత్రాంగం ప్రయత్నాలు చేసినప్పటికీ, కార్యకర్తలు, అన్నదాతల జన సందోహం ముందు నిలువరించలేకపోయారు. దాదాపు రెండు గంటలపాటు రోడ్డుపై నాయకులు రైతులు బైఠాయించడంతో రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. పోలీసులు ట్రాక్టర్లను నిలిపివేసిన కారణంగా, రైతులు కార్యకర్తలు మోటారు సైకిళ్లపై వెలు గోడు రిజర్వాయర్ కు చేరుకోవాలని, తాను మాత్రం రైతులతో కలిసి నడుచుకుంటూ వస్తానని చక్రపాణి రెడ్డి రైతులకు సూచించారు. 11 గంటల ప్రాంతంలో నంద్యాల ఏఎస్పి సుస్మిత రంగనాథన్ బండి ఆత్మకూరు కు చేరుకున్నారు. పరిస్థితిని సమీక్షించి నాయకులతో మాట్లాడి ఏఎస్పీ వెళ్లిపోయారు. అంతకంటే ముందు ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి వెలుగోడు మండలం మోత్కూరు గ్రామానికి చేరుకున్నారు. శిల్పా తనయుడు కార్తీక్ రెడ్డి, శ్రీశైలం నియోజకవర్గం ఇన్చార్జి భువనేశ్వర్ రెడ్డి, రైతులతో కలిసి మోత్కూరు గ్రామం వద్ద రోడ్డుపై బైఠాయించారు. ఆత్మకూరు బీఎస్పీ రామాంజి నాయక్, వెలుగోడు ఎస్ఐ సురేష్ అక్కడే ఉండి పరిస్థితిని సమీక్షించారు. వెలుగోడు రిజర్వాయర్ ను ముట్టడించేందుకు ముందస్తు అనుమతి లేదు కాబట్టి వైసీపీ నాయకులను రైతులను నిలిపివేయడం జరిగిందని ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ పేర్కొన్నారు.మాజీ శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కాటసాని రామిరెడ్డి తదితర నాయకులతో కలిసి ముందుగానే వెలుగోడుకు చేరుకున్నారు. అయితే రైతులు నాయకులు వెలుగోడు మండలం మోత్కూరు వద్ద బైఠాయించడంతో పోలీసులు వారిని కదలనియకుండా చేశారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి మోత్కూరు వద్దకు చేరుకొని రైతులతో కలసిఆందోళనలో పాల్గొన్నారు. కళ్ళ ముందర నీళ్లు ఉన్నప్పటికీ నంద్యాల జిల్లాలో ఎండిపోతున్న పంటలకు నీళ్లు ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని శిల్పా రవి ఆరోపించారు. ఎండిపోతున్న పంటలకు నీళ్లు ఇచ్చే వరకు తమ పోరాటం ఆగదని ప్రభుత్వం మెడలు వంచి అయినా, రైతులకు నీళ్లు ఇచ్చే వరకు పోరాటం చేస్తామని పేర్కొన్నారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తన నియోజకవర్గానికి యదేచ్చగా నీళ్లు తీసుకుపోతున్నారని ఆరోపించారు. మరో మంత్రి నంద్యాలలో ఉన్నప్పటికీ ఏమాత్రం ప్రయోజనం లేదని, రైతులకు నీళ్లు ఇచ్చే విషయంలో ఆ మంత్రి ఏమాత్రం నోరు మెదపడం లేదని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంజీవరెడ్డి, పార్టీ కన్వీనర్ భాస్కర్ రెడ్డి, పార్నపల్లి షబ్బీర్, మాజీ జెడ్పిటిసి సభ్యులు లాలు స్వామి, బాబు రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వెంకటరమణ, రైతు విభాగం మండల కార్యదర్శి సిద్ధం మౌలాలి రెడ్డి, గోపాల్ రెడ్డి, పిట్ట పెద్ద రామ సుబ్బారెడ్డి తో పాటు మండలంలోని అన్ని గ్రామాల వైసిపి నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

**ఆర్డీవో జోక్యంతో ఆందోళన విరమణ**

ఆత్మకూరు ఆర్డిఓ వెంకట శివ జోక్యంతో వెలుగోడు రిజర్వాయర్ ను ముట్టడించే కార్యక్రమానికి తెరపడింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం మధ్యాహ్నం ఆర్డిఓ వెంకట శివ వైసిపి నాయకులు బండి ఆత్మకూరులో నిర్వహించిన ఆందోళన కార్యక్రమానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో తాగునీటికి మాత్రమే నీటిని వదిలేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. త్వరలో వినాయక ఉత్సవాలు జరుగుతున్న కారణంగా, నిమజ్జనానికి నీళ్లు కూడా అవసరం ఉంటుందని ఆర్డిఓ చెప్పారు. తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని అన్ని చెరువులను నింపడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ విజయవాడ వెళ్లిన కారణంగా తాగునీటి విషయంలో కలెక్టర్ వచ్చిన తర్వాత సాగునీటి విషయంలో చర్చించి నిర్ణయం తీసుకుంటారని ఆర్డిఓ రైతులకు సూచించారు. ఆర్డిఓ హామీతో ఆందోళన కార్యక్రమాన్ని విరమింప చేసుకుంటున్నామని మాజీ ఎమ్మెల్యే చక్రపాణి రెడ్డి ప్రకటించారు. సాగునీటి విషయంలో ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకోనకపోతే, తిరిగి ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని శిల్పా పేర్కొన్నారు. వైసీపీ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు ఆందోళన కార్యక్రమం విజయవంతమైంది.

**శ్రమించిన పోలీసులు**

వైసిపి నాయకులు రైతులు వెలుగోడు రిజర్వాయర్ ను ముట్టడించే విషయంలో పోలీస్ యంత్రాంగం తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. రెండు రోజుల నుండి ట్రాక్టర్ యజమానులకు నోటీసులిచ్చే పనిలో గ్రామాలు పట్టుకొని తిరగాల్సి వచ్చింది. తిరిగి ఆందోళన కార్యక్రమానికి ముందు రోజే ప్రధాన రహదారులలో చెక్ పోస్టు నిర్వహించి తనిఖీలను నిర్వహించారు. వెలుగోడు రిజర్వాయర్ కు వెళ్లే రహదారుల్లో, తెలుగు గంగ కాలువల వద్ద, బండి ఆత్మకూరు, పెద్దదేవలాపురం, వెలుగోడు మండలం మోత్కూరు వద్ద, పోలీస్ యంత్రాంగం పెద్ద ఎత్తున మెహరించింది. బండి ఆత్మకూరులో మాజీ ఎమ్మెల్యేలు శిల్పాచక్రపాణి రెడ్డి, రవి కిషోర్ రెడ్డిలను అదుపులోకి తీసుకునే ప్రయత్నంలో కార్యకర్తల నుండి తోపులాటలు ప్రతిఘటనలు ఎదురైనప్పటికీ పోలీసులు సమయమనం పాటించి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకున్నారు. మాజీ ఎమ్మెల్యేలను అదుపులోకి తీసుకునే ప్రయత్నంలో నంద్యాల రూరల్ శ్రీనివాస్ రెడ్డి బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్ పోలీసులు అవస్థలు పడ్డారు. మహానంది, బండి ఆత్మకూరు, వెలుగోడు పోలీస్ స్టేషన్లో ఎస్సైలు మహేశ్వర్ రెడ్డి జగన్మోహన్ సురేష్, బందోబస్తు చర్యలు చేపట్టడంలో తలమునకలయ్యారు.







## కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి

### కార్యకర్తల సంక్షేమం, భద్రతే తెలుగుదేశం పార్టీ ధ్యేయం.



**నంది పత్రిక ఆత్మకూరు..** ఇటీవల ప్రమాదవశాత్తు ఆత్మకూరు పట్టణం గరీబ్ నగర్ కు చెందిన టిడిపి కార్యకర్త సయ్యద్ షఫీవుల్లా వలి ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందినాడు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు , టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ గార్ల చొరవతో రూ.5 లక్షల ప్రమాద బీమా మంజూరు.నేడు వారికుటుంబ సభ్యులను పరామర్శించి, బీమా సొమ్మును కుటుంబ సభ్యులకు అందజేసిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఈ కార్యక్రమంలో ఆత్మకూరు టిడిపి మండల అధ్యక్షుడు రవీంద్రబాబు ఆత్మకూరు టౌన్ కార్యదర్శి అబ్దుల్లాపురం భాష తదితరులు పాల్గొన్నారు

## 12న జరిగే జాతీయ లోక్ ఆదాలత్ ను జయప్రదం చేయండి.



**నందికొట్కూరు సెప్టెంబర్ 1(నంది పత్రిక )** ఈనెల 12వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జూనియర్ సివిల్ జడ్జి వి దివ్య తెలిపారు. మంగళవారం స్థానిక కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సెప్టెంబర్ 12న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్జి దివ్య మాట్లాడుతూ రాజి అయ్యే సివిల్ మరియు క్రిమినల్ తగాదాలలో విరుపక్షాలతో మాట్లాడి రాజీ అయ్యే విధంగా కక్షి దారులకు అవగాహన కల్పించాలని సూచించారు. రాజి అయ్యే ఇరుపాక్షాల కోసం ప్రత్యేక లోక్ అదలత్ బెంచ్ ను ఏర్పాటు చేయనున్నట్టు ఆమె వెల్లడించారు. చెక్ బౌన్స్ కేసుల్లో రాజి అయ్యేవారు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## చలో ఖమ్మం సభను విజయవంతం చేయండి

### రాష్ట్ర వి హెచ్ పి ఎస్ అధ్యక్షులు చిన్న సుబ్బయ్య యాదవ్



**నంది ప్రతినిధి, సెప్టెంబర్ 1, కడప జిల్లా** ఈనెల 5వ తేదీ తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాలో జరిగే వికలాంగుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలో జాతీయ సమావేశం జరుగుతుందని రాష్ట్ర వికలాంగుల సమితి అధ్యక్షుడు చిన్న సుబ్బయ్య మంగళవారం వైఎస్ఆర్ ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై దశ ,దిశ నిర్దేశం చేయడానికి ఒక జాతీయ సమావేశాన్ని ఖమ్మం పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ నాయకుడు మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో గత ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 77 వెంటనే రద్దు చేయాలి వికలాంగుల వివాహాలను ప్రోత్సహించాలి. స్థానిక సంస్థ ఎన్నికల్లో వికలాంగులకు నాలుగు పర్సెంట్ రిజర్వేషన్ అమలు చేయాలి. బ్యాక్ లాక్ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి. ప్రతి మండలంలో వికలాంగులకు స్థలాలను కేటాయించాలి.గత ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పనిచేసిన వికలాంగుల కాంట్రాక్టు ఉద్యోగులకు పింఛన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు ఇంచార్జి ఓబయ్య, నగర అధ్యక్షులు ప్రసాద్ ,రాజయ్య ,మహిళా అధ్యక్షురాలు ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్‌కు ఘన వీడ్కోలు



**కడప, నంది పత్రిక ప్రతినిధి సెప్టెంబర్ 01** పోలీస్ శాఖకు క్రమశిక్షణ, అంకితభావంతో అందించిన సేవలు చిరస్మరణీయమని ఏఆర్ అదనపు ఎస్పీ బి.రమణయ్య పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ఆగస్టు నెలాఖరున పదవీ విరమణ పొందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ పి.జయరామ రాజును జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేసి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో జయరామ రాజు అందించిన సేవలు అభినందనీయమన్నారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐలు సోమశేఖర్ నాయక్, టైటస్, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, డీపీఓ సూపరింటెండెంట్ సురేష్, ఆర్ఎస్ఐలు, ఏఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం

### ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 1 నంది పత్రిక** ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. దేశంలోనే అత్యధిక పెన్షన్ ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకే దక్కుతుందని ఆయన తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను ఆటోనగర్ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో మంగళవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు లబ్దిదారులకు పంపిణీ చేశారు. నగరంలో 18 వేల 146 మందికి 8 కోట్ల రెండు లక్షలా యాభై వేల రూపాయలు ప్రతి నెలా అందిస్తున్నామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. మూడు వేల నుంచి నాలుగు వేలకు పెన్షన్ ను ఒకేసారి పెంచి లబ్దిదారులకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందిస్తున్నదని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం రెండు వేల నుంచి మూడు వేలకు పెంచేందుకు ఐదేళ్ళు తీసుకుందని ఆయన విమర్శించారు. పేదలను ఆర్థిక భరోసా కల్పించే చర్యల్లో భాగంగా ఎన్టీఆర్ భరోసా ను ప్రభుత్వం అమలు చేస్తున్నదని ఆయన తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటికి సమ ప్రాధాన్యత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఇస్తున్నారని ఆయన చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోది సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నెంబర్ వన్ గా నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్ లు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీన్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ సుగుణమ్మ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర హస్తకళల నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, ఎస్వీబిసి ఛైర్మన్ శ్రీధర్ వర్మ, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మాజీ కార్పొరేటర్ అన్నా అనిత, తదితరులు పాల్గొన్నారు.

## శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలమోంగో డీబీ మధ్య అవగాహన ఒప్పందం మార్పిడి

**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 01. (నంది పత్రిక ):**విద్యార్థులను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్), నంద్యాల మరియు ప్రపంచ ప్రఖ్యాత డేటాబేస్ ప్లాట్ఫామ్ మోంగో డీబీ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సంథిరామ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రతినిధులు మరియు మోంగో డీబీ ప్రతినిధులు ఎమ్ఓయూ ను పరస్పరం మార్పిడి చేసుకున్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థులకు ఆధునిక డేటాబేస్ టెక్నాలజీలు, క్లౌడ్ ఆధారిత డేటా మేనేజ్మెంట్, పరిశ్రమకు అవసరమైన సాంకేతిక నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ అందించనున్నారు.ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు మోంగో డీబీ అకాడెమీ శిక్షణ, వర్క్షాప్లు, సర్టిఫికేషన్ కార్యక్రమాలు, ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం మరియు పరిశ్రమకు అనుగుణమైన నైపుణ్యాభివృద్ధి అవకాశాలు లభించనున్నాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రతినిధులు మాట్లాడుతూ, పరిశ్రమవిద్యాసంస్థల మధ్య ఇటువంటి భాగస్వామ్యాలు విద్యార్థుల కెరీర్ అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు వారిని ఉద్యోగ రంగానికి సిద్ధం చేయడంలో ఈ ఎమ్ఓయూ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్), నంద్యాల విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యతో పాటు పరిశ్రమ ఆధారిత నైపుణ్యాలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తోందని కళాశాల యాజమాన్యం వెల్లడించింది.



# సాగు, తాగునీటి కోసం రోడ్డెక్కిన రైతులు, వైసీపీ నేతలు





### వెలుగోడు రిజర్వాయర్ ముట్టడి యత్నం ఉద్రిక్తం..

### పోలీసుల ఆంక్షలు, తోపులాట

### ఆర్డీఓ హామీతో తాత్కాలికంగా ఆందోళన విరమణ

**వెలుగోడు సెప్టెంబర్ 01 నంది పత్రిక:** ఎండిపోతున్న పంటలకు వెంటనే సాగునీరు అందించడంతో పాటు ప్రజల అవసరాలకు తాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేలాదిమంది అన్నదాతలతో కలిసి బండి ఆత్మకూరు, మోత్కూర్ పరిసర ప్రాంతాల్లో రోడ్డుపై బైఠాయించి భారీ నిరసన చేపట్టారు. శ్రీశైలం, నంద్యాల నియోజకవర్గల మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి, శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి పిలుపు మేరకు చేపట్టిన 'చలో తెలుగు గంగ' 500 ట్రాక్టర్ల ముట్టడి కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడంతో ప్రాంతమంతా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

**పోలీసుల భారీ ఆంక్షలు మోటార్ సైకిళ్లపై నాయకుల ప్రయాణం**

ముట్టడి కార్యక్రమానికి ముందస్తు అనుమతి లేదంటూ పోలీసులు పార్టీ ప్రధాన నాయకులకు, ట్రాక్టర్ యజమానులకు ముందే నోటీసులు జారీ చేశారు. నంద్యాల, వెలుగోడు వైపు నుంచి వచ్చే రైతులకు చెక్ పోస్టులు, బారికేడ్లు ఏర్పాటు చేసి ఎక్కడికక్కడ నిలిపివేశారు. ముందస్తు అరెస్టుల ప్రచారం నడుమ నంద్యాల నుంచి బయలుదేరిన మాజీ ఎమ్మెల్యేలు శిల్పా చక్రపాణి రెడ్డి, శిల్పా రవి కిషోర్ రెడ్డి బండి ఆత్మకూరులోని ఓ నాయకుడి ఇంట్లో తలదాచుకుని, ఉదయాన్నే పోలీసుల కళ్లెగ్గప్పి మోటార్ సైకిళ్లపై బయలుదేరారు. అయితే, బండి ఆత్మకూరు కుందు నది వంతెన వద్ద పోలీసులు వారిని గుర్తించి అదుపులోకి తీసుకునేందుకు యత్నించారు. ఈ క్రమంలో పోలీసులు-కార్యకర్తల మధ్య తోపులాట జరిగి ఉద్రిక్తత చోటుచేసుకుంది.

**బస్టాండ్ వద్ద బైఠాయింపు స్తంభించిన రవాణా**

పోలీసుల తీరుపై శిల్పా రవి కిషోర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "రైతుల సమస్యలపై తాము పోరాడుతుంటే పోలీసులు ప్రతీ దానికి అనుమతుల పేరుతో అడ్డుపడటం తగదు. పోలీసులు కూడా రైతు కుటుంబాల నుంచి వచ్చినవారే అన్న విషయాన్ని గుర్తించి సహకరించాలి" అని విజ్ఞప్తి చేశారు. అనంతరం బండి ఆత్మకూరు బస్టాండ్ వద్ద శిల్పా చక్రపాణి రెడ్డి, శిల్పా రవి కిషోర్ రెడ్డిలతో పాటు మాజీ జెడ్పీ ఛైర్మన్ వై.పి. నాగిరెడ్డి, వైఎస్సార్సీపీ మహిళా నేతలు రాజంరెడ్డి సుజాతమ్మ, శశికళారెడ్డి, నాయకులు, రైతులు భారీగా రోడ్డుపై బైఠాయించారు. దాదాపు రెండు గంటల పాటు సాగిన ఈ ధర్నాతో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది.

మరోవైపు, వెలుగోడు లోని వేల్పనూరు రోడ్డుకు(ఆర్ఆర్ గ్రీన్ హోమ్స్) వద్దకు చేరుకున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి సోదరులు, మరియు

మోత్కూర్ గ్రామం వద్ద శిల్పా చక్రపాణి తనయుడు కార్తీక్ రెడ్డి, శ్రీశైలం ఇన్చార్జి భువనేశ్వర్ రెడ్డిలను పోలీసులు అడ్డుకోగా వారు అక్కడే రోడ్డుపై బైఠాయించారు. కళ్లముందే నీళ్లు ఉన్నప్పటికీ నంద్యాల జిల్లాలో ఎండిపోతున్న పంటలకు నీరివ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, రైతుల హక్కుల కోసం ప్రభుత్వం మెడలు వంచి నీళ్లు ఇచ్చే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

**ఆర్డీఓ హామీ తాత్కాలికంగా ఆందోళన విరమణ** పరిస్థితి తీవ్రతను గమనించిన ఆత్మకూరు ఆర్డీఓ వెంకట శివ మధ్యాహ్నం మోత్కూరు మరియు బండి ఆత్మకూరు ఆందోళన ప్రదేశానికి చేరుకుని నాయకులతో చర్చలు జరిపారు. రెండు మూడు రోజుల్లో తాగునీటి అవసరాలకు, వినాయక చవితి ఉత్సవాల నిమజ్జనానికి నీటిని విడుదల చేస్తామని, జిల్లా కలెక్టర్ రాగానే సాగునీటిపై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆర్డీఓ హామీ మేరకు ఆందోళనను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ప్రకటించారు. ఒకవేళ ప్రభుత్వం సాగునీటిపై త్వరితగతిన నిర్ణయం తీసుకోకపోతే ఆందోళనను మళ్లీ ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబాల ప్రభాకర్ రెడ్డి, దేశం తిరుపం రెడ్డి ఎంపీపీ లాలం రమేష్, షంషేర్, ఇలియాస్ ఖాన్, వెలుగోడు మాజీ సర్పంచ్ జైపాల్, పార్టీ కన్వీనర్ భాస్కర్ రెడ్డి, పార్నపల్లి షబ్బీర్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు లాలు స్వామి, లాయర్ ఆసిఫ్, బొగ్గులు సుదర్శనం, మీర్జా అబ్దుల్లా బేగ్,తదితరులతో పాటు భారీ సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఈ బందోబస్తు చర్యల్లో ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్, నంద్యాల ఏఎస్పీ సుస్మిత రంగనాథన్, సీఐలు, ఎస్సైలు పాల్గొని పరిస్థితులను సమీక్షించారు.



# ప్రభుత్వ సేవల్లో.. సమాచార శాఖ పాత్ర అత్యంత కీలకం



### సమాచార శాఖ జోన్-4 ఆర్జేడీ ఎం. వెంకటేశ్వర ప్రసాద్

**కడప, బ్యూరో చీఫ్ సెప్టెంబరు 1 నంది పత్రిక** అక్షరాస్యత పెంపు, పేదరిక నిర్మూలన, వ్యవసాయాభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలను ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో సమాచార శాఖ పాత్ర అత్యంత కీలకమని జోన్-4 ఆర్జేడీ ఎం. వెంకటేశ్వర ప్రసాద్ అన్నారు. మంగళవారం కడపలోని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయాన్ని.. జోన్-4 ఆర్జేడీ ఎం. వెంకటేశ్వర ప్రసాద్ తనిఖీ చేశారు. కార్యాలయంలోని పరిపాలనా అంశాలను పరిశీలించి, శాఖాపరంగా నిర్వహిస్తున్న కార్యకలాపాలు, సిబ్బంది విధులపై వివరాలను తెలుసుకున్నారు. అనంతరం కార్యాలయ అధికారులు, సిబ్బందితో సమావేశమై వారి విధులు, బాధ్యతలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్జేడీ మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో సమాచార శాఖ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ముఖ్యంగా అక్షరాస్యత పెంపు, పేదరిక నిర్మూలన, వ్యవసాయాభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన వంటి రంగాల్లో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, వాటి ప్రయోజనాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రస్తుత కాలంలో సామాజిక మాధ్యమాలు సమాచార వ్యాప్తికి కీలక వేదికలుగా మారాయని, ఫేస్‌బుక్, యూట్యూబ్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, వాటిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేలా సమాచారాన్ని అందించాలన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయుల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని కోరారు. జోన్-4 పరిధిలో సమాచార శాఖను మరింత పటిష్టం చేయడంతో పాటు పాత్రికేయులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.



సిబ్బంది తమ విధులను బాధ్యతతో నిర్వర్తిస్తూ శాఖ ప్రతిష్ఠను పెంపొందించేలా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఏడి రమేష్, డీఇఇ శ్రీనివాసరావు, పిఆర్వో రవికుమార్, ఏవీఎస్ నాగయ్య, సీనియర్ అసిస్టెంట్ మహబూబ్ బాషా తదితరులు ఆర్జేడీ ఎం. వెంకటేశ్వర ప్రసాద్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి, దుశ్శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫర్మేషన్ టెక్నీషియన్లు సదాశివయ్య, ఫోటోగ్రాఫర్ సొహైల్, టైపిస్టులు శ్రీవాణి, వర్ధిని, రికార్డ్ అసిస్టెంట్ లక్ష్మీపతి, అజ్మతుల్లా, టీఏ హరిబాబు, వీరారెడ్డి, విజయ కుమారి, షాహీనా బేగం, ముంతాజ్ బేగం, సునీత, సుభాషిణి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 01 ( నంది పత్రిక )**

నంద్యాల టౌన్ 26,27 వ వార్డులలో దేవనగర్ నందు లబ్ధిదారుకు స్వయంగా ఇంటింటికి వెళ్లి పింఛన్ అందజేసిన రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ . ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు . 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబు గారికే దక్కిందని అన్నారు ... అదేవిధంగా 1000/- రూపాయలు ఉన్న పెన్షన్ 2000/- చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారని అన్నారు గత ప్రభుత్వంలో 2000 ఉన్న పెన్షన్ ని 3000 పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని ... ఏట 250/-రు పెంచుతూ ప్రజలను నమ్మకద్రోహం చేశారని ... టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు చెప్పిన మాట ప్రకారం 3000/- రు పెన్షన్ ని 4000 పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల 1000 రూపాయలు చొప్పున మొత్తం కలిపి 7000 రూపాయలు అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలా ప్రతినెల 1వ తేదీనే పింఛన్ ఇవ్వడం జరుగుతుందని అలాగే ఒకటవ తేదీ ఆదివారం వస్తే 31వ తేదీనే వారికి పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు . రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు సెప్టెంబర్ 1 వ తేదీ కావడంతో నంద్యాల టౌన్ 26, 27 వ వార్డులలో దేవనగర్ వీధుల్లో పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు .అలాగే నంద్యాలలో అన్ని వార్డులలో , అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి లబ్ధిదారులకు పింఛన్ అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . అనంతరం పింఛన్ లబ్ధిదారులకు అల్పాహార విందును ఏర్పాటు చేయడం జరిగింది ఈ



కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జెల్లిపల్లి దిలీప్ కుమార్, జెల్లిపల్లి అశోక్ కుమార్ , మాజీ కౌన్సిలర్, కార్పొరేషన్ డైరెక్టర్ దూదేకుల దస్తగిరి, జైనాబి, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, చూరి, మాజీ కౌన్సిలర్లు వెంకటసుబ్బయ్య, మిద్దె ఉసేని , కొండారెడ్డి, కృపాకర్, కాజా హుస్సేన్, హరుణ్ బేగ్ , జోసఫ్ , నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, మెప్మా పీడీ వెంకట దాస్ , ఎమ్మార్వో శ్రీనివాసులు మరియు మున్సిపల్ అధికారులు , సచివాలయ సిబ్బంది , టిడిపి నాయకులకు , కార్యకర్తలకు , అభిమానులకు , ప్రజలు పాల్గొన్నారు



# విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి



**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 01. (నంది పత్రిక ):** రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలో సునీత ఒకేషనల్ జూనియర్ కాలేజీ నందు జిల్లా ప్రథమ మహాసభలు ఏర్పాటు చేయడం జరిగింది.విద్యార్థి సమస్యలను ఉద్దేశించి మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉంచడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ.7,000కోట్లను తక్షణమే విడుదల చేయాలి.విద్యార్థుల హక్కులను కాలరాస్తున్న హాస్టల్ ఆంక్షలు.బీసీ వసతి గృహాలు రాష్ట్రవ్యాప్తంగా 54 హాస్టలు పూర్తిగా మూసివేసే నిర్ణయం ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా 10 బీసీ రెసిడెన్షియల్ తీసుకురావడంలో భాగంగానే ఇన్ని హాస్టలు మూసి వేయడం ఏమిటని అన్నారు. కాలేజ్ వసతి గృహాలకు ఎక్కడ కూడా సొంత బిల్డింగ్ లేకుండా అద్దె బిల్డింగ్ లోనే నడుపుతున్నారు తక్షణమే కాలేజ్ హాస్టళ్ల సొంత భవనాలు నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జయసింహారెడ్డి, జిల్లాకార్యదర్శి సురేంద్రనాయక్, ఆళ్లగడ్డ నియోజవర్గ అధ్యక్షుడు సంతోష్, బనగానపల్లె అధ్యక్షుడు శివ మరియు విద్యార్థి నాయకులు కార్తీక్, దినేష్, యువరాజ్, మద్దిలేటి, శీనుతదితరులు పాల్గొన్నారు.



## జగన్‌ను కలిసిన రెడ్యం వెంకట సుబ్బారెడ్డి

**కడప నంది పత్రిక ప్రతినిధి సెప్టెంబర్ 01** వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని మంగళవారం పులివెందులలోని క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం నియోజకవర్గ పరిశీలకుడు రెడ్యం వెంకట సుబ్బారెడ్డి కలిశారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలు, నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజాద్ బాషా, మాజీ మేయర్ సురేష్ బాబు పాల్గొన్నారు.




## సూక్ష్మ పువ్వుల చిత్రాలతో రాజన్న చిత్రం

### నవ్వుల రాజు కు పుష్పాంజలి

**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 01. (నంది పత్రిక ):** నంద్యాల కు చెందిన ప్రముఖ చిత్రకారుడు కళారత్న చింతలపల్లె కోటేష్ వై యస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని 12 అంగుళాల పొడవు,8 అంగుళాల వెడల్పు గల చిన్న డ్రాయింగ్ చార్టు మీద మైక్రో పెన్నులతో ఎటువంటి గీతలు లేకుండా వినూత్నంగా సూక్ష్మ పువ్వుల చిత్రాలను వేస్తూ రాజన్న చిత్రాన్ని వేసి ఆ మహా నీయునికి పుష్పాంజలి అర్పించారు. ఈ చిత్రం వైస్సార్ తన ధైన శైలి లో నవ్వుతున్నట్లు వేశారు. ఈ చిత్రం వేయడానికి 5 గంటల సమయం పట్టిందన్నారు. ఈ చిత్రంలో లెక్క లేనన్ని వేలాది రక రకాల సూక్ష్మ పువ్వులతో కలర్స్ లో వేసారన్నారు. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ వైస్సార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసారు.1467 కిలోమీటర్లు పాదయాత్ర చేసి పేద, మధ్య తరగతి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.2004లో ముఖ్యమంత్రి పదవి చేపట్టి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి మంచి పరిపాలన అందిచ్చారు.2009లో మరోసారి ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. అయితే రెండో సారి కేవలం ముఖ్యమంత్రి అయిన మూడు నెలలకే సెప్టెంబర్ 2 న చిత్తూరు జిల్లాలో ఒక రచ్చబండ కార్యక్రమానికి వెళ్తూ హెలికాప్టర్ ప్రమాదం లో మరణించారు.ఆయన మరణం కోట్లాది ప్రజలకు తీవ్ర వేదనకు గురి చేసింది. భారత దేశంలోనే గర్వించదగ్గ మంచి నాయకుడిగా గుర్తింపు పొందారు. ప్రజా శ్రేయస్సు కోసమే పుట్టిన నాయకుడు. పేద వాడి గుండె చప్పుడు విన్నాడు. సామాన్య ప్రజల సమస్యలు , రైతుల కష్టాలు చూసారు కాబట్టే అనేక సంక్షేమ పథకాలు పెట్టి అందరి హృదయాల్లో సజీవంగా వున్నారు. ఆయన అభిమాని గా వినూత్నం గా ఈ చిత్రం వేసాను. నవ్వులను పువ్వులతో పోల్చడం సహజం. పోల్చడానికి కారణం ఏమంటే వికసించిన పూలను చూడగానే మనసుకు ఎంతో ఆనందం కలుగుతుందో ఒకరి ముఖం లో నవ్వును చూసినప్పుడు అంతే ఆనందం కలుగుతుంది. అలాగే మన రాజన్న నవ్వు వికసించిన పువ్వుల వలె ఉంటుంది. రాజన్న చెరిగి పోని నీ నవ్వు ఈ లోకం వున్నంతవరకుసజీవంగా ఉంటుంది.వైస్సార్ అభిమానంతో ఆయన జయంతులకు, వర్ధంతులకు ఆయన చిత్రాన్ని వినూత్నం గా వేస్తూ నివాళులు అర్పిస్తూ వుంటాను. ఈ సారి ఇలా వేసాను. జై. వైస్సార్ జై జై వైస్సార్.జై రాజన్న.





# ప్రొద్దుటూరు అభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలి...!



### ప్రొద్దుటూరు నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

### ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, జేసీ డా. నిధిమీనా హాజరు

### రహదారులు, భూగర్భ డ్రైనేజీ, విద్యుత్ దీపాలు, గ్రామీణ అనుసంధాన రోడ్లకు అత్యధిక ప్రాధాన్యం

**కడప, బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 1 : నంది పత్రిక** వాణిజ్యపరంగా కీలకమైన ప్రొద్దుటూరు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన ప్రొద్దుటూరు నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జేసీ డా. నిధిమీనా, ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి హాజరయ్యారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ శాఖల వారీగా చేపడుతున్న పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పట్టణంతో పాటు పరిసర గ్రామాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రహదారులు, భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ, తాగునీరు, విద్యుత్ దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల్లో ఎలాంటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారులతో పాటు పట్టణాన్ని పరిసర గ్రామీణ ప్రాంతాలతో అనుసంధానించే రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా రహదారుల నిర్మాణం, మరమ్మతులు చేపట్టడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో విద్యుత్ దీపాల ఏర్పాటును పూర్తిస్థాయిలో చేపట్టాలన్నారు. పట్టణ విస్తరణకు అనుగుణంగా భవిష్యత్ అవసరాలను అంచనా వేసి మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

**భూగర్భ డ్రైనేజీకి అత్యంత ప్రాధాన్యం..** ప్రొద్దుటూరు పట్టణంలో ఎప్పటినుంచో ఉన్న మురుగునీటి పారుదల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థను ఆధునిక సాంకేతిక విధానాలతో చేపట్టేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. సుమారు రూ.600 కోట్లతో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థతో పాటు 24 ఎంఎల్‌డీ సామర్థ్యంతో మురుగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు ప్రతిపాదనలపై అధికారులతో చర్చించారు. కొత్తపల్లి ప్రాంతంలో శుద్ధి కేంద్రం ఏర్పాటుకు అవసరమైన భూమి గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేసి, సంబంధిత శాఖల నుంచి అవసరమైన అనుమతులు పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టణ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మురుగునీటి పారుదల వ్యవస్థను శాస్త్రీయంగా రూపొందించాలని సూచించారు.

**మున్సిపల్ కార్మికులు ఎఫ్.ఆర్.ఎస్. అమలు చేయాలి..** పారిశుధ్య నిర్వహణపై మున్సిపాలిటీ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పారిశుధ్య కార్మికుల హాజరుకు విధిగా ఎఫ్.ఆర్.ఎస్. విధానాన్ని అమలు చేయాలన్నారు. పారిశుధ్య కార్మికులకు అందే ప్రతీ పేమెంట్స్ కూడా ఎఫ్.ఆర్.ఎస్. నమోదు ద్వారానే జరగాలన్నారు

**రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అవగాహన పెంపొందించాలి..** పట్టణ విస్తరణ, కొత్త నిర్మాణాలు, లేఅవుట్ల అభివృద్ధి నేపథ్యంలో టౌన్ ప్లానింగ్ నిబంధనల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ విభాగం ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని రియల్ ఎస్టేట్ వ్యాపారులతో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించాలని సూచించారు. ఈ సదస్సులో లేఅవుట్ల అనుమతులు, భవన నిర్మాణ అనుమతులు, రహదారుల ఏర్పాటు, ప్రజా అవసరాల కోసం కేటాయించాల్సిన స్థలాలు, పార్కులు, మౌలిక వసతుల కల్పనతో పాటు పట్టణ ప్రణాళిక నిబంధనలపై రియల్ ఎస్టేట్ వ్యాపారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టేలా ప్రోత్సహించాలని, భవిష్యత్‌లో పట్టణ ప్రణాళికకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**హౌసింగ్ శాఖలో ఆరోపణలపై సమగ్ర విచారణ..** ప్రొద్దుటూరులో గతంలో పేదలకు మంజూరైన ప్రభుత్వ గృహాల నిర్మాణంలో ఆప్షన్1, 2 నిర్మాణాల ఎంపికతో పాటు ఆప్షన్3 కేటాయింపుల్లో కాంట్రాక్టర్ల వ్యవహారంలో అవకతవకలు జరిగాయంటూ వచ్చిన ఆరోపణలు, అభ్యంతరాలపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి స్పందించారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని, హౌసింగ్ శాఖతో పాటు ప్రైవేటు ఏజెన్సీలకు సంబంధించి అందిన ఫిర్యాదులు, అభ్యంతరాలను సమగ్రంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. విజిలెన్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి సమగ్ర విచారణ చేపట్టాలని స్పష్టం చేశారు. అదే సమయంలో నూతన గృహ నిర్మాణ విధానం ప్రకారం ఇప్పటివరకు ఇళ్లు మంజూరు కాని అర్హులందరినీ గుర్తించి ఇంటి పట్టాలు, గృహ నిర్మాణ సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అనర్హులను జాబితా నుంచి తొలగించి, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి నిబంధనల ప్రకారం గృహ నిర్మాణ సదుపాయం ఖచ్చితంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**తాగునీటి సరఫరా మెరుగుపరచాలి..** మైలవరం జలాశయం నుంచి ప్రొద్దుటూరు పట్టణానికి తాగునీటి సరఫరా, నీటి నిల్వ కేంద్రాలు, పంపిణీ పైపులైన్ల పరిస్థితిపై కలెక్టర్ సమీక్షిస్తూ... అమృత్ పథకం కింద చేపట్టిన తాగునీటి పథకాన్ని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని, భవిష్యత్ జనాభా పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని తాగునీటి వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు.

**పరిశ్రమలు, ఉపాధి అవకాశాలపై దృష్టి...** ప్రొద్దుటూరు నియోజకవర్గంలో పారిశ్రామికాభివృద్ధికి ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. చౌదూరు వద్ద ఏర్పాటు చేస్తున్న సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల పార్కులో ఖాళీగా ఉన్న స్థలాలను పారిశ్రామికవేత్తలకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరిగేలా పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించాలన్నారు.

**గ్రామీణ ప్రాంతాలకూ సమాన ప్రాధాన్యం..** పట్టణంతో పాటు ప్రొద్దుటూరు, రాజుపాలెం మండలాల పరిధిలోని గ్రామాల్లో రహదారులు, తాగునీరు, సాగునీరు, విద్యుత్, పారిశుధ్యం తదితర మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలను పట్టణంతో అనుసంధానించే రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.

ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని, పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, అనుమతులు, ఇతర సమస్యలను త్వరితగతిన పరిష్కరించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. ప్రొద్దుటూరు పట్టణాన్ని ఆధునిక మౌలిక వసతులతో అభివృద్ధి చేసి, పరిసర గ్రామాలతో సమగ్ర అనుసంధానం కలిగిన అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు సలహాలు, సూచనలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో రహదారులు, భూగర్భ డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతాలను మెరుగుపరచాలని కోరారు. పెండింగ్ సమస్యలను త్వరగా పరిష్కరించి, పట్టణంగ్రామీణ ప్రాంతాల అనుసంధానానికి అవసరమైన రహదారులను అభివృద్ధి చేయడంతో పాటు పేదల గృహ నిర్మాణం, సాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి రంగాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఆర్డీవో శిరీష, ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస విశ్వనాథ్, తహశీల్దార్ ఉదయ్ భాస్కర్, టౌన్ ప్లానింగ్ అధికారి కృష్ణసింగ్, అన్నిశాఖల జిల్లాస్థాయి, డివిజనల్, నియోజకవర్గ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# దేశానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చేలా సత్తా చాటాలి.. పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి

### నేషనల్ మెరిట్ సాధించిన క్రీడాకారులకు రూ. 75 వేల నగదు పురస్కారం అందించిన షేక్షావలి రెడ్డి



**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 1 ( నంది పత్రిక )** బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీల్లో అత్యంత ప్రతిభ చాటి దేశానికి ఖ్యాతి పెంచేలా కృషి చేయాలని జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ అధ్యక్షుడు, గురురాజా ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి పేర్కొన్నారు. బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీల్లో ప్రతిభ చూపి నేషనల్ లో మెరిట్ సాధించిన క్రీడాకారులను షేక్షావలి రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. నేషనల్ మెరిట్ సాధించ మన రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ డే సందర్భంగా ఒక్కొక్కరికి 75 వేల రూపాయలు అందించగా ఆ నగదు పురస్కారాన్ని తక్కువ చూపిన క్రీడాకారులకు షేక్షావలి రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమానికి శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి మౌలాలి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్ బ్యాట్మెంటన్ పోటీల్లో క్రీడాకారులు సత్తా చాటడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. జాతీయస్థాయిలో మెరిట్ సాధించడం రాష్ట్రానికి గర్వకారణం అని కొనియాడారు. ఇందులో ప్రతిభ చూపిన క్రీడాకారులైన కె.కిరణ్ కుమార్, కెఎల్‌వి సాయి, సురేష్, మల్లికార్జున, సుభాష్, గురు తేజలను సత్కరించారు ఈ కార్యక్రమంలో బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ సభ్యులు పీవీఎస్ భరణి, చోరీ ప్రసాద్, బాబు, సురేష్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల టౌన్ 26, 27 వార్డులలో వైభవంగా 'ఇంటింటికీ తెలుగుదేశం

### ప్రజల ముంగిటకే కూటమి ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి: మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 01 ( నంది పత్రిక )** కూటమి ప్రభుత్వ అభివృద్ధి మరియు సంక్షేమ ఫలాలు ప్రతి పేద కుటుంబానికి అందుతున్నాయని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. స్థానిక 26 మరియు 27 వ వార్డులలో దేవనగర్ పరిసర ప్రాంతాలలో నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమానికి మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వార్డులోని ప్రతి ఇంటికీ స్వయంగా వెళ్లి, కూటమి ప్రభుత్వం సాధించిన ప్రగతిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను స్థానికులకు అందజేస్తూ, వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మమేకమై వారి అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకుంటున్నాం అన్నారు . ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని . యువత భవిష్యత్తు, పేదల సంక్షేమం, మహిళల సాధికారత, విద్య, ఉపాధి, మౌలిక వసతుల కల్పనకు మన కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు . చంద్రన్న సంక్షేమ పాలనపై నంద్యాల ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగిందని అన్నారు . ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నాయకత్వానికి నంద్యాల ప్రజలు పూర్తి మద్దతుగా నిలుస్తున్నారని మంత్రి ఫరూక్ తెలిపారు . ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జెల్లిపల్లి దిలీప్ కుమార్, జెల్లిపల్లి అశోక్ కుమార్ , మాజీ కౌన్సిలర్, కార్పొరేషన్ డైరెక్టర్ దూదేకుల దస్తగిరి, జైనాబి, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, చూరి, మాజీ కౌన్సిలర్లు వెంకటసుబ్బయ్య, మిద్దె ఉసేని , కొండారెడ్డి, కృపాకర్, కాజా హుస్సేన్, హరుణ్ బేగ్ , జోసఫ్ మరియు టిడిపి నాయకులు , కార్యకర్తలు , అభిమానులు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# వైయస్ రాజశేఖర్ రెడ్డి చేతి గడియారం



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మృతి చెంది బుధవారం నాటికి 17 సంవత్సరాలు అవుతుంది. వైయస్ వర్ధంతి ప్రతి ఏటా జరుగుతున్న సందర్భంలో ఆయన ధరించే చేతి గడియారం గురించి ఓ సంఘటన పదేపదే గుర్తుకు వస్తూ ఉంటుంది. ఈ విషయాన్ని పాఠకులతో పంచుకోవాలని తలచి వెలుగులోకి తెస్తున్నాను. ఆత్మకూర్ పరిసర ప్రాంతాలలో హెలికాప్టర్ ప్రమాదంలో వైయస్సార్ మృతి చెందిన నేపథ్యంలో, ఆయన చేతికి ఉన్న గడియారం అటవీ ప్రాంతంలో పడిపోయింది. వైయస్సార్ నల్లమల ప్రాంతంలో మృతి చెందారు అన్న దుర్ఘటనను తెలిసిన వెంటనే చాలామంది అభిమానులు ఆ ప్రాంతానికి చేరుకోవడం జరిగింది. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పార్నపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి వైఎస్ఆర్ చేతి గడియారం దొరికింది. ఈ విషయం అక్కడ ఇక్కడ చేరి నా చెవిన బడింది. వెంటనే ఈ విషయాన్ని అప్పటి బండి ఆత్మకూరు ఎస్సై చక్రవర్తికి సమాచారం అందించాను. ఈ విషయాన్ని ఆయన తేలికగా తీసుకున్నారు. అదేంటి సార్! వైయస్ ఆర్ వాచి గురించి సమాచారం అందిస్తే తేలికగా తీసి పారేశారు. తీసుకొని వెళ్లి వారి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోండి! ఈ క్రెడిట్ మీకు కూడా దక్కుతుంది అని చెప్పాను. వెంటనే ఎస్ఐ చక్రవర్తి పార్నపల్లె లో విచారించి వైయస్ గడియారాన్ని తీసుకొని వచ్చారు. గడియారాన్ని వెంటనే అప్పటి కర్నూలు జిల్లా ఎస్పీ నాగిరెడ్డికి అందించారు. తర్వాత ఎస్పీ నాగిరెడ్డి గారు ఆ గడియారాన్ని కడపలో వైఎస్ కుటుంబానికి చేర్చడం జరిగింది. వైయస్సార్ వర్ధంతి జరిగినప్పుడల్లా ఈ గడియారం సంఘటన ఎప్పుడూ నాకు గుర్తుకు వస్తూ ఉంటుంది. గడియారాన్ని పలు సందర్భాల్లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా ధరిస్తూ ఉంటారని విన్నాను. వయసు వర్ధంతి జరిగినప్పుడు అంతా ఎప్పుడు గడియారం గురించి నాకు గుర్తుకు వస్తూ ఉంటుంది. వైయస్ గడియారం గురించి కథ అది అన్నమాట. **– రసూల్ నంది పత్రిక జర్నలిస్టు బండి ఆత్మకూరు**

# ప్రజల సంక్షేమమే ఎన్.డి.ఎ కూటమి ప్రభుత్వ ప్రథమ లక్ష్యం



**బేతంచెర్ల సెప్టెంబర్ 1 ( నంది పత్రిక ).** ప్రజల సంక్షేమమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోలూరు శ్రీనివాసరెడ్డి,227వ బూత్ ఇంచార్జి రాచ పోగుల ఈశ్వరయ్యలు అన్నారు. మంగళవారం రోజు బేతంచెర్ల మండలంలోని బలపాలపల్లె గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లలను కొలుములపల్లె స్వర్ణ గ్రామం - స్వర్ణ వార్డు కార్యాలయం వి.ఆర్.ఓ రాం గోపాల్,ఇంజనీరింగ్ అసిస్టెంట్ సురేష్,విలేజ్ సర్వేయర్ మంజునాథ్ లబ్ధి దారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ లను పంపిణీ చేశారు. అనంతరం పోలూరు శ్రీనివాసరెడ్డి,రాచపోగుల ఈశ్వరయ్యలు మాట్లాడుతూ ఎన్.డి.ఎ కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీ చేయడంతో వృద్ధులకు,వికలాంగులకు,ఒంటరి మహిళలకు ఆర్థికంగా కొంత మేర ఊరట నిస్తుందన్నారు. సంక్షేమ పథకాలను రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికి చేరవేయడం ఎన్.డి.ఎ కూటమి ప్రభుత్వం బాధ్యతగా భావిస్తుశీదని వారు అన్నారు.ప్రజల సమస్యలు తీర్చడంలో ఎన్.డి.ఎ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుశీదని వారు తెలియచేశారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేసే కార్యక్రమంలో డి.పౌలయ్య,పిక్కిలి పెద్ద మాదన్న,లతో పాటు బలపాలపల్లె గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొని ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఆత్మకూరు ఎల్ఐసీ శాఖలో 70వ వార్షికోత్సవ వేడుకలు

### దీపప్రజ్వలనతో ప్రారంభమైన బీమా వారోత్సవాలు

**నంది పత్రిక ఆత్మకూరు..** భారతీయ జీవిత బీమా సంస్థ ( ఎల్ఐసి ) 70వ వార్షికోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న బీమా వారోత్సవాలలో భాగంగా ఆత్మకూరు ఎల్ఐసీ శాఖ కార్యాలయంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ మొదటి వారాన్ని ఎల్ఐసీ దేశవ్యాప్తంగా బీమా వారోత్సవాలుగా నిర్వహిస్తూ, ప్రజల్లో జీవిత బీమా ప్రాధాన్యత, కుటుంబాల ఆర్థిక భద్రతపై అవగాహన కల్పిస్తోంది. ఈ సంవత్సరం ఎల్ఐసీ తన 70వ వార్షికోత్సవం ప్లాటినం జూబ్లీ వేడుకలను జరుపుకుంటోంది. ఈ సందర్భంగా శాఖ మేనేజర్ శ్రీ జయసింహ జెరపు మాట్లాడుతూ, కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పించడంలో జీవిత బీమా ఎంతో కీలకమైనదని తెలిపారు. గత 70 సంవత్సరాలుగా ఎల్ఐసీ దేశంలోని కోట్లాది కుటుంబాలకు ఆర్థిక భద్రతను అందిస్తూ, జీవితంలోని అనిశ్చిత పరిస్థితులను ఎదుర్కొనేందుకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.ప్రస్తుత డిజిటల్ యుగానికి అనుగుణంగా ఎల్ఐసీ కూడా సాంకేతికంగా మరింత అభివృద్ధి చెందుతోందని శాఖ మేనేజర్ తెలిపారు. వినియోగదారులకు సులభమైన, వేగవంతమైన సేవలు అందించడంలో " మై ఎల్ఐసి యాప్ ", అలాగే ఏజెంట్లు డిజిటల్ విధానంలో సేవలు అందించేందుకు " సూపర్ సేల్స్ యాప్ " ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని వివరించారు. ఎల్ఐసీ 70 సంవత్సరాల విశ్వాసం, రక్షణ, సేవల ప్రస్థానాన్ని గుర్తుచేస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. కుటుంబాల ఆర్థిక భద్రతే లక్ష్యంగా, ప్రజల విశ్వాసానికి ప్రతీకగా ఎల్ఐసీ తన సేవలను మరింత ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పాన్ని ఈ వేడుకలు ప్రతిబింబించాయి.



## ప్రభుత్వ భూముల దుర్వినియోగంపై రెవెన్యూ శాఖ ఉక్కుపాదం..

# అక్రమ ప్లాట్ల విక్రయాలకు చెక్!



**పోరుమామిళ్ల, సెప్టెంబర్ 01( నంది పత్రిక)** ప్రభుత్వ భూములను అక్రమంగా లేఅవుట్లుగా మార్చి ప్లాట్ల పేరుతో విక్రయించే ప్రయత్నాలపై రెవెన్యూ అధికారులు దృష్టి సారించారు. రంగసముద్రం గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టి, ఆయా ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.రంగసముద్రం గ్రామంలోని సర్వే నంబర్ 1174/2లో 5 ఎకరాలు, 1306/2లో 4.96 ఎకరాలు, 1302/7లో 2.50 ఎకరాలు సహా పలు ప్రభుత్వ భూములను కొందరు వ్యక్తులు అనధికారికంగా లేఅవుట్లు వేసి ప్లాట్లుగా విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు రెవెన్యూ అధికారుల దృష్టికి వచ్చింది. దీంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు పోరుమామిళ్ల తహసిల్దార్ కర్నాటి విజయ్ కుమార్ చర్యలు చేపట్టారు. ప్రభుత్వ భూముల వద్ద ప్రజలకు స్పష్టంగా కనిపించేలా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించడం, వాటిపై లేఅవుట్లు వేయడం, ప్లాట్లుగా చూపించి విక్రయించడం చట్టవిరుద్ధమని అధికారులు హెచ్చరించారు.

**ప్లాట్ కొనేముందు రికార్డులు పరిశీలించండి** : అక్రమ లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసి ప్రజలు మోసపోవద్దని తహసిల్దార్ సూచించారు. రంగసముద్రం పరిధిలోని అనుమానాస్పద భూములను కొనుగోలు చేయాలనుకునే వారు ముందుగా పోరుమామిళ్ల తహసిల్దార్ కార్యాలయంలో భూమికి సంబంధించిన అడంగల్, 1బీ, రిజిస్ట్రేషన్ వివరాలు, సర్వే రికార్డులు, ప్రభుత్వ భూమి స్థితి, లేఅవుట్ అనుమతులు తదితర అంశాలను పరిశీలించుకోవాలని సూచించారు. కేవలం రియల్ ఎస్టేట్ నిర్వాహకులు చెప్పే మాటలను నమ్మి అడ్వాన్స్‌లు చెల్లించడం లేదా రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. భూమి ప్రభుత్వానికి చెందినదిగా తేలితే కొనుగోలుదారులు కూడా నష్టపోయే పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు.

**హెచ్చరిక బోర్డులు తొలగిస్తే కేసులు** :

ప్రభుత్వ భూముల పరిరక్షణలో భాగంగా ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు, ఫ్లెక్సీలను ఎవరైనా తొలగించినా, ధ్వంసం చేసినా లేదా వాటి స్థానంలో మార్పులు చేసినా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ స్పష్టం చేశారు.ప్రభుత్వ ఆస్తులను కాపాడటంలో రాజీ ప్రసక్తే లేదని, భూఆక్రమణలకు పాల్పడే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ భూముల వద్ద రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి,

వీఆర్వో ఓబయ్య, మండల సర్వేయర్, విలేజ్ సర్వేయర్లు తదితర సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ భూములను కాపాడటం అధికారుల బాధ్యత మాత్రమే కాదని, అనుమానాస్పద భూముల విషయంలో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ అధికారులు సూచించారు.

## కూటమి పాలనలో బనగానపల్లె అభివృద్ధి కి నిధులు



**బనగానపల్లె సెప్టెంబర్ 1నందిపత్రిక** రేండేళ్ల కూటమి పాలనలో బనగానపల్లె పట్టణ సుందరికరణకు విస్తరంగా నిధులు మంజూరు చేయించినట్లు మంత్రి బీసి జనార్దన్ రెడ్డి తెలిపారు. మంగళవారం బనగానపల్లె పట్టణంలోని రంగరాజుపేట, కస్బా ప్రాంతాల్లో డీఎంఎఫ్ నిధులతో చేపట్టిన రూ.64 లక్షల విలువైన సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించడం సంతోషంగా ఉంది. రంగరాజుపేటలో రూ.36 లక్షలు, మండల పరిషత్ పాఠశాల కస్బా వద్ద రూ.28 లక్షలతో పనులు చేపట్టాము. 201419 మధ్య టీడీపీ హయాంలో రూ.8.32 కోట్లు ఖర్చు కాగా, 201924 మధ్య వైసీపీ హయాంలో కేవలం రూ.1.21 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో బనగానపల్లె అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు చేసి పనులకు వేగం పెంచాము. ఆర్అండ్‌బీ పరిధిలో రూ.35 కోట్ల పనులు, పంచాయతీరాజ్ శాఖలో దాదాపు రూ.59 కోట్లతో 310 పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. అలాగే రూ.20 లక్షల సొంత నిధులతో రెండు ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్లు, ఏరియా ఆసుపత్రికి రూ.40 లక్షల విలువైన వైద్య పరికరాలు అందించాము అని తెలిపారు ప్రజల అవసరాలకు అనుగుణంగా షాదీఖానా నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిన రూ.1 కోట్లకు తోడు మరో రూ.1 కోటి సొంత నిధులు సమకూర్చి మొత్తం రూ.2 కోట్లతో పనులు చేపట్టాము. శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి, విస్తరణకు రూ.1.10 కోట్ల సొంత నిధులు వెచ్చించామని మంత్రి తెలిపారు..




## మహానేతకు నివాళి!

### వైఎస్.రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయండి. ఎంపీపీ - చైర్మన్ పిలుపు.



**బేతంచెర్ల సెప్టెంబర్ 1 ( నంది పత్రిక ).** ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన జననేత, సంక్షేమ శ్రామికుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సెప్టెంబర్ 02 బుధవారం జరిగే వర్ధంతి కార్యక్రమం లో వైసిపి శ్రేణులు, సాను భూతి పరులు, ప్రజలు పాల్గొని విజయ వంతం చేయవలెనని బేతంచెర్ల మండల ప్రజా ప్రజాపరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగ భూషణం రెడ్డి బేతంచెర్ల నగర పంచాయితీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డిలు పిలుపు నిచ్చారు.బుధవారం ఉదయం 09 :00 గంటలకు బేతంచెర్ల పట్టణంలోని శేషారెడ్డి హై స్కూల్ దగ్గర వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరుగునన్నారు. కావున మహానేత ఆశయాలను స్మరించుకుంటూ, బేతంచెర్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపిటిసీ లు, మాజీ ప్రజా ప్రతినిధులు, అన్ని అనుబంధ విభాగాల నాయకులు, వైసిపి నాయకులు కార్యకర్తలు, వాలంటీర్లు, వైయస్సార్ కుటుంబ అభిమానులందరూ పెద్ద సంఖ్యలో విచ్చేసి నివాళులు అర్పించవలసిందిగా కోరుచున్నామని వారు మంగళవారం ప్రకటన ద్వారా తెలిపారు.

## ఆరెకల్‌లో ఘనంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

### పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం: కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఆదోని మండలం ఆరెకల్ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ముఖ్య అతిథిగా హాజరై పింఛన్ లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కృష్ణమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని పేర్కొన్నారు. అనంతరం పింఛన్ లబ్ధిదారులతో కృష్ణమ్మ ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పేదల కష్టాలను తెలుసుకుని, వారికి అండగా ఉండేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప , టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు , బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, ఎక్స్ ఎంపీపీ మురళి,రంగస్వామి,ఎల్ యల్ సి చైర్మన్ రామస్వామి, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు ,రంగన్న, సాదిక్ వలి స్థానిక టీడీపీ నాయకులు తిమ్మారెడ్డి,రాఘవేంద్ర, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, పింఛన్ లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వాట్‌ఫిక్స్ సీఈఓ ఖాదిమ్ బట్టీ హఠాన్మరణం

ప్రముఖ ఎంటర్‌ప్రైజ్ సాఫ్ట్‌వేర్ సంస్థ 'వాట్‌ఫిక్స్' సహ వ్యవస్థాపకుడు, సీఈఓ ఖాదిమ్ బట్టీ హఠాన్మరణం చెందారు. ఆయన గుండెపోటుతో ఆకస్మికంగా కన్నుమూసినట్లు కంపెనీ అధికారిక ప్రకటనలో ధ్రువీకరించింది. టెక్ రంగంలో అగ్రగామిగా ఎదిగిన ఆయన మృతి పట్ల పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

ఖాదిమ్ బట్టీ అకాల మరణం తమ సంస్థకు తీరని లోటని వాట్‌ఫిక్స్ పేర్కొంది. "ఆయన అద్భుతమైన దార్శనికత కలిగిన నాయకుడు. ఆయనలోని అభిరుచి, స్పష్టత, దృఢ సంకల్పం వాట్‌ఫిక్స్‌ను, సంస్థలోని ఉద్యోగులను ఎంతగానో ప్రభావితం చేశాయి. ఆయన నిర్మించిన పటిష్ఠమైన నాయకత్వ బృందం ఆయన ఆశయాలను, విలువలను ముందుకు తీసుకువెళుతుంది" అని కంపెనీ నివాళులర్పించింది. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ గోప్యతను గౌరవించాలని సంస్థ కోరింది.

## అర్హులందరికీ ఒకటో తేదీనే పింఛన్లు

### నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరంలో అర్హులైన వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు తదితరులకు ప్రతి నెలా ఒకటో తేదీన జీతంలా ప్రభుత్వం పింఛన్ అందజేస్తుందని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పేర్కొన్నారు. మంగళవారం ఆయన గౌలిగేరి ప్రాంతంలో లబ్ధిదారులకు పింఛన్ నగదును అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో ప్రతి నెలా ఒకటో తేదీన సుమారు 95 శాతం, రెండో తేదీన సుమారు 98 శాతం పింఛన్ల పంపిణీ పూర్తవుతుందని తెలిపారు. లబ్ధిదారులు అందుబాటులో లేకపోవడం వంటి కారణాలతో పింఛన్ అందుకోలేకపోయిన వారికి తదుపరి నెలలో రెండు నెలల పింఛన్ మొత్తాన్ని కలిపి అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ నెలకు సంబంధించి ఒకటో తేదీనే 94.87 శాతం పింఛన్ల పంపిణీ పూర్తయిందని, అందుబాటులో లేక పింఛన్ అందుకోలేకపోయిన లబ్ధిదారులకు రెండో తేదీన పంపిణీ చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో డీపీఓ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలు ధరించి ఆళ్లగడ్డ రెవిన్యూ ఉద్యోగుల నిరసన



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 1 నంది పత్రిక:** రాష్ట్ర రెవెన్యూ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం ఆళ్లగడ్డ తాసిల్దార్ రెవెన్యూ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి తమకు రావాల్సిన పిఆర్సి, డిఎ, అరియర్స్ బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు తాము నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశామని ప్రభుత్వం వెంటనే తమ డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం పరిష్కరించకపోతే అంచెలు అంచెలుగా తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ విజయలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ స్వప్న ఏఎస్ఓ లక్ష్మి, వీఆర్వోలు రాజగోపాల్ రెడ్డి పరమేశ్వర్ రెడ్డి, తులసి వెంకటరమణ, రామకృష్ణ, గుమ్మన్న, హుస్సేన్, నాయబ్ రసూల్, సునీల్, ఆంజనేయులు పాల్గొన్నారు

## నిరసన వ్యక్తం చేసిన రెవెన్యూ ఉద్యోగులు.



**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 01 (నంది పత్రిక):** స్థానిక తహాశీల్దార్ కార్యాలయం లో రెవెన్యూ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ నాగవీణ డిప్యూటీ తహాశీల్దార్ చంద్రశేఖరయ్య మాట్లాడుతూ ఏపీ జెఎసి పిలుపు మేరకు రెవెన్యూ అధికారులు సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవడమే కాకుండా నిరసన వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు. పెండింగ్ డిఏలు, పిఆర్సీ, ఐ.ఆర్ మంజూరు తో పాటు ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను చెల్లించాలని అరియర్స్ పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను నెరవేర్చే వరకు ఏపీ జెఎసి పిలుపు మేరకు ప్రతి ఉద్యోగి నిరసన కార్యక్రమాల్లో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య కాంట్రాక్ట్ ఉద్యోగుల సమ్మె.



**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 01 (నంది పత్రిక):** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు 5 డిమాండ్లతో సమ్మెబాట పట్టారు.మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో నల్ల బ్యాడ్జీలు ధరించి సిబ్బంది ధర్నా చేశారు.ఈ సందర్భంగా కాంట్రాక్ట్ ల్యాబ్ టెక్నీషియన్ డిస్టిక్ ప్రెసిడెంట్ ఎం,ఏ ప్రశాంత్ కుమార్,మాట్లాడుతూ నంద్యాల మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు 8 వ రోజు సమ్మె కార్యక్రమాన్ని కొనసాగించడం జరుగుతుందన్నారు.ఇందులో భాగంగా 5 డిమాండ్లతో కూడిన మా షరతులను ప్రభుత్వానికి తెలియచేయాలనే ఉద్దేశంతో ప్రతిరోజు విధులలో ఉంటూ నిరసన తెలుపుతున్నామన్నారు.మా ప్రధానమైన డిమాండ్లు ప్రతి కాంట్రాక్ట్ ఉద్యోగిని రెగ్యులర్ చేయాలి.రెగ్యులర్ చేసేంతవరకు 100% గ్రాస్ శాలరీ మంజూరు చేయాలి. విధి నిర్వహణలో మరణించిన వారికి50 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలి.మరణించిన వారి కుటుంబాల నుంచి ఒక్కరికి కాంట్రాక్టు ఉద్యోగం కల్పించాలి.రిక్వెస్ట్ మరియు మ్యూచువల్ ట్రాన్స్ ఫర్ కల్పించే విధంగా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నామన్నారు. ప్రభుత్వం తమ సమస్యల పై వెంటనే స్పందించాలని లేకపోతే సమ్మె కొనసాగిస్తూనే ఉంటామని ల్యాబ్ టెక్నీషియన్ ప్రశాంత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ శ్యామల, సిబ్బంది రాజేశ్వరి, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## మాంసం వ్యర్థాల సేకరణ వేలం పాట వాయిదా

### నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగర పాలక సంస్థ పరిధిలో చికెన్, మటన్, చేప వ్యర్థాల సేకరణకు సెప్టెంబర్ 2వ తేదీన నిర్వహించాల్సిన వేలం పాటను అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# కూటమి బి సి నాయకుల సమావేశంలో పాల్గొన్న జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూల్ నగరంలో మంగళవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి పార్టీల బీసీ నాయకులు సమావేశము జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించబడినది.ఈ సమావేశమునకు పత్తికొండ శాసనసభ్యులు కె.యి.శ్యామ్ కుమార్ , మంత్రాలయం నియోజవర్గం టిడిపి ఇన్చార్జ్ ఎన్ రాఘువేంద్ర రెడ్డి , రాష్ట్ర స్థాయి చైర్మన్లు ఎం దేవేంద్రప్ప కుర్వ కార్పొరేషన్, కప్పట్రాళ్ల బొజ్జమ్మ వాల్మీకి కార్పొరేషన్, కే పార్వతమ్మ విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, మిన్నప్ప కుర్ని కార్పొరేషన్, విక్రమ్ సింగ్ బొందిలి కార్పొరేషన్, వై నాగేశ్వరరావు యాదవ్ డిసిఎంఎస్ చైర్మన్, కే నాగేంద్ర జిల్లా గ్రంథాలయం చైర్మన్, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు యస్.సంజీవ కుమార్, మరియు వివిధ కార్పొరేషన్లకు చెందిన డైరెక్టర్లు,బిజెపి మురళి నాయుడు, జనసేన సుబ్బయ్య రాష్ట్రస్థాయి కార్పొరేషన్ డైరెక్టర్లు కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు సత్రం రామకృష్ణుడు, అలాగే తెలుగుదేశం పార్టీ వివిధ స్థాయిలలో ఉన్నటువంటి బీసీ నాయకులు హాజరు కావడం జరిగింది. సమావేశంలో ప్రధానంగా ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బిజెపి జనసేనపార్టీల సమన్వయంతో రాష్ట్ర శాసనసభలో స్థానిక సంస్థలలో బీసీలకు 34% రిజర్వేషన్లను అమలుపరచనున్నట్లు ప్రకటించినందున వారికి సమావేశము కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు మొట్ట మొదటిసారిగా బీసీలకు రిజర్వేషన్లు కల్పించి వారిని రాజకీయంగా ప్రోత్సహించడం జరిగిందని ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీలకు మరింత ప్రాధాన్యత కల్పిస్తున్నారని, అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైయస్ జగన్మోహన్ రెడ్డి 34 శాతం రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించి బీసీలలో 16400 మందిని పదవులకు దూరం చేశారని గుర్తు చేశారు. అయితే చంద్రబాబు నాయుడు గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నారని అన్నారు. కూటమి పార్టీల రాను న్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలలో ఏ సామాజిక వర్గమునకు అవకాశం వచ్చిన మిగిలిన సామాజిక వర్గాలు,బీసీ సామాజిక వర్గాల వారంతా కలిసికట్టుగా ఐకమత్యంతో బిసి అభ్యర్థుల విజయం కోసం కృషి చేయవలసినదిగా సమావేశంలో సభ్యులంతా సూచన చేయడం జరిగింది. ఈ ఎన్నికలను ప్రతి ఒక్కరు కూడా ప్రతిష్టాత్మకంగా భావించి అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని సూచించడం జరిగింది. గొడ్డలి పార్టీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే వారి పార్టీ శ్రేణులకు ఏకగ్రీవాలు జరిగితే రాబోయే ఎన్నికలలో సీట్లు ఇవ్వబోనని హెచ్చరిక జారీ చేసినందున మన పార్టీ వారు కూడా కూటమి అభ్యర్థుల విజయం కోసం కచ్చితంగా పనిచేయవలసినదిగా కోరడం జరిగినది. తరువాత ప్రతి నియోజకవర్గంలో కూడా కూటమి భాగస్వామ్య పక్షాల తరఫున బీసీ సమావేశాలను నిర్వహించాలని సమావేశంలో తెలియపరిచారు త్వరలో ఆదోనిలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమము మరియు బీసీల సభ నిర్వహించనున్నట్లు వివరించారు నియోజకవర్గంలో బీసీ సమావేశంలు నిర్వహించేందుకు నాయకులను సంప్రదించి తేదీలను ఖరారు చేయనున్నట్లు తెలియజేయడం జరిగినది. ప్రతి నియోజకవర్గంలో కూడా మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు బీసీలంతా కృషి చేయవలసినదిగా సూచన చేశారు సమావేశమునకు కొంకటి లక్ష్మి నారాయణ, ఎల్.వి.ప్రసాద్, పి.విజయ కుమార్, పి.అయ్యత్ బి, జి.విజయ లక్ష్మి, పి.శ్రీనివాసులు, రామాంజనేయులు, జె.తిరుపాల్ బాబు, జి.అశోక్ కుమార్ యాదవ్, నంది మధు సుధన్ నాయుడు, వెంకట రాముడు, బి.హులెప్ప, రామచంద్ర నాయుడు, బి.రామక్రిష్ణ, జనసేన పార్టీ నాయకులు కె.వి.మధు, ఎం.రవికుమార్, పి.బి.వి.సుబ్బయ్య మొదలగు వారితో పాటు కూటమి పార్టీ బి.సి.నాయకులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ కు బంగారు పతకం

## బ్లడ్ స్టోరేజ్ యూనిట్, జన ఔషధి కేంద్రం, 'మీ ఇంటికి మీ డాక్టర్' వంటి సేవలకు గుర్తింపు

**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 01(నంది పత్రిక):-** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రజలకు విశిష్ట సేవలు అందించినందుకు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మకమైన రెడ్‌క్రాస్ బంగారు పతకం, ప్రశంసా పత్రం లభించింది. మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర వార్షిక సర్వసభ్య సమావేశం (ఏ జిఎమ్ )లో 2024-25 సంవత్సరానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో రెడ్‌క్రాస్ ద్వారా విశిష్ట సేవలు అందించిన కలెక్టర్లను గవర్నర్ సత్కరించారు. నంద్యాల జిల్లాలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లడ్ స్టోరేజ్ యూనిట్ ఏర్పాటు, ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి కేంద్రం ప్రారంభం, 'మీ ఇంటికి మీ డాక్టర్' కార్యక్రమం అమలు తదితర ప్రజోపయోగ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసినందుకు కలెక్టర్ రాజకుమారికి ఈ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా కొత్తగా ఏర్పడిన సమయంలో రెడ్‌క్రాస్ సొసైటీకి సొంత భవనం, బ్లడ్ స్టోరేజ్ యూనిట్ వంటి కనీస మౌలిక సదుపాయాలు కూడా లేని పరిస్థితి నుంచి ప్రస్తుతం ప్రజలకు అనేక సేవలు అందించే స్థాయికి తీసుకురావడం జరిగిందన్నారు. వాటర్ రిసోర్స్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన పాత జపాన్ ప్రాజెక్టు భవనాన్ని రెడ్‌క్రాస్ సొసైటీకి కేటాయించి, అవసరమైన ఆధునీకరణ పనులు చేపట్టి సొంత భవనంగా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రజలకు అత్యవసర సమయంలో రక్తం అందుబాటులో ఉండేలా ఫ్రీజర్లు, ఏసీలు, ల్యాబ్ టెక్నీషియన్ తదితర సదుపాయాలతో బ్లడ్ స్టోరేజ్ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు. యువత, మహిళల్లో రక్తదానంపై విస్తృత అవగాహన కల్పించి, ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసేలా ప్రజలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రెడ్‌క్రాస్ భవనానికి విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించేందుకు నెడ్ క్యాప్ మార్గదర్శకత్వంలో పూర్తిస్థాయి సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే ప్రజలకు తక్కువ ధరలకు నాణ్యమైన మందులు అందుబాటులో ఉండేలా జి జి హెచ్ ఆవరణలో స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామికవేత్తల సహకారంతో ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. భవిష్యత్‌లో డోన్, శ్రీశైలం ప్రాంతాలతో పాటు ఎన్హెచ్ -40, ఎన్ హెచ్ -340సి జాతీయ రహదారులపై ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, అక్కడ బ్లడ్ స్టోరేజ్ యూనిట్లు, జన ఔషధి కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ వై.డి. రామారావు, రాష్ట్ర జనరల్ సెక్రటరీ, సీఈఓ అశ్విని కుమార్ ఫరీదా (రిటైర్డ్ ఐఏఎస్), రాష్ట్ర వైస్ చైర్మన్ పి.ఆర్.సి. రాజు, నంద్యాల జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల, సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, ఉస్మాన్ భాషతో పాటు రెడ్‌క్రాస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధి కూలీలు చేయగలిగిన పనులు మాత్రమే చేపట్టాలి

## - ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం

**కొత్తపల్లి - నంది పత్రిక :** ఉపాధి కూలీలు చేయలేని పనులను అధికారులు కల్పించి ఉపాధి హామీ పథకానికి కూలీలను దూరం చేస్తున్నారని ఉపాధి కూలీలు చేయగలిగిన పనులను కల్పించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి శివ నాగరాణి జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు డిమాండ్ చేశారు. మంగళవారం నందికుంట గ్రామంలో ఉపాధి కూలీలతో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి విబిజి రాంజీ చట్టాన్ని తీసుకొచ్చిందని ఈ చట్టం ద్వారా ప్రతి కుటుంబానికి 125 రోజులు పనులు కల్పిస్తామని వారం వారం బిల్లులు చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించింది, తీరా విబిజి రాంచి చట్టం వచ్చిన తర్వాత కూలీల పని దినాలు సగానికి పడిపోయాయని దీనిని బట్టి ఈ పథకాన్ని కూలీలకు దూరం చేసేందుకు ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు అందులో భాగంగానే కూలీలు చేయలేని పనులను, యంత్రాలతో చేయించే పనులను ఉపాధి కూలీల అంటగడుతూ ఉపాధి హామీ పథకానికి కూలీలను దూరం చేస్తున్నారని ఆరోపించారు గతంలో సమ్మర్ అలవెన్సులు, వాటర్ ఆలవెన్స్ లు, ప్రమాదాలు జరగకుండా మెడికల్ కిట్లు, నీడ సౌకర్యానికి టెంట్లు గడ్డపారలు సానబెట్టుకోవడానికి వారానికి 20 రూపాయలు ఇచ్చేవారు విబి జి రాంజి చట్టం వచ్చాక ఇవన్నీ రద్దు అయిపోయాయని ఆరోపించారు, ఇప్పటికి చాలా గ్రామాలలో కూలీలందరికీ పనులు కల్పించడం లేదని, జాబు కార్డులకు సరిపడా పనుల శాంక్షన్లు లేవు అందువల్ల కొద్ది గ్రూపులకు మాత్రమే ఉపాధి పనులు కల్పిస్తున్నారని, మరికొంతమందికి ఉపాధి పనులు జరగడంలేదని ఆరోపించారు. కరువు కాలంలో ఉపాధి కూలీలందరికీ చేయగలిగిన పనులను మాత్రమే కల్పించాలని, ప్రతి కుటుంబానికి కరువు దృష్ట్యా 20 రోజులు పని కల్పించాలని వారం వారం బిల్లులు సక్రమంగా చెల్లించాలని వారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు



# రేపు చెత్త సేకరణ ఈ-ఆటోల ప్రారంభోత్సవం

## 91 ఈ-ఆటోలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

## తొలి విడతగా 30 ఈ-ఆటోలు ప్రారంభం



**కర్నూల్ సిటీ నందిపత్రిక** కర్నూలు నగరంలో చెత్త సేకరణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 91 ఈ-ఆటోలను మంజూరు చేసిందని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో తొలి విడతగా 30 ఈ-ఆటోలను బుధవారం ఉదయం 08:45 గంటలకు కొండారెడ్డి బురుజు వద్ద రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ. భరత్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, కలెక్టర్ & నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డాక్టర్ ఏ.సిరి, ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, బొగ్గుల దస్తగిరి జెండా ఊపి ప్రారంభించనున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు.

# 90 శాతం పింఛన్ల పంపిణి

## - ఎంపిడిఓ మేరీ

**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలోని అన్ని గ్రామాలలో సెప్టెంబర్ నెల సామాజికి పింఛన్ల పంపిణీ 90 శాతం పూర్తి అయిందని ఎంపీడీఓ మేరి సూచించారు. మంగళవారం మండలంలోని నందికుంట గ్రామంలో సామాజిక పింఛన్ల పంపిణీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 12 గ్రామ పంచాయతీలకు గాను 4067 మంది పింఛన్ లబ్ధిదారులు ఉన్నారన్నారు. అందులో 3663 మంది లబ్దిదారులకు సచివాలయ సిబ్బంది పింఛన్ పంపిణీ చేశారని ఇంకా 404 మంది ఉన్నారని వారికి నేడు పంపిణి చేస్తామన్నారు. దీంతో 90 శాతం పింఛన్ పంపిణీ పూర్తి అయిందన్నారు.



# వెలిగొండ కథలో అసలు క్రెడిట్ ఎవరిది?

## వెలిగొండపై ప్రచారం వర్సెస్ వాస్తవాలు...

## శ్వేతపత్రం విడుదల చేయాలని నాగార్జున రెడ్డి డిమాండ్



**పోరుమామిళ్ల, సెప్టెంబర్ 01 (నంది పత్రిక ):** క్రెడిట్ చోరీలో దేశంలోనే చంద్రబాబుకు మించిన నాయకుడు లేరని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి విమర్శించారు. వెలిగొండ ప్రాజెక్టుకు తానే శంకుస్థాపన చేశానని, తానే పూర్తి చేసి జాతికి అంకితం చేస్తున్నానంటూ ప్రచారం చేసుకోవడం ఆర్భాటం తప్ప మరేమీ కాదని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్ జలయజ్ఞం కార్యక్రమంలో భాగంగా 2004 అక్టోబర్ 27న అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని తెలిపారు. రూ.3,582 కోట్ల వ్యయంతో ప్రాజెక్టు పనుల్లో సింహభాగాన్ని పూర్తి చేసిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డిదేనన్నారు.2019 నుంచి 2024 వరకు కోవిడ్ సమయంలోనూ వెలిగొండ పనులను వేగంగా కొనసాగించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి దక్కుతుందని పేర్కొన్నారు. రికార్డు సమయంలో ఆసియాలోనే అత్యంత పొడవైన రెండు సొరంగాలను పూర్తి చేసిన ఘనత కూడా వైఎస్ జగన్‌కే దక్కుతుందని అన్నారు. 2024 జూలై నాటికి సుమారు 72,725 నిర్వాసిత కుటుంబాలకు రూ.1,302.56 కోట్లతో పునరావాసం కల్పించేందుకు ప్రణాళిక రూపొందించామని తెలిపారు. శ్రీశైలం జలాశయంలో నీటిమట్టం 841 అడుగులకు చేరినప్పుడు సొరంగాల ద్వారా నల్లమల సాగర్‌కు నీటిని తరలించేలా నిర్ణయించినట్లు చెప్పారు.అయితే 2024-25లో నల్లమల సాగర్‌కు నీటిని తరలించడంలో చంద్రబాబు ప్రభుత్వం విఫలమైందని, నిర్వాసితులకు పూర్తి పరిహారం చెల్లించకుండా అన్యాయం చేసిందని నాగార్జున రెడ్డి ఆరోపించారు. ఈ అంశాలను కప్పిపుచ్చుకునేందుకు మార్కాపురాన్ని హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేస్తామంటూ మరో ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.చంద్రబాబుకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే.. వెలిగొండ ప్రాజెక్టులో ఎవరి హయాంలో ఎంత ఖర్చు చేశారు, ఎంత పని పూర్తయిందనే వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. ఇప్పటికైనా వాస్తవాలను ప్రజలకు చెప్పాలని, రాజకీయ ప్రచారం కోసం తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, ఎన్ని ప్రచారాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని పేర్కొన్నారు.

# నగరాభివృద్ధికి రహదారులే రథచక్రాలు

## నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

## 4 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు రీ-సర్ఫేసింగ్




**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగర అభివృద్ధిలో రహదారులు కీలక పాత్ర పోషిస్తున్నాయని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పేర్కొన్నారు. మంగళవారం ఆయన కొండారెడ్డి బురుజు వద్ద చేపడుతున్న బీటీ రోడ్డు రీ-సర్ఫేసింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రాకపోకలు అందించడంతో పాటు నగరంలో రవాణా వ్యవస్థను మరింత మెరుగుపరిచేలా రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. కొండారెడ్డి బురుజు నుంచి కోట్ల విజయభాస్కరరెడ్డి కూడలి, కిడ్స్ వరల్డ్, రాజ్ విహార్ మీదుగా వై.జంక్షన్ వరకు సుమారు 4 కిలోమీటర్ల మేర రూ.2.23 కోట్ల వ్యయంతో బీటీ రోడ్డు రీ-సర్ఫేసింగ్ పనులు జరుగుతున్నట్లు పేర్కొన్నారు.వీటితో పాటు 14 కూడళ్లు, ప్రధాన రహదారుల వెంట అవసరమైన చోట్ల రూ.30 లక్షల నగరపాలక సంస్థ సాధారణ నిధులతో రోడ్ మార్కింగ్స్, సెంటర్ లైన్స్, ఎడ్జ్ లైన్స్, లేన్ లైన్స్, జీబ్రా క్రాసింగ్స్, రంబుల్ స్ట్రిప్స్ వంటి సూచికలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. వీటి ద్వారా వాహనదారులు, పాదచారులకు స్పష్టమైన మార్గదర్శకత్వం కల్పించడంతో పాటు రహదారి భద్రతను పెంచుతున్నామని చెప్పారు.పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకుంటామని, మెరుగైన రహదారులు, క్రమబద్ధమైన రవాణా వ్యవస్థతో నగరాన్ని మరింత సుందరంగా, సురక్షితంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేశారు. నిర్వాహకులకు స్వచ్ఛత, ప్రజలతో ప్రవర్తించాల్సిన తీరు దిశానిర్దేశం చేశారు.

# బీసీ బాలికల హాస్టల్ విద్యార్థులను స్పోర్ట్స్ మైనార్టీ పంపిణీ చేసిన కడప తాలూకా రాజేంద్రనాథ్ యాదవ్..



**నంది ప్రతినిధి, సెప్టెంబర్ 1 కడప జిల్లా** కడప తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని బీసీ బాలకాల హాస్టల్ను గత ఆగస్టు 15 తేదీన సందర్శించిన కడప తాలూకా పోలీస్ స్టేషన్ సిఐ రాజేంద్రనాథ్ యాదవ్, విద్యార్థులు చదువుతోపాటు శారీరకంగా, ఎదిగి క్రీడలు రాణించాలని ఉద్దేశంతో ప్రత్యేక చొరవ తీసుకున్నారు. నీ ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ ఎస్ఐ నారాయణ మరియు పోలీస్ సిబ్బందితో కలిసి బిసి బాలికల హాస్టల్ సందర్శించి విద్యార్థులకు వివిధ రకాల క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా క్యారం బోర్డులు, క్రికెట్ బ్యాట్లు, బాల్స్ రింగ్ బాల్స్, రైటింగ్ బోర్డులు, షటిల్ బ్యాట్లు, తదితర సామాగ్రిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ మాట్లాడుతూ అబ్బాయిలకు ఏమాత్రం తీసుకోకుండా అమ్మాయిలు కూడా విద్యతో పాటు క్రీడారంగంలో ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ప్రతి విద్యార్థి చదువుతోపాటు ఏదో ఒక క్రీడలో పాల్గొని తమ ప్రతిభను చాటాలని సూచించారు. తనకోసం ప్రత్యేకంగా క్రీడా సామాగ్రిని అందజేసిన సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ బీసీ హాస్టల్ విద్యార్థులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేశారు. కాగా సి ఐ రాజేంద్రనాథ్ యాదవ్ గతంలో తాను నిధులు నిర్వహించిన ప్రాంతంలో కూడా నిరుపేద విద్యార్థులు, విద్యార్థినులకు పుస్తకాలు, దుస్తులు, క్రీడా సామాగ్రి అందిస్తూ సామాజిక సేవా కార్యక్రమంలో ముందుండే వారిని తెలిసింది



# రాహుల్ గాంధీ పై ఎఫ్ఐఆర్ నమోదు ప్రతీకార రాజకీయాలకు పరాకాష్ట

## కులవివక్షను ప్రోత్సహించిన వారిపై చర్యలు తీసుకోవాలి

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బోయ క్రాంతి నాయుడు




**కర్నూలు సిటీ నంది పత్రిక** ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ జారీ చేసిన రాతీస్త్ర-7/609, తేదీ 31-08-2026 సర్క్యులర్ మరియు ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు, కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కులవివక్షకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు న్యాయవాది బోయ క్రాంతి నాయుడు మాట్లాడుతూ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే హల్ద్వానీ ర్యాలీ జరిగిన ప్రదేశంలో బీజేపీ కార్యకర్తలు నిర్వహించినట్లు ఆరోపణలు వచ్చిన కులవివక్షతో కూడిన "శుద్ధీకరణ కార్యక్రమాన్ని" కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పైనే ఉత్తరాఖండ్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. కులవివక్షకు వ్యతిరేకంగా గళమెత్తడం నేరం కాదు; కులవివక్షను ప్రోత్సహించడమే నేరం అని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రసాదించిన సమానత్వం, సామాజిక న్యాయం, మానవ గౌరవం వంటి విలువలను కాపాడేందుకు ప్రశ్నించిన రాహుల్ గాంధీ పై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అధికార యంత్రాంగాన్ని రాజకీయ ప్రత్యర్థులపై ఉపయోగిస్తూ ప్రతీకార రాజకీయాలకు పాల్పడటం తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కులవివక్షతో కూడిన కార్యక్రమానికి బాధ్యులైన బీజేపీ కార్యకర్తలపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, రాహుల్ గాంధీ గారిపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను ఉపసంహరించుకోవాలని కోరారు. సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని, కులవివక్ష మరియు అణచివేతకు వ్యతిరేకంగా తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు క్రాంతి నాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్ని బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మీసాల సుమలత, ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు ఎండ్లూరి లాజరస్, ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు విజయ భాస్కర్ మరియు మహిళలు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఎల్ నీనో ప్రభావంతో పాటు జిల్లాలో తీవ్ర వర్షాభావం కారణంగా పంటలన్నీ మొదల్లోనే ఆగిపోయి రైతులు సంపూర్ణంగా నష్టపోయారని, కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ, జి రామకృష్ణ, ఎండి ఆనంద్ బాబు, మండల కార్యదర్శి రాజు, మండల నాయకులు గఫూర్ మియా, మనోహర్, ఈరన్న లతో కూడిన ప్రతినిధి బృందంతో కలిసి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె ప్రభాకర రెడ్డి కోడుమూరు మండలంలోని వెంకటగిరి గ్రామ భూములను పరిశీలించారు. ఎండిపోయిన, చేతికి రాని పంటలను పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడి మరిన్ని వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే ఉల్లి మార్కెట్ కు ప్రఖ్యాతిగాంచిన వెంకటగిరి గ్రామ రైతులకు మొత్తంగా నాలుగు నుండి ఐదు కోట్ల వరకు నష్టం వాటిల్లిందని తమకు తెలియజేశారన్నారు. రైతులతో పాటు కౌలు రైతులు కూడా మరింత తీవ్రంగా నష్టపోయారన్నారు. పండిన పటును 1,80,000 బాడిగబెట్టి కలకత్తా దాకా తీసుకుపోయే రైతులు జిల్లాలో ఉన్నా.. వెంకటగిరి కి మాత్రం రోజుకు 20 నుండి 30 లారీలు ఇక్కడే వచ్చి మార్కెట్లో వ్యాపారం చేసేవారని గోపాల నాయుడు అనే రైతు తెలియజేసారన్నారు. గోపాల్ నాయుడు అనే రైతు తనకున్న ఎనిమిది ఎకరాల భూమిలో ఆరు ఎకరాలు మొత్తంగా పంట వేసి రెండు ఎకరాలు ఖాళీగా పెట్టానని మూడు లక్షల రూపాయలు ఖర్చు చేసినా ఒక్క పైసా కూడా వచ్చే పరిస్థితి లేదని తెలియజేశారన్నారు. ఈశ్వరయ్య అనే 40 సంవత్సరాల యువరైతు 9 ఎకరాలు కౌలుకు తీసుకుని ఉల్లిగడ్డ వేస్తే, వర్షాభావం కారణంగా పంట అంతా ఎండిపోయి, పంట ఖర్చుతో పాటు కౌలును కూడా అదనంగా భరించాల్సిన పరిస్థితి ఉందన్నారు. వంకకు నీళ్లు లేకపోవడం, ప్రతి సంవత్సరం వచ్చే గాజులదిన్నె నీళ్లు రాకపోవడం, వర్షాలు రాకపోవడం తో లక్ష రూపాయలు వడ్డీకి తెచ్చి పెట్టిన సొమ్మును ఎలా తిరిగి చెల్లించాలో తెలియడంలేదని పిల్లిముక్కు మద్దమ్మ ఆవేదన వ్యక్తం చేశారన్నారు. ఉల్లితో పాటు పత్తి రైతు కూడా నష్టపోయారని ఒక్క చెట్టుకు నాలుగు నుండి ఐదు కాయలు మాత్రమే ఉన్నాయన్నారు. జిల్లా కలెక్టర్ స్వయానా పరిశీలనకు వచ్చి జిల్లా మొత్తంగా నష్టపోయిన రైతాంగాన్ని స్పష్టంగా అంచనా వేయించి, జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించడంతోపాటు రైతులను ఆదుకునే విధంగా ప్రభుత్వానికి నివేదిక అందించాలన్నారు. జిల్లాలో ఉన్న కాలు రైతులందరికీ కౌలు కార్డులను అందించి, ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండానే సంపూర్ణంగా నష్టపోతున్న కౌలు రైతులను సైతం ఆదుకోవాలని అన్నారు. లేనిపక్షంలో రైతులందరినీ కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహించాల్సి వస్తుందని వారు తెలియజేశారు. కరువు పర్యటన బృందంలో సిపిఎం నాయకులు టీ వీరన్న, మునిస్వామి, గిడ్డయ్య రైతులు గోపాల్ నాయుడు, ఈశ్వరయ్య, రామగిడ్డయ్య, పిల్లిముక్కు మద్దమ్మ, కర్రె రామనోళ్ళ మద్దమ్మ, సురేషు, గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలి



## విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం రుచికరమైన, నాణ్యత కలిగి ఉండాలి

## కళాశాలల పరిసరాలను శుభ్రంగా ఉండేలా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు సిటీ నందిపత్రిక** విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, అదే విధంగా చెడు అలవాట్లు, వ్యసనాలకు దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి విద్యార్థినులకు సూచించారు. మంగళవారం కోడుమూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను పరిశీలించి, విద్యా బోధన, విద్యార్థులు చదివే విధానం, లక్ష్యాల సాధన తదితర అంశాలపై కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలను పరిశీలిస్తున్న సమయంలో పారిశుద్ధ్య నిర్వహణ సరిగ్గా లేనందున సంబంధిత ప్రిన్సిపల్ మీద తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్ఐఓ ను ఆదేశించారు.. కళాశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.. మెడికల్ క్యాంప్ లను కూడా క్రమం తప్పకుండా ఏర్పాటు చేయాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు..

అనంతరం కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ తల్లిదండ్రులకు గౌరవం ఇస్తూ, వారి మాటలను ఆలకించి క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లు, మత్తు పదార్థాలు, ధూమపానం, మద్యపానం వంటి వ్యసనాలకు దూరంగా ఉండి మంచి మార్గంలో పయనించాలన్నారు. పిల్లలు ఉన్నత స్థాయికి చేరుకుని ఉద్యోగాలు సాధించినప్పుడు తల్లిదండ్రులు పొందే ఆనందం ఎంతో గొప్పదన్నారు. మంచి ఉద్యోగం సాధించినప్పుడే ఆర్థికంగా స్వావలంబన సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు.. "మంచి క్యారెక్టర్, బాగా చదువుకోవడం అనే రెండు లక్షణాలు ఉంటే మిమ్మల్ని జీవితంలో ఎదగకుండా ఎవరూ ఆపలేరు" అని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.. ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలు అర్థమవుతున్నాయా, ఏమైనా సందేహాలు వచ్చినట్లయితే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకుంటున్నారా అనే అంశాలను కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారం తీసుకోవడంతోపాటు క్రమం తప్పకుండా క్రీడల్లో పాల్గొనాలన్నారు.. జిల్లాలోని 23 ఇంటర్మీడియట్ కళాశాలలకు అవసరమైన క్రీడా సామగ్రిని తక్షణమే అందించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ డిఎస్డిఓ ను ఆదేశించారు.. వాలీబాల్, షటిల్, క్రికెట్ తదితర క్రీడా సామగ్రిని అందుబాటులో ఉంచాలన్నారు.. మధ్యాహ్న భోజనం గురించి కలెక్టర్ విద్యార్థులతో ఆరా తీశారు. భోజనంలో నాణ్యత, బియ్యం సరఫరా, చిక్కీ, పాలు, కూరలు తదితర అంశాలపై కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సౌకర్యం సంతృప్తికరంగా ఉందని విద్యార్థులు తెలిపారు.. భోజనంలో పురుగులు ఉన్నాయనే ఫిర్యాదులపై సమగ్రంగా పరిశీలించి, వాస్తవ పరిస్థితిని నివేదించాలని కలెక్టర్ ఆర్ఐఓ ను ఆదేశించారు. చిక్కీ, ఆహార పదార్థాల సరఫరా విషయంలో కూడా విద్యార్థులు తెలిపిన అంశాలను నమోదు చేసుకుని, సరఫరాలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పప్పు, ఆలూ కర్రీ నీళ్లలా పలుచగా ఉంటోందని, రుచిగా ఉండటం లేదని విద్యార్థులు చెప్పడంతో భోజన నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు సంబంధిత వంటమనిషిని మార్చి, అవసరమైన చోట ప్రత్యామ్నాయ సిబ్బందిని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సమగ్ర శిక్ష అభియాన్ పీవో ను ఆదేశించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ పిఓ లోకరాజ్, ఆర్ఐఓ లాలప్ప, తదితరులు పాల్గొన్నారు.

---

# ఉత్తరాంధ్ర చరిత్రలో అపురూప ఘట్టం..

## రేపు పాయకరావుపేటలో గోదావరి జలాలకు సీఎం చంద్రబాబు జల హారతి

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల సాగునీటి కలను సాకారం చేస్తూ గోదారమ్మ ఆ ప్రాంతంలోకి అడుగుపెడుతోంది. పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలు అనకాపల్లి జిల్లా వరకు పరుగులు పెడుతున్నాయి. నాలుగు నదులను, తూర్పు కనుమల కొండలను దాటుకుని వస్తున్న ఈ జలధార, ఉత్తరాంధ్ర బీడు భూములను సస్యశ్యామలం చేసేందుకు సిద్ధమైంది. ఈ చారిత్రక ఘట్టానికి గుర్తుగా, ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు (సెప్టెంబరు 2) అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో గోదావరి జలాలకు 'జల హారతి' ఇచ్చి లాంఛనంగా విడుదల చేయనున్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఈ ఏడాదిలోనే అనకాపల్లికి నీళ్లు అందించి, కూటమి ప్రభుత్వం తన సంకల్పాన్ని నిలబెట్టుకుంది. మంగళవారం మధ్యాహ్నం 2:20 గంటలకు పాయకరావుపేటకు చేరుకోనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, కాలువపై నిర్మించిన రెగ్యులేటర్‌ను ప్రారంభించి నీటిని విడుదల చేస్తారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమంతో ఉత్తరాంధ్ర సాగునీటి చరిత్రలో ఒక నూతన అధ్యాయం ప్రారంభం కానుంది. కొండలు, నదులు దాటిన ఇంజనీరింగ్ అద్భుతం గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తరలించడం అనేది ఒక గొప్ప ఇంజనీరింగ్ అద్భుతం. ఈ ప్రయాణంలో పంపా, తాండవ, వరాహ, శారద వంటి నాలుగు నదులను, ఏలేరు కాలువను, తూర్పు కనుమలను దాటాల్సి వచ్చింది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.4,192 కోట్లు వెచ్చించి అధునాతన సాంకేతికతతో నిర్మాణాలు చేపట్టింది. కొన్నిచోట్ల నదుల ప్రవాహానికి ఎగువన అక్విడెక్టులు, మరికొన్ని చోట్ల ప్రవాహానికి దిగువన సైఫన్లు నిర్మించారు. ముఖ్యంగా ఏలేరు నది గర్భం కింద నుంచి గోదావరి నీటిని తరలించేందుకు సైఫన్‌ను, పంపా నదిపై 30 మీటర్ల లోతు పునాదులతో భారీ అక్విడెక్టును నిర్మించారు. 10,634 క్యూసెక్కుల నీటి ప్రవాహాన్ని తట్టుకునేలా తాండవ నదిపై 447 మీటర్ల పొడవున అక్విడెక్టు నిర్మాణం చేపట్టడం ఈ ప్రాజెక్టు సంక్లిష్టతకు నిదర్శనం.

# పెండింగ్ పీఆర్సీ డీఏ ఐఆర్లు వెంటనే ప్రకటించాలి



**కొత్తపల్లి - నంది పత్రిక:** రెవెన్యూ శాఖలో పనిచేసే ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న పీఆర్సీ, డీఏ, ఐఆర్లను వెంటనే ప్రభుత్వం ప్రకటించాలని తహసీల్దార్ ఉమారాణి, డిప్యూటీ తహసీల్దార్ అరుణలు అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏపీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిబ్బందితో కలసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన అన్నింటిని వెంటనే ఇవ్వాలన్నారు. పెండింగ్ అలవెన్సులు, సరెండర్ సెలవులు సత్వరమే చెల్లించాలని డిమాండ్ చేశారు. వీరితో పాటు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# కర్నూలు జిల్లా పరిధిలో గల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల ల వద్ద నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న నిషేధిత ఆహారాలపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలి

### ఎస్సీ సెల్ మాజీ జిల్లా చైర్మన్ ఎండ్లూరి లాజరస్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** పాఠశాల పరిసరాల్లో జంక్ ఫుడ్ ను తక్షణమే నిషేధించాలని, ఆవరణలో ఆరోగ్యకరమైన పోషకాహార క్యాంటీన్ల ను అందుబాటులోకి తేవాలని జిల్లా కాంగ్రెస్ మాజీ ఎస్సీ సెల్ చైర్మన్ ఎండ్లూరి లాజరస్ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. డిసిసి అధ్యక్షులు న్యాయవాది బోయ క్రాంతి నాయుడు సూచన మేరకు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన ఎండ్లూరి లాజరస్ మాట్లాడుతూ ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలో అనారోగ్య కరమైన ఆహారాన్ని విక్రయించకూడదు. కానీ క్షేత్ర స్థాయిలో ఈ నిబంధనలు అమలుకు నోచుకోవడం లేదు. బడి గేట్లకు అతి సమీపం లోనే అనధికార తోపుడు బండ్లు మోహరిస్తున్నాయి.

**ఆరోగ్య కరమైన ఆహారమే భవిష్యత్తుకు బాట** ఇళ్ల నుండి తల్లిదండ్రులు ఆరోగ్యకరమైన టిఫిన్ పంపిన, స్కూల్ బయట లభించే జంక్ ఫుడ్ క్వాలిటీ లేని ఫుడ్ పై మోజులో పడి వాటిని పక్కన పడేస్తున్నారు. ఫలితంగా చిన్నారుల ఆరోగ్యం నెమ్మదిగా క్షీణిస్తుంది. నిబంధనలు పక్కన పెట్టి పాఠశాలల గేట్ల వద్దనే వ్యాపారాలు సాగిస్తున్న అధికారులు పట్టించుకోవట్లేదు. అనారోగ్యం బారిన చిన్నారులు జంక్ ఫుడ్ లో మైదా, కృత్రిమ రంగులు, అధిక ఉప్పు, ప్రిజర్వేటివ్స్ ఎక్కువగా ఉంటాయి. రోడ్డు పక్కన అపరిశుభ్ర వాతావరణం లో తయారు చేసే ఆ ఆహారం వల్ల చిన్నారులు కడుపు నొప్పి , ఫుడ్ పాయిజనింగ్, విరేచనాలు బారిన పడుతున్నారు. వైద్యుల హెచ్చరికల ప్రకారం కూల్ డ్రింక్స్ , చిప్స్ వల్ల చిన్న వయసులోనే ఊబకాయం , దంతాల సమస్యలు రావడమే కాకుండా పోషకాహార లోపం తో చదువు పై ఏకాగ్రత తగ్గడం , ఎదుగుదల మందగించడం వంటి సమస్యలు ఉత్పన్న మవుతున్నాయి. పై విషయాలపై విచారణ జరిపించి విద్యా శాఖ, రెవెన్యూ శాఖ, ఆరోగ్య శాఖ మరియు గుర్తింపు పొందిన ప్రభుత్వేతర సంస్థల సభ్యులను కలిపి వారి ఆధ్వర్యం లో ఒక ప్రత్యేక టీం ను నియమించి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ నీ ఏర్పాటు చేయమని జిల్లా కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు రెడ్డిపోగు విజయ భాస్కర్, పెద్దింటి ఆశపోగు ప్రవీణ్ కుమార్ ,రాజేష్, నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 2 బేతంచెర్లలో జనసేన సందడి.



**బేతంచెర్ల సెప్టెంబర్ 1( నందిపత్రిక ).** 02-09-2026 బుధవారం జనసేన పార్టీ యువజన విభాగం ఏర్పాటు సందర్భంగా నిర్వహించే కార్య క్రమాలను విజయ వంతం చేద్దాం అని బేతంచెర్ల జనసేన పార్టీ కార్యాలయం ప్రకటన ద్వారా తెలిపారు. బుధవారం ఉదయం 8:30 గంటలకుబేతంచెర్ల నుండి జనసేన పార్టీ నాయకులు, వీరమహిళలు, కార్యకర్తలు మరియు మెగా అభిమానులు బయలుదేరి డోన్‌లో జరిగే బైక్ ర్యాలీలో పాల్గొంటారు. సాయంత్రం 5గంటలకు బేతంచెర్ల అనాథ ఆశ్రమంలో కేక్ కటింగ్ కార్యక్రమంనిర్వహిస్తారు. అనంతరం కొత్త బస్టాండ్ నుండి డీజే కార్యక్రమంతో ర్యాలీ నిర్వహిస్తూపాత బస్టాండ్ చేరుకుని కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించబడుతుంది. జనసేన కుటుంబంలోని ప్రతి నాయకుడు, వీరమహిళ, కార్యకర్త మరియు మెగా అభిమాని తప్పక పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనవిజయంగా నిలపాలని కోరుతున్నామని బేతంచెర్ల జనసేన పార్టీ కార్యాలయం వారు తెలిపారు.

# రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి' ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

**కర్నూల్ సిటీ నంది పత్రిక** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి' ఇంటింటి ప్రచార కార్యక్రమం కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గ పరిదిలో కొత్తపల్లి గ్రామంలో ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి, గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలు, చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు కూలంకషంగా వివరించారు. ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుంటూ, 'రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి' సమాచార కరపత్రాలను ప్రతి ఒక్కరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ"ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోంది. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. రాబోయే రోజుల్లో కూడా కోడుమూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తాం" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు జనసేన పార్టీ ఇంచార్జి అకేపోగు రాంబాబు ,కోడుమూరు మండల టీడీపీ కన్వీనర్ రామకృష్ణా రెడ్డి , స్థానిక టీడీపీ నాయకులు ,తెలుగుదేశం పార్టీ బూత్, యూనిట్ మరియు క్లస్టర్ ఇన్చార్జీలు, జనసేన-భాజపా శ్రేణులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ





## వైసిపి నాయకులు వారి పబ్లిసిటీ కోసమే రైతుల్ని వాడుకుంటున్నారు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 1 నంది పత్రిక** ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఒకటో తేదీ నెల వచ్చిందంటే 4 వేల రూపాయలు పెన్షన్ అర్హులైన వారందరికీ గడపగడపకు వచ్చి అందజేస్తున్నామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పేర్కొన్నారు మంగళవారం నాడు ఆళ్లగడ్డ పట్టణంలోని చలమయ్య వీధిలో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరికీ 1వ తేదీ వచ్చిందంటే పెన్షన్ వస్తుందనే భరోసా కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజలందరికీ అర్థమవుతుందని, అలాగే గవర్నమెంట్ ఎంప్లాయిస్ కి జీతాలు కూడా వస్తున్నాయని, గత ప్రభుత్వంలో లాగా ఎక్కడ కూడా ఎవరిని ఇబ్బంది పెట్టలేదని, ఇచ్చిన మాట ప్రకారం 4 వేల రూపాయలు పెన్షన్ చేసి, గెలిచిన మొదటి నెల నుండే పంపిణీ చేయడం జరుగుతుందని వైసీపీ నాయకులు రైతుల కోసం ధర్నాలు చేస్తున్నామంటూ, కండువాలు కప్పుకొని బయటకు వచ్చి ధర్నాలకు దిగుతున్నారు, వీరు కేవలం పబ్లిసిటీ కోసమే ఈరోజు బయటకు వచ్చి మాట్లాడుతున్నారు, గత వైసీపీ ప్రభుత్వంలో ఇదే శిల్పా వెంచర్ ఆళ్లగడ్డలో నంద్యాలలో కడప అనంతపురంలో వేసి, ఎంతమంది రైతులను ఇబ్బంది పెట్టారు. అప్పుడెందుకు మీకు రైతులు గుర్తుకు రాలేదు, ఆరోజు వైసీపీ నాయకులు కమిషన్ల కోసం కక్కుర్తి పడి, మాట్లాడకుండా ఎందుకు ఉన్నారు అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రశ్నించడం జరిగింది.శ్రీశైలం వెళ్లి డ్యామ్ చుట్టూ ముడత అంటున్నారు వైసీపీ నాయకులు, అక్కడ ఎవరికైనా ఏమైనా జరిగితే ఎవరికి బాధ్యత అని ప్రశ్నించారు, మీరు నీళ్లు కావాలిఅంటే సంబంధిత మంత్రుల ఇల్లు ముట్టడి చేయండి, మా ఎమ్మెల్యే ల ఇళ్ళు ముట్టడి చేయండి,

అంతే కానీ, అనవసరంగా రైతులందరినీ తీసుకొని శ్రీశైలం వెళ్తే ఏమి వస్తుందని ప్రశ్నించారు. రైతులందరికీ మేము ఒకటే చెబుతున్నాము, వైసీపీ నాయకులు కేవలం వారి పబ్లిసిటీ కోసమే మిమ్మల్ని వాడుకుంటున్నారని, రైతులందరూ అర్థం చేసుకోవాలి అని, మన నంద్యాల జిల్లా రైతులందరికీ కోసం నేను కచ్చితంగా పోరాడుతానని, గతంలో కూడా నీళ్ళు రావు అన్నారు. కానీ ఏప్రిల్ లాస్ట్ వరకు నీరు విడుదల చేపించడం జరిగిందని అలాగే శిల్పా రవి మళ్ళీ రైతులందరినీ తీసుకొని ధర్నాలో దిగితే శిల్పా వెంచర్ ద్వారా నష్టపోయిన వారందరిని తీసుకొని మీ ఇంటి ముందర ధర్నాకు కూర్చోబెడతానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి ఏఈ శివకుమార్ రెడ్డి సచివాలయ సిబ్బంది టిడిపి నాయకులు నరసయ్య , బీరువాల భాస్కర్, భూమా అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఛలో ఢిల్లీ కార్యక్రమం--సిపిఐ మార్పు రావాలి... మార్పు కావాలి.




**బేతంచెర్ల సెప్టెంబర్ 1 ( నందిపత్రిక ).** సిపిఐ రాష్ట్ర సమితి, సిపిఐ నంద్యాల జిల్లా సమితి పిలుపు ఛలో ఢిల్లీ కార్యక్రమం లో భాగంగా, సిపిఐ బేతంచెర్ల మండల సమితి కార్యదర్శి ఎన్నా భార్గవ్ ఆధ్వర్యంలో బేతంచెర్ల నుండి సిపిఐ బేతంచెర్ల మండల సమితి భాద్యులు మరియు సిపిఐ జిల్లా నాయకులు రైలు ప్రయాణం చేసి, ఉదయం ఢిల్లీలోని రామ్ లీలా మైదానం చేరుకున్నారని బేతంచెర్ల సిపిఐ మండల భాధ్యులు ఎన్నా ఉదయ్ ప్రకటన ద్వారా తెలియ జేశారు.

# పెన్షన్లు పంపిణి చేసిన ఎంపిడిఓ నూర్జహాన్ బేగం



**ఆళ్లగడ్డ ప్రతినిధి, సెప్టెంబర్ 1 నంది పత్రిక** రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా ఒకటవ తేదీన అందిస్తున్న ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ పంపిణి కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆళ్లగడ్డ ఎంపిడిఓ నూర్జహాన్ మండల పరిధిలోని కోట కందుకూరులో పెన్షన్స్ పంపిణీ చేశారు. అనంతరం ఏపీ మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. అలాగే ఆల్ట్రా ఐడెంటిసిటీ ప్లాంటేషన్ కూడా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఇంచార్జి ఏ ఈ నాయక్, గ్రామ పంచాయతీ సిబ్బంది, స్కూల్ ప్రిన్సిపాల్ రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియా





**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 1 నంది పత్రిక** ఆళ్లగడ్డ తాలూకాకు సంబందించిన 46 మంది బాధిత కుటుంబాలకు, 46,34, 226 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మంగళవారం బాధితులకు అందజేయడం జరిగింది. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు మరియు ,సీఎం నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన ఏవో రంగా నేతాజీ



**చాగలమర్రి సెప్టెంబర్ 1 నంది పత్రిక** మండల పరిధిలోని ముత్యాలపాడు గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహా ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ దుకాణాన్ని మంగళవారం మండల వ్యవసాయ శాఖ అధికారి రంగా నేతాజీ తనిఖీ చేశారు. ఎరువులు మందులను విక్రయించే బిల్లులను, స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. సరి అయిన పత్రాలు లేని 5 లక్షలు విలువచేసే ఎరువులు, పురుగు మందులు అమ్మకాలను నిలుపుదల చేశారు. డీలర్లు నిల్వ ఉంచిన స్టాకు వివరాలను, వాటి ధరలను బోర్డు నందు కనపరచాలని తెలియజేశారు. రైతులకు సరైన బిల్లులు ఇవ్వకపోతే లైసెన్సులను రద్దు చేస్తామన్నారు. ఎరువుల నాణ్యత ప్రమాణాలను నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపించడం జరిగిందని ఏవో తెలిపారు.

# రెవెన్యూ సేవల్లో వేగం పెంచాలి..!



## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో నాణ్యత తప్పనిసరి

**కడప, బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 1 నంది పత్రిక** ప్రజలకు అందించే రెవెన్యూ సేవల్లో జాప్యానికి తావులేకుండా నిర్ణీత గడువులోగా సేవలను అందించాలని.. పెండింగ్‌లో ఉన్న అర్జీలు, రెవెన్యూ సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలనతో నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన రెవెన్యూ అధికారుల సమావేశంలో జిల్లాలో రెవెన్యూ, ప్రజా సేవలకు సంబంధించిన 12 ప్రధాన ప్రమాణాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా పురోగతి, పెండింగ్ అంశాలు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్‌తో పాటు జేసీ డా. నిధీమీనా, సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన, డీఆర్వో మల్లికార్జునుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ, పునఃసర్వే, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, భూముల బదలాయింపులు, 22–ఏ కేసులు, చుక్కల భూములు, భూసేకరణ, ప్రభుత్వ భూముల కేటాయింపు, ఐవీఆర్ఎస్, జెడ్పెచ్‌డీసీ భూములు, రెవెన్యూ రికార్డుల ఆన్‌లైన్ ప్రక్రియ, భూముల డిజిటలీకరణ తదితర అంశాలపై మండలాల వారీగా సమీక్షించారు. ప్రతి నెలా నిర్వహించే రెవెన్యూ అధికారుల సమీక్షలో పెండింగ్ అంశాలపై స్పష్టమైన పురోగతి సాధించేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.జిల్లాలో పునఃసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పునఃసర్వేకు అనుకూలమైన 710 గ్రామాల్లో వివిధ దశల్లో కొనసాగుతున్న పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.ప్రజా ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించడంతో పాటు, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి సంతృప్తికరమైన పరిష్కారం అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పరిష్కరించిన అర్జీలపై ముందస్తు, అనంతర పరిశీలనలు నిర్వహించాలని, ఐవీఆర్ఎస్‌లో వస్తున్న ప్రతికూల స్పందనలకు కారణాలను గుర్తించి సరిదిద్దాలని ఆదేశించారు. 22–ఏ జాబితాలో తప్పుగా నమోదైన భూములను నిబంధనల మేరకు పరిశీలించి అవసరమైన సవరణలు చేపట్టాలని సూచించారు. అర్హులైన ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జెడ్‌హెచ్‌డీసీ భూములకు సంబంధించిన ప్రతిపాదనలను పూర్తిస్థాయిలో పరిశీలించి, కుల ధ్రువపత్రాలు, కుటుంబ సభ్యుల సమ్మతి తదితర పత్రాల్లో లోపాలను వెంటనే సరిచేసి పంపాలని సూచించారు. భూసేకరణ, ప్రభుత్వ భూముల కేటాయింపులకు సంబంధించిన పెండింగ్ ప్రతిపాదనలను వేగంగా పరిష్కరించి, అవసరమైన నివేదికలను ఉన్నతాధికారులకు సకాలంలో పంపాలని కలెక్టర్ ఆదేశించారు.పట్టాదారు పాస్‌పుస్తకాల ప్రక్రియలో అర్హులైన వారికి త్వరితగతిన పాస్‌పుస్తకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్పులు, సవరణలు, వారసత్వ మార్పులు, ఉపవిభజనలు, డిజిటల్ సంతకాల ప్రక్రియల్లోని పెండింగ్ అంశాలను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.అన్ని రెవెన్యూ సేవల్లో క్షేత్రస్థాయి పర్యవేక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజలకు సేవలు నిర్ణీత సమయంలో అందేలా సిబ్బందిని సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. తదుపరి నెలవారీ సమీక్ష నాటికి ప్రతి మండలంలో స్పష్టమైన పురోగతి కనిపించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లాలోని అన్ని రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొని తమ పరిధిలోని రెవెన్యూ సేవల పురోగతి, పెండింగ్ అంశాల వివరాలను కలెక్టర్‌కు సమర్పించారు.




## ఇంట్రమూరల్స్ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు దేశం శివ నాగిరెడ్డి

**నంది పత్రిక గడివేముల** గడివేముల మండల కేంద్రమైన జెడ్.పి.హెచ్.ఎస్.పాఠశాలలో నిర్వహించినటువని ఇంట్రమూరల్స్ 2026–2027 కార్యక్రమాన్ని లిగౌరవ గడివేముల మండల దేశం సత్యనారాయణ రెడ్డి గారి తనయుడు దేశం శివనాగిరెడ్డి లి ప్రోత్సాహంతో జరిగిన ఆట పోటీలలో గెలుపొందిన విద్యార్థిని ,విద్యార్థులకు మెడల్స్ అందించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో దేశం శివ నాగి రెడ్డిలి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఆటలలో కూడా ఎంతో ఉత్సాహంగా పాల్గొని పాఠశాల మరియు గడివేముల మండల కీర్తిని నలుమూలలా చాటి చూపించేలా ఆటపాటల్లో పాల్గొని మంచి విజయాలను అందించాలని కోరుతూ , ఇందుకు సంబంధించి ఎటువంటి సహాయం కావాలన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులకి లేదా మా దృష్టికి తీసుకొచ్చినా అన్ని విధాలుగా సహకారం ఉంటుంది అని విద్యార్థులకు బరోసా ఇవ్వడం జరిగింది... ఈ కార్యక్రమంలో గడివేముల మండల పి.ఏ.సి.ఎస్ ఛైర్మెన్.దేశం సత్యనారాయణ రెడ్డి.యువ నాయకులు దేశం శివనాగిరెడ్డి. మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి. టీడీపీ సీనియర్ నాయకులు దుబ్బ శ్రీనివాసరెడ్డి.టీడీపీ సీనియర్ నాయకులు దేశం సంజీవరెడ్డి. నాయకులు తిరుపతి రెడ్డి మరియు మండల నాయకులు ,కార్యకర్తలు లిషఫీ,అన్వర్ భాష,మహేష్ , మౌలాలి, వడ్డే వినోద్, పులిమద్ది వలి,వడ్డే కిట్టు,చాకలి శివ,అక్బర్ భాష, సాత్రి శరత్ చంద్ర , రజక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు......




# ఘనంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం:కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరంలోని 25 వార్డ్ లోని బిర్లగడ్డ ఏరియా లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై పింఛన్ లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని పేర్కొన్నారు. అనంతరం పింఛన్ లబ్ధిదారులతో కృష్ణమ్మ ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పేదల కష్టాలను తెలుసుకుని, వారికి అండగా ఉండేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి పూల నాగరాజు యాదవ్, రాజశేఖర్ యాదవ్ మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేసిన టిడిపి నాయకుడు జెట్టి కుమార్



**చాగలమర్రి సెప్టెంబర్ 1 నంది పత్రిక** మండల కేంద్రమైన చాగలమర్రిలోని 11వ వార్డులో మంగళవారం గ్రామపంచాయతీ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ 11వ వార్డు ఇంచార్జ యువ నాయకుడు జెట్టి కుమార్ ఆధ్వర్యంలో పింఛన్ లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. పింఛన్ లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి 1వ తేదీ ప్రతి నెల సామాజిక పింఛన్లు అధిక మొత్తంలో పంపిణీ చేసిన ఘనత టిడిపి ప్రభుత్వమేనని కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# లయ తప్పిన హిమాలయం తో నేపాల్‌లో విపత్తు?

**-మరోసారి పేలేందుకు సిద్ధంగా నీటి బాంబు గాసు బన్ సిరి?**
**-విద్యుత్ కోసం ముప్పును ఎవరు భరిస్తున్నారు?**
**-హిమాలయ ప్రాంతంలో హిమానీనదంకూలిపోడం?**
**-వరదలు సహజమే!విపత్తు సహజమైనది కాదు?**
**-వరదలు అభివృద్ధి,విపత్తు లను ఎదుర్కొనే సన్నద్ధత?**
**-అసోం ముందు నిలిచే అసౌకర్యకరమైన ప్రశ్న?**
**-హిమాలయాలు ఉమ్మడి పర్యావరణ వారసత్వం?**
**-అభివృద్ధికి సంబంధించిన రాజకీయ, ఆర్థిక కోణం?**
**-ప్రజలను ప్రమాదాలకు గురిచేస్తే బాధ్యత ఎవరిది?**



నేపాల్‌లో సంభవించిన విపత్తు, ఎగువ అసోంలో ఎన్నడూ లేనంత స్థాయిలో వచ్చిన వరదలు అభివృద్ధి, పర్యావరణ పరిమితులు, విపత్తులను ఎదుర్కొనే సన్నద్ధత మధ్య ఉన్న ప్రమాదకరమైన అంతరాన్ని స్పష్టంగా బయటపెడుతున్నాయి.

## -హిమాలయ ప్రాంతంలో హిమానీనదంకూలిపోడం?

ఆగస్టు 26న హిమాలయ ప్రాంతంలో హిమానీనదం కూలిపోవడం, భారీ ఆకస్మిక వరదల కారణంగా నేపాల్‌ను కుదిపేసిన ఈ ఘోర విపత్తును కేవలం ఓ సుదూర పర్వత దేశం లో జరిగిన మరో విషాద ఘటనగా చూడకూడదు. ఇది మొత్తం హిమాలయ పర్వతశ్రేణికి, ముఖ్యంగా అసోం, బ్రహ్మపుత్ర లోయకు వచ్చిన హెచ్చరికగా పరిగణించాలి. నేపాల్, దానికి ఆనుకుని ఉన్న టిబెట్ ప్రాంతాల్లో రాళ్లు, మంచు, బురద, నీటితో కూడిన వరద ప్రవాహాలు జనావాసాలు, మౌలిక వసతులను ముంచెత్తడంతో కనీసం 800 మంది మరణించినట్లు, దాదాపు 1,000 మంది ఆచూకీ లేకుండా పోయినట్లు సమాచారం. హిమపాతం కారణంగా ఏర్పడిన బురద ప్రవాహం, హిమానీనదాల్లో అస్థిరత ఈ విపత్తుకు కారణాలుగా భావిస్తున్నారు. దీనికి తోడు వాతావరణ మార్పులు హిమాలయ పర్యావరణాన్ని మరింత బలహీనంగా మార్చుతున్నాయి. ఈ హెచ్చరికను ఈ ఏడాది ఎగువ అసోంను ముంచెత్తిన అసాధారణ వరదలతో కలిపి చూసినప్పుడు పరిస్థితి మరింత తీవ్రంగా కనిపిస్తుంది. తరతరాలుగా అసోం వరదలను ఎదుర్కొంటూనే ఉంది. బ్రహ్మపుత్ర, దాని ఉపనదుల సహజ ప్రవాహ చక్రంలో వరదలు ఒక భాగమే. అయితే 2026 జులై–, ఆగస్టులో ఎగువ అసోంను ముంచెత్తిన విపత్తు మాత్రం భిన్నమైనది. శివసాగర్, చరైడియో, జోర్హాట్, చుట్టుపక్కల ప్రాంతాలు దశాబ్దాలుగా ఇంతటి తీవ్రతతో వరదలను చూడని ప్రాంతాలు ఒక్కసారిగా నీట మునిగాయి.

## -వరదలు సహజమే! విపత్తు సహజమైనది కాదు?

వరదలు సహజమే. కానీ విపత్తు ఎప్పుడూ సహజమైనది కాదు. హిమానీనదాలు క్రమంగా కరిగిపోతున్న కొద్దీ హిమ సరస్సుల పరిమాణం పెరగవచ్చు. వాటిని అడ్డుకునే మొరైన్ కట్టలు అస్థిరంగా మారే అవకాశం ఉంటుంది. కొండచరియలు విరిగిపడటం, మంచుచరియలు విరుచుకుపడటంవల్ల భారీ పరిమాణంలో నీరు ఒక్కసారిగా కిందికి దూసుకురావచ్చు. జిఎల్‌ఒఎఫ్‌లు (గ్లేషియల్ లేక్ ఔట్‌బర్ట్ ఫ్లడ్స్) అంటే హిమసరస్సుల కట్టలు తెగిపోవడం వల్ల సంభవించే ఆకస్మిక వరదలు. ఇవి అత్యంత వేగంగా దిగువ ప్రాంతాలకు చేరుకుని జనావాసాలు, మౌలిక వసతులను ధ్వంసం చేయగలవు. దిగువ ప్రాంతాల్లో చేపట్టే ప్రణాళికల్లో ఇలాంటి ప్రమాదాలను కూడా తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఇంటిగ్రేటెడ్ మౌంటెన్ డెవలప్‌మెంట్ ప్రత్యేకంగా హెచ్చరిస్తోంది. ఈ హెచ్చరిక మానవ జీవితాలపై ఎలాంటి ప్రభావం చూపగలదో నేపాల్ తాజాగా ప్రత్యక్షంగా చూపించింది.

## -మరోసారి పేలేందుకు సిద్ధం గా ఉన్న నీటి బాంబు?గాసు బన్‌సిరి?

హిమాలయాలు, హిమాలయాల దిగువ ప్రాంతాల్లో జలవిద్యుత్ ప్రాజెక్టుల విస్తరణ. అరుణాచల్‌ప్రదేశ్‌కు అపారమైన జలవిద్యుత్ సామర్థ్యం ఉంది. ఈ సామర్థ్యాన్ని వినియోగించాలన్న వాదన అర్థం చేసుకోదగినదే! భారత్‌కు విద్యుత్, పునరుత్పాదక ఇంధనం, వ్యూహాత్మక మౌలిక వసతులు అవసరం. అయితే పునరుత్పాదక ఇంధనమంటే ప్రమాదాలు ఉండవని కాదు. 2025లో అసోం కార్యకర్తలు సుబన్‌సిరి ప్రాజెక్టును మరోసారి పేలేందుకు సిద్ధంగా ఉన్న నీటి బాంబు గా అభివర్ణిస్తూ, ప్రాజెక్టు ముందుకు సాగించే ముందు భద్రతకు సంబంధించిన సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇది ప్రజల్లో నెలకొన్న తీవ్ర భయాందోళనలకు అద్దంపడుతోంది. మరోవైపు కొత్త ప్రాజెక్టులు మాత్రం ముందుకు సాగుతున్నాయి. ఒకే నదీ పరీవాహక ప్రాంతంలో పది, ఇరవై, ముప్పై ప్రాజెక్టులు నిర్మిస్తే మొత్తం పరీవాహక ప్రాంతాన్నీ ఇంజినీరింగ్ చేసిన తర్వాత ఆ నదికి ఏమవుతుంది? అన్న ప్రశ్న తలెత్తుతుంది. అసోం ఎన్నో ఏళ్లుగా ఇదే ప్రశ్నను లేవనెత్తుతోంది. దీనికి శాస్త్రీయ సమాధానం లభించాల్సిన అవసరం ఉంది. విద్యుత్‌ను ఎవరు పొందుతున్నారు? ఆ విద్యుత్ కోసం ముప్పును ఎవరు భరిస్తున్నారు?

## -అభివృద్ధికి సంబంధించిన రాజకీయ, ఆర్థిక కోణం?

హిమాలయ ప్రాంత అభివృద్ధికి సంబంధించిన రాజకీయ, ఆర్థిక కోణం కూడా మరో అసౌకర్యకరమైన అంశాన్ని ముందుకుతెస్తోంది. భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులు కాంట్రాక్టులు, నిర్మాణ కార్యకలాపాలు, కన్సల్టెన్సీ ఫీజులు, భూలావాదేవీలు, రాజకీయ ప్రాధాన్యం, వాణిజ్య అవకాశాలను సృష్టిస్తాయి. అయితే వీటి ఆర్థిక ప్రయోజనాలు ప్రభుత్వాలు, కంపెనీలు, కాంట్రాక్టర్ల వంటి వర్గాల మధ్య కేంద్రీకృతమయ్యే అవకాశం ఉండగా పర్యావరణపరమైన నష్టాలు మాత్రం దిగువ ప్రాంతాల్లో నివసించే కోట్లాది ప్రజలపై పడతాయి. ఈ అసమతౌల్యాన్ని విస్మరించలేం. అయితే నిర్దిష్ట విపత్తు వల్ల ఏదైనా రాజకీయ నాయకుడు లేదా కంపెనీ వ్యక్తిగతంగా లాభపడిందని ప్రాజెక్టుకు సంబంధించిన ఆధారాలు లేకుండా ఆరోపించడం బాధ్యతారాహిత్యమే. కానీ హిమాలయ మౌలిక వసతుల అభివృద్ధి చుట్టూ ఉన్న రాజకీయ, వాణిజ్య ప్రోత్సాహకాలు దిగువ ప్రాంతాల ప్రజలను రక్షించాలన్న ప్రోత్సాహకాల కంటే బలంగా ఉన్నాయా? అని ప్రశ్నించడం మాత్రం పూర్తిగా సమంజసం. ఒక ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో వేల కోట్ల రూపాయల ఆర్థిక విలువను సృష్టించి దిగువ ప్రాంతాల్లోని లక్షలాది మంది ప్రజలను ప్రమాదాలకు గురిచేస్తే ఆ బాధ్యత ఎవరిది? అన్నది కీలకమైన ప్రశ్న.

పర్యావరణ అనుమతి తీసుకున్న తర్వాతే ప్రాజెక్టుకు ఆమోదం లభించింది అనే సమాధానాన్ని అసోం ప్రజలు అంగీకరించాల్సిందేనని చెప్పలేం. ఎందు కంటే పర్యావరణ అనుమతి అనేది నిరంతర పర్యావరణ పర్యవేక్షణకు ప్రత్యామ్నాయం కాదు.

ఇదే సూత్రం భూటాన్‌కూ వర్తిస్తుంది. భూటాన్ భారత్‌కు స్నేహపూర్వక పొరుగు దేశం. మన దేశానికి ముఖ్యమైన భాగస్వామి కూడా. ఆ దేశ జలవిద్యుత్ రంగం భారత్‌తో సన్నిహితంగా అనుసంధానమై ఉంది. అయితే స్నేహబంధం జలప్రవాహాల వల్ల తలెత్తే ప్రమాదాలను తొలగించలేదు. భూటాన్ నుంచి దిగువకు ప్రవహించే నదులు నేరుగా దిగువ అసోంపై ప్రభావం చూపుతాయి. ఎగువ ప్రాంతాలనుంచి నీటిని విడుదల చేసిన తర్వాత నీటిమట్టాలు వేగంగా పెరిగితే దిగువ ప్రాంతాల్లో ఎంత త్వరగా ఆందోళన తలెత్తుతుందో ఇటీవలి పరిణామాలు చూపించాయి. 2026 ఆగస్టులో బొంగైగావ్, చిరాంగ్ జిల్లాల అధికారులు అప్రమత్తత హెచ్చరికలు జారీ చేశారు. మరి ఏం మారాలి?

హిమాలయాలను అంతులేని నిర్మాణ ప్రాంతంగా చూడటం ఆపాలి. కొత్త రహదారులు, సొరంగాలు, గనులు, ఆనకట్టలు, పట్టణాలు, విద్యుత్ ప్రసార మార్గాలకు అనుమతులు ఇచ్చే ముందు ఆ ప్రాంతం ఎంతవరకు నిర్మాణాలను తట్టుకోగలదో కచ్చితంగా అంచనా వేయాలి. రెండోది: ఒక్కో ప్రాజెక్టుకు విడివిడిగా అనుమతులు ఇవ్వడం కాకుండా సమష్టి ప్రభావాన్ని అంచనా వేయాలి. ఒక్క ఆనకట్ట వల్ల కలిగే ప్రభావం పరిమితంగానే కనిపించవచ్చు. కానీ అదే నదీ పరీవాహక ప్రాంతంలో డజన్ల కొద్దీ ఆనకట్టలు, రహదారులు, సొరంగాలు, విద్యుత్ ప్రసార మార్గాలు, గనులు, నివాస ప్రాంతాలు ఏర్పడితే వాటి సమష్టి ప్రభావం పూర్తిగా భిన్నంగా ఉండవచ్చు. అందువల్ల నదీ పరీవాహక ప్రాంతం మొత్తాన్ని పరిగణనలోకి తీసుకుని పర్యావరణ ప్రభావ అంచనాను తప్పనిసరి చేయాలి.

అసోంకు నిజమైన ఎగువ– దిగువ ప్రాంతాల ముందస్తు హెచ్చరిక వ్యవస్థ ఉండాలి. వర్షపాతం కొలిచే కేంద్రాలు, ఉపగ్రహ పరిశీలనలు, వాతావరణ రాడార్లు, నదీ ప్రవాహాన్ని కొలిచే గేజ్‌లు, ఆనకట్టల జలాశయాల సమాచారం, కొండచరియల కదలికలను గుర్తించే సెన్సర్లు, హిమ సరస్సుల ఆకస్మిక వరదల (జిఎల్‌ఒఎఫ్) పర్యవేక్షణ వ్యవస్థలు ఇవన్నీ ఒకే నిజసమయ వేదికకు అనుసంధానం కావాలి.

చిత్తడి నేలలు, బీల్స్ (సరస్సులను పోలిన సహజ నీటి మడుగులు), వరద మైదానాల్లోని అడవులు, పాత నదీ పాయలు ఇవి అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న పనికిరాని భూములు కావు. అసోంకు సహజంగా లభించిన వరద నియంత్రణ మౌలిక వసతులు అవే. కరకట్టలతో నదులను ఎల్లప్పుడూ బంధించేందుకు ప్రయత్నించడం కాకుండా.. సాధ్యమైనచోట్ల సహజంగా వరద నీటిని నిల్వ చేసుకునే ప్రాంతాలను పునరుద్ధరించాలి.

నదీ పరీవాహక ప్రాంతాల్లో ఇసుక తవ్వకాలు, అడవుల నరికివేతను విపత్తు ముప్పు కోణంలో చూడాలి. నదీ గర్భాల్లో ఇసుక, రాళ్ల తవ్వకాలు, కొండలను విచ్చలవిడిగా తొలగించడం వంటి చర్యలను కేవలం పర్యావరణ ఉల్లంఘనలుగా మాత్రమే పరిగణించకూడదు. ఇవి నదుల స్వరూపాన్ని మార్చగలవు, నదుల్లో పేరుకుపోయే మట్టి, ఇసుక పరిమాణాన్ని పెంచగలవు. ఫలితంగా తీవ్ర వరద ప్రవాహాలను తట్టుకునే నదుల సామర్థ్యం తగ్గిపోతుంది.

ఆనకట్టల భద్రతలో పారదర్శకత ఉండాలి. హిమాలయ ప్రాంతంలోని ప్రతి ప్రధాన ఆనకట్టకు సంబంధించి ప్రజలకు అందుబాటులో ఉండేలా అన్ని వివరాలను వెల్లడించాలి.

## -హిమాలయాలు ఉమ్మడి పర్యావరణ వారసత్వం?

హిమాలయాలను ఉమ్మడి పర్యావరణ వారసత్వంగా కాపాడాలి. హిమాలయాలు కేవలం ఖనిజాలు, విద్యుత్, పర్యాటకం, వ్యూహాత్మక రహదారులకు మూలం మాత్రమే కాదు. అవి ఆసియాకు నీటి గోపురం. హిందూకుష్ –హిమాలయ ప్రాంతం నుంచి ఉద్భవించే జల వ్యవస్థలపై దాదాపు 200 కోట్ల మంది ఏదో ఒక రూపంలో ఆధారపడి ఉన్నారు. అందువల్ల అభివృద్ధి పేరుతో పర్వతాల పర్యావరణ స్థిరత్వాన్ని దెబ్బతీయడం దూరదృష్టి లేని చర్య అవుతుంది. హిమాలయాల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి.

అనేక ప్రాంతాల్లో పర్వతాలు అస్థిరంగా మారుతున్నాయి. తీవ్ర వర్షపాతం.. అడవుల నరికివేత, కొండచరియలు విరిగిపడటం, నదుల్లో మట్టి పేరుకుపోవడం, మౌలిక వసతుల నిర్మాణంతో కలిసి ప్రమాదాన్ని మరింత పెంచుతోంది. ప్రమాదకర ప్రాంతాల్లో జనావాసాలు, మౌలిక వసతులు విస్తరిస్తున్నాయి. అదే సమయంలో నదులను నియంత్రిస్తూ, వాటి సహజ ప్రవాహాన్ని విభజిస్తూ నిర్మాణాలు చేపడుతున్నారు. అందువల్ల మన ముందున్న ఎంపిక అభివృద్ధి వర్సెస్ పర్యావరణం కాదు. తెలివైన అభివృద్ధి, బాధ్యతారహిత అభివృద్ధి మధ్యే ఉంది. రాజకీయ ప్రయోజనాలు, వాణిజ్య ఒత్తిళ్లు కాకుండా శాస్త్రీయ ఆధారాలే ఎక్కడ, ఎలా నిర్మాణాలు చేపట్టాలో నిర్ణయించాలి. నీరు ఇంటి గడపను తాకేలోపే విపత్తులను ఎదుర్కొనే సన్నద్ధత మొదలవ్వాలి.

ఎందుకంటే హిమాలయాలు తదుపరి హెచ్చరిక పంపే సమయానికి ఆ పాఠాన్ని నేర్చుకునేందుకు మనకు మళ్లీ తగినంత సమయం ఉండకపోవచ్చు.

## పిజిఆర్ఎస్ అర్జీదారులను పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిప్పకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలి

**ప్రతి అధికారి అర్జీదారుని ఇంటికి వెళ్లి సమస్యను గురించి సవివరంగా తెలుసుకోవాలి**

**అధికారులతో జిల్లా కలెక్టర్ జూమ్ వీడియో కాన్ఫరెన్స్**



**ఏలూరు, బ్యూరో చీఫ్ సెప్టెంబర్, 1: నంది పత్రిక** పిజిఆర్ఎస్ అర్జీదారులను పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిప్పకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం, ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=), కౌశలం, తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో మంగళవారం కలెక్టరేట్ నుండి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి అధికారి అర్జీదారుని ఇంటికి వెళ్లి సమస్యను గురించి సవివరంగా తెలుసుకోవాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. పిజిఆర్ఎస్ లో ప్రజల నుండి దరఖాస్తులపై సంబంధిత శాఖల అధికారులు అర్జీదారుల వద్దకు వెళ్లి అర్జీ అందినట్టు రసీదు అందించి, సక్రమ విచారణ చేయాలన్నారు. అర్జీదారుడిని కలిసినట్టు ఫోటో ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలన్నారు. కానీ కొందరు అధికారులు అర్జీదారులను కలవకుండా తమవద్దకు పిలిపించుకుంటున్నారని, అర్జీలను సక్రమంగా విచారణ చేయకుండా పరిష్కారం చూపుతున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని, అటువంటి అధికారులకు షోకాజ్ నోటీసులు జారీచేసి, శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. పిజిఆర్ఎస్ అర్జీలు సానుకూల పరిష్కారం అయిన లబ్ధిదారులతో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ లో అర్జీల పరిష్కారం పై సానుకూల అభిప్రాయం తెలియజేసేలా అర్జిదారులకు అవగాహన కలిగించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయంనకు ప్రజలు అందించిన పిజిఆర్ఎస్ అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలన్నారు. కౌశలం కాయక్రమంలో జిల్లాలోని 2303 మంది యువతకు శిక్షణ అందించి ఉద్యోగాలు అవకాశాలు మెరుగుపడేలా చర్యలు తీసుకున్నామని, శిక్షణ పొందిన ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ, నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న, డిఆర్ఓ ఎం శ్రీదేవి, ఎస్డిసి దేవకీదేవి, ఆర్డీఓ లు లక్ష్మిప్రసన్న, రమణ, స్వర్ణ గ్రామ/వార్డ్ సచివాలయాలు ప్రత్యేక అధికారి నాయుడు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, బిఎల్ఓ లు, వివిధ శాఖల అధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

## జిల్లాలో 2,53,845 మంది ఫించన్లు దారులకు 111.60 కోట్ల రూపాయిలు పంపిణీ.

**పింఛన్లను సద్వినియోగం చేసుకుని నిరుపేదలు జీవన ప్రమాణాలు మరింత మెరుగుపరచుకోవాలి.**

**పేదలు సేవలో ఎన్టీఆర్ బరోసా సామాజిక పింఛన్లను స్థానిక ఆదివారపుపేట, రజకులపేట స్వర్ణవార్డు సచివాలయం వద్ద లబ్ధిదారులకు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నగదును పంపిణీ చేశారు ...**



**ఏలూరు, బ్యూరో చీఫ్ సెప్టెంబరు 01 నంది పత్రిక:** స్థానిక ఆదివారపుపేట లైను, రజకులపేట స్వర్ణవార్డు సచివాలయం వద్ద పేదలు సేవలో ఎన్టీఆర్ బరోసా సామాజిక పింఛన్లను మంగళవారం ఇంటింటికి వెళ్ళి ఆప్యాయంగా పలకరిస్తూ, కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకుని పింఛన్లు నగదును స్వయంగా లబ్ధిదారులకు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అందజేశారు. లబ్ధిదారులతో మమేకమై వారి ఆరోగ్యపరిస్థితులు, జీవనవిధానం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ యన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు సొమ్మును పొదుపుగా వాడుకుని రేపటికోసం కొంత పొదుపు చేసుకోవాలని అన్నారు. మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం ప్రతిరోజూ కొంతసేపు వ్యాయామం, నడక వంటి అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు. జిల్లాలో ఈ నెలలో 2,53,845 మంది ఫించన్లు దారులకు 111.60 కోట్ల రూపాయిలు పంపిణీ చెయ్యడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఫించన్లు పంపిణీ 1వ తేదీన నూరుశాతం పంపిణీ చేయుటకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అనివార్య కారణాలు చేత 01 వ తేదీన తీసుకోని వారికి 02వ తేదీన పంపిణీ చెయ్యడం జరుగుతుందని స్పష్టం చేశారు. జిల్లాలో 4932 మంది స్వర్ణగ్రామ, స్వర్ణగ్రామ సచివాలయ మరియు ఇతర ప్రభుత్వ సిబ్బందితో పింఛన్లు సొమ్మును ఇంటింటికి వెళ్ళి పంపిణీకి చేస్తున్నారని అన్నారు. జిల్లాలో ఫించన్లు పంపిణీ ఈ రోజు నూరుశాతం పంపిణీకి అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.లక్ష్మిప్రసన్న, డిఆర్డిఏ పిడి టి.వి.విజయలక్ష్మి, నగర పాలక సంస్థ అదనపు కమీషనరు డి.శ్రీనివాస రావు, తహాశీల్దారు యస్.వి. రవీంద్రనాథ్, ఏవో మహాలక్ష్మి, నగరపాలక సంస్థ, రెవిన్యూ, స్వర్ణవార్డు ఉద్యోగులు, స్థానిక నాయకులు, లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉక్రెయిన్‌లో విషాద ఘటన: రష్యా దాడుల్లో భారతీయ పౌరుడి మృతి

ఉక్రెయిన్‌లో విషాద ఘటన చోటుచేసుకుంది. రష్యా చేపట్టిన భీకర దాడుల్లో ఒక భారతీయ పౌరుడు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్వయంగా ధ్రువీకరించారు. గత ఐదు రోజులుగా రష్యా సాగిస్తున్న దాడుల్లో మొత్తం 12 మంది మరణించారని, వారిలో ఒకరు భారతీయుడని ఆయన వెల్లడించారు. గత ఐదు రోజులుగా రష్యా డ్రోన్లు, క్షిపణులతో దాడులను తీవ్రతరం చేసిందని జెలెన్‌స్కీ 'ఎక్స్' వేదికగా తెలిపారు. కీవ్, ఖేర్సన్, డొనెట్స్క్, జపోరిజియా సహా పలు కీలక ప్రాంతాలపై ఈ దాడులు జరిగాయని పేర్కొన్నారు. రష్యా ఉద్దేశపూర్వకంగానే పౌరులను లక్ష్యంగా చేసుకుంటోందని ఆయన ఆరోపించారు. తమకు గగనతల రక్షణ వ్యవస్థలు తగినన్ని లేవని, ఈ విషయంలో అంతర్జాతీయ సమాజం సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అయితే, మరణించిన భారతీయ పౌరుడి వివరాలను గానీ, అతను ఎక్కడ మరణించాడనే అంశాన్ని గానీ అధ్యక్షుడు వెల్లడించలేదు. ఈ ఘటనపై కీవ్‌లోని భారత రాయబార కార్యాలయం తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపింది. భౌతికకాయాన్ని వీలైనంత త్వరగా స్వదేశానికి తరలించేందుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ దిశగా మృతుడి కుటుంబం, అతను పనిచేస్తున్న సంస్థ, అలాగే ఉక్రెయిన్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు రాయబార కార్యాలయం వెల్లడించింది.

# అంబేద్కర్ దేవుడు కాదు..అసాధారణ మానవుడు...!

ప్రపంచ చరిత్రలో కొన్ని పేర్లు కాలాన్ని దాటి నిలిచిపోతాయి.ఆ పేర్లు కేవలం ఒక వ్యక్తిని మాత్రమే సూచించవు.ఒక ఆలోచనను,ఒక ఉద్యమాన్ని,ఒక సామాజిక మార్పును సూచిస్తాయి.అలాంటి పేర్లలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పేరు అగ్రస్థానంలో ఉంటుంది.డా.బీ ఆర్ అంబేద్కర్‌ను దేవుడిగా పూజించాల్సిన అవసరం లేదు.ఆయనకు దైవత్వం ఆపాదించాల్సిన అవసరం అంతకంటే లేదు.కానీ,అదే సమయంలో, ఆయనను కించపరచడం,ఆయన చారిత్రక పాత్రను చిన్నచూపు చూడడం, ఆధారాలున్న చరిత్రను ప్రశ్నించకుండా తిరస్కరించడం కూడా సమర్థించదగినది కాదు. “అంబేద్కర్ దేవుడు కాదు..ఒక అసాధారణ మానవుడు..”దేవుడిగా మార్చాల్సిన అవసరం లేదు..చరిత్ర నుంచి చెరిపేయాలనే ప్రయత్నం కూడా అవసరం లేదు.ఆయన గొప్పతనం ఆయన ఏ కులంలో పుట్టాడన్న దానిలో లేదు.ఆయన పుట్టిన సామాజిక పరిస్థితులను అధిగమించి ఏ స్థాయికి ఎదిగారన్న దానిలో దాగి ఉంది.దేశంలో కులవివక్ష, అంటరానితనం, పేదరికం, సామాజిక అవమానాలు తీవ్రంగా ఉన్న కాలంలో ఒక అణగారిన వర్గంలో జన్మించిన వ్యక్తి ప్రపంచంలోని అత్యుత్తమ విద్యాసంస్థల గడప తొక్కడం అంత సాధారణ విషయం కాదు.దానికి కొంతమంది సహకరించి ఉండొచ్చు. అయినా అందరికీ ఆ నిబద్ధత ఉండాలని లేదు.విద్యను మాత్రమే ఆయు ధంగా చేసుకుని తనకు జరిగిన అవమానాలను అధిగమించి,తన జీవితాన్ని మార్చుకోవడమే కాకుండా, తన లాంటి కోట్లాది మంది భారతీయుల జీవితాలను మార్చడానికి ఆ జ్ఞానాన్ని ఉపయో గించడం మరింత అసాధారణ విషయం.కొలంబియా యూనివర్సిటీ,లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ వంటి ప్రపంచ ప్రఖ్యాత విద్యాసంస్థల్లో ఉన్నత విద్యను అభ్యసించిన అంబేద్కర్ కేవలం డిగ్రీలు సంపాదించిన సాధారణ విద్యావంతుడు కాదు.ఆయన ఆర్థికశాస్త్రం, న్యాయశాస్త్రం, రాజకీయశాస్త్రం, సామాజిక శాస్త్రం, చరిత్ర, పలురాజ్యాంగ వ్యవస్థలపై లోతైన అధ్యయనం చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి.ఆయన జ్ఞానం కేవలం పుస్తకాల పుటల్లో నిలిచిపోలేదు. అది సామాజిక మార్పు కోసం ఒక ఆయుధంగా మారింది.తనపై జరిగిన అవమానాలను వ్యక్తిగత ప్రతీకారంగా మార్చుకోకుండా,అదే వివక్షకు గురవుతున్న సమాజం కోసం పోరాటంగా మలిచిన వ్యక్తి అంబేద్కర్.అందుకే ఆయనను కేవలం “రాజ్యాంగ నిర్మాత” అనే ఒక్క పదంతో పరిమితం చేయడం కూడా ఆయన జీవితాన్ని చిన్నదిగా చూడటమే.రాజ్యాంగం ఒక్కరి రచన కాదు.. కానీ,అందులో డా.బాబాసాహెబ్ అంబేద్కర్ పాత్రను చెరిపేయలేం.భారత రాజ్యాంగం గురించి మాట్లాడేటప్పుడు ఒక వాస్తవాన్ని నిజాయితీగా అంగీకరి ంచాలి. మన భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ ఒక్కడే రాయలేదని ఆయనే రాజ్యాంగ సభలో ఉటంకి ంచారు. బి.ఎన్.రావు రాజ్యాంగ సలహా దారుగా పనిచేశారు.ఒక ముసాయిదా రాజ్యాంగాన్ని డ్రాఫ్ట్ చేశారు.వివిధ కమిటీలు తమ నివేదికలను సమర్పించాయి. రాజ్యాంగ సభలో అనేకమంది సభ్యులు విస్తృతంగా చర్చించారు. డ్రాఫ్టింగ్ కమిటీ సభ్యులు కూడా కొందరు కొంతమేరకు పనిచేశారు. చీఫ్ డ్రాఫ్ట్స్‌మన్ ఎస్.ఎన్.ముఖర్జీ తదితరులు కూడా కీలకమైన సేవలు అందించారు.అందరి కృషి కలిసే భారత రాజ్యాంగం రూపుదిద్దుకుందని అంబేద్కర్ గర్వంగా చెప్పారు.దానిని మళ్ళీ మళ్ళీ మన స్వార్థం కోసం వివాదంగా మార్చి వాడుకోవడం అవివేకం. అయితే ఈ వాస్తవాన్ని చెప్పడం కోసం అంబేద్కర్ పాత్రను నామమాత్రంగా మార్చడం చరిత్ర కాదు.డ్రాఫ్టింగ్ కమిటీకి అధ్యక్షుడిగా అంబేద్కర్ బీ.ఎన్.రావు ఇచ్చిన ముసాయిదా రాజ్యాంగానికి అనేక సవరణలు చేశారు.మార్పులు చేర్పులు చేసి భవిష్యత్ భారతానికి సరిపడా తీర్చిదిద్ది రాజ్యాంగ సభ ముందు నడిపించారు. సభలో అనేక సవరణలు,అనేక అభ్యంతరాలు, వందల ప్రశ్నలకు సమాధానాలు ఆయన ఇచ్చారు. ఆయన ఒక్కరే సంక్లిష్టమైన రాజ్యాంగ అంశాలను సభకు విపులంగా వివరించారు. ముఖ్యంగా దేశంలో మనుషుల సమానత్వం,వివక్ష నిర్మూలన, అంటరానితనం నిర్మూలన, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కులు వంటి అంశాలపై ఆయన ఆలోచనలు రాజ్యాంగ నిర్మాణంలో ప్రత్యేక ప్రాధాన్యం పొందాయి.అందుకే “అంబేద్కర్ ఒక్కడే రాజ్యాంగం రాశాడు” అనడం ఎలా అతిశయోక్తో.అదే సమయంలో “అంబేద్కర్ పాత్ర ఏమీ లేదు” అనడం కూడా చారిత్రక అబద్ధమే.



**-ఈ రెండు అంచుల మధ్యే వాస్తవ చరిత్ర ఉంది**

అంబేద్కర్‌ను దేవుడిగా చేయాల్సిన అవసరం ఎందుకు లేదు? ఒక మహా నాయకుడిని దేవుడిగా మార్చిన క్షణం నుంచి ఆయనను ప్రశ్నించడం కష్టమవుతుంది. కానీ,అంబేద్కర్‌ను మనిషిగా చూస్తే ఆయన దేశంకోసం చేసిన ఆలోచనలను చదవవచ్చు. ఆయనతో ఏకీభవించని అంశాలను చర్చించవచ్చు. ఆయన రాజకీయ నిర్ణయాలను విమర్శించవచ్చు. ఇంకా ఆయన సిద్ధాంతాలతో విభేదించవచ్చు..అదే నిజమైన ప్రజాస్వామ్యం. రాజ్యాంగం ప్రకారం అంబేద్కర్‌కు గౌరవం అంటే ఆయనను విమర్శలకు అతీతుడిగా చేయడం కాదు.ఆయనను విమర్శించే టప్పుడు కూడా వాస్తవాలను గౌరవించడం అత్యంత ముఖ్యం.అంబేద్కర్ స్వయంగా రాజ్యాంగ నిర్మాణంలో తన సహచరుల కృషిని గుర్తించారు. తనకు వస్తున్న కీర్తిలో ఇతరుల భాగస్వామ్యాన్ని ఆయన స్వయంగా ప్రస్తావించారు.మరి ఆయనను గౌరవించడానికి ఇతర రాజ్యాంగ నిర్మాతల కృషిని ఎందుకు దాచాలి? అలాగే బి.ఎన్.రావు,ఇతర కమిటీలు, డ్రాఫ్టింగ్ కమిటీ సభ్యుల కృషిని గుర్తించడానికి అంబేద్కర్ పాత్రను ఎందుకు తగ్గించాలి? ఒకరి కృషిని గుర్తించడం కోసం మరొకరి కృషిని చరిత్ర నుంచి తొలగించాల్సిన అవసరం లేదు.

**-కల్పిత నాయకుడు అనే ముద్రకు ఆధారం ఏమిటి?**

ఇటీవలి కాలంలో అంబేద్కర్‌ను ఉద్దేశించి “కల్పిత నాయకుడు” వంటి పదాలు వినిపిస్తున్నాయి. ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతుంది.అంబేద్కర్ అనే వ్యక్తి చారిత్రకంగా ఉన్నాడా లేదా? అనే ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి మన దగ్గర విస్తారమైన పత్రాలు ఉన్నాయి.ఆయన జననం, విద్య, ఉద్యోగం, న్యాయవృత్తి,రాజకీయ జీవితం, పార్లమెంటరీ ఎన్నికలు, రచనలు, ప్రసంగాలు, శాసనసభ కార్యక లాపాలు, రాజ్యాంగ సభ చర్చలు,సమకాలీన నాయకులతో ఆయన సంబంధాలు..అన్నింటికీ పత్రబద్ధమైన ఆధారాలు ఉన్నాయి. అందువల్ల “అంబేద్కర్ అనే వ్యక్తి కల్పితం” అనే అర్థంలో “కల్పిత నాయకుడు” అని చెప్పే సాహసం ఎవరూ చేయరు,చేయలేరు.కానీ, “అంబేద్కర్ చారిత్రకంగా ఉన్న వ్యక్తే.అయితే తరువాత ఆయన చుట్టూ నిర్మించబడిన మహానాయకుడి ప్రతిమలో కొంత అతిశయోక్తి ఉంది” అని ఎవరైనా వాదిస్తే,అది పరిశోధనకు సంబంధించిన మరో ప్రశ్న.దానిని ఆధారాలతో చర్చించవచ్చు.ఆ విమర్శకు తలుపులు మూయాల్సిన అవసరం లేదు.కానీ, చరిత్రకు తలుపులు మూసి విమర్శను స్వేచ్ఛగా వదిలేయడం కూడా ప్రజాస్వామ్యం కాదు.

**-అంబేద్కర్‌కు నిజమైన నివాళి ఏమిటి?**

ఆయన జయంతులకు,వర్ధంతులకు విగ్రహాలకు పూలమాలలు వేయడం మాత్రమే అంబేద్కర్‌కు ఇచ్చే నివాళి కాదు.ఆయన రాసిన పుస్తకాలను చదవడం, ఆయన చేసిన ఆలోచనలను అర్థం చేసుకోవడం, రాజ్యాంగంలో పొందుపర్చిన హక్కులను గౌరవిం చడం,సమాజంలో వివక్షను ప్రశ్నించడం,ప్రతి మనిషి గౌరవాన్ని కాపాడడం ఇవే ఆయనకు నిజమైన నివాళి.అంబేద్కర్ మనకు నేర్పిన అత్యంత గొప్ప ఆయుధం జ్ఞానం. ఆయనను స్మరించుకోవాలంటే ఆయన పేరును నినదించడం, నిందించడం కంటే ఆయన ఆలోచనలను ఆచరించడం ముఖ్యం. చరిత్రను మనకు అనుకూలంగా రాయడం కాదు.. నిజాన్ని అంగీక రించడం ముఖ్యం.అంబేద్కర్‌పై విమర్శలు ఉండకూడదని చెప్పడం సరైంది కాదు. ఆయన తప్పులను చర్చించవచ్చు. ఆయన రాజకీయ నిర్ణయాలను ప్రశ్నిం చవచ్చు. ఆయన సిద్ధాంతాలతో విభేదించవచ్చు. అదే ప్రజాస్వామ్య సౌందర్యం. కానీ, విమర్శ పేరుతో చారిత్రక ఆధారాలను నిర్లక్ష్యం చేయడం మాత్రం సమాజానికి అత్యంత ప్రమా దకరం. అంబేద్కర్‌ను దేవుడిగా మార్చడం అవసరం లేదు.అలాగే ఆయనను కల్పిత నాయకుడిగా మార్చడం కూడా అవసరం లేదు.ఆయనను ఆయన ఉన్నట్టుగానే చూడాలి. వివక్షను ఎదుర్కొన్న మనిషిగా..విద్యతో ప్రపంచాన్ని జయించిన మేధావిగా..సామాజిక అన్యాయాన్ని ప్రశ్నించిన సంస్కర్తగా.. న్యాయవేత్తగా.. ఆర్థికవే త్తగా.. రాజకీయ నాయకుడిగా..రాజ్యాంగ నిర్మాణ ంలో కీలక బాధ్యత వహించిన నాయకుడిగా.. మరియు ముఖ్యంగా తన జీవితాన్ని తనకోసం మాత్రమే కాకుండా,దేశ ప్రజల సమానత్వం కోసం అంకితం చేసిన అసాధారణ మానవుడిగా చూడాలి. అంబేద్కర్ దేవుడు కాదు. కానీ,ఆయన సాధించినది సాధారణ మనిషి ప్రయాణం కూడా కాదు.అందుకే ఆయనను పూజించాల్సిన అవసరం లేదు.. చదవాలి. ఆయనతో ఏకీభవించాల్సిన ప్రతి విషయం ఉండకపోవచ్చు..కానీ,ఆయనను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలి. విమర్శించవచ్చు..కానీ,చారిత్రక ఆధారా లతో విమర్శించాలి.ఇతర రాజ్యాంగ నిర్మాతలను గుర్తించాలి. కానీ,అందుకోసం అంబేద్కర్ పాత్రను చెరిపేసే కుట్రకు పునాదులు వేయకూడదు. ఎందుకంటే చరిత్ర ఎవరి సొత్తు కాదు.చరిత్రకు నిజం మాత్రమే సొంతం.అంబేద్కర్‌కు ఈ దేశం ఇచ్చే నిజమైన నివాళి కూడా అదే..దైవత్వం కాదు,దూషణ కాదు, అంధభక్తి కాదు,అంధవిమర్శ కాదు, నిజాన్ని తెలుసుకోవడం, నిజాన్ని చెప్పడం. నిజాన్ని గౌరవించడం.. అదే భారతదేశం అంబేద్కర్‌కు ఇచ్చే అసలైన గౌరవం.

✍ గంట సోమన్న,
ధర్మఘంట చీఫ్ బ్యూరో

## వెయ్యి రోజుల ప్రజాపాలనకు ఘన స్వాగతం

**-రామగుండం నవనిర్మాణ నాయకుడికి అడుగడుగునా జన నీరాజనం.**

**-1500 మందితో భారీ ర్యాలీ.**



వెయ్యి రోజుల ప్రజాపాలనలో రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్న రామగుండం నవనిర్మాణ నాయకుడు, రథసారథి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీకి ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ సామాజిక, కార్మిక, వర్తక, వాణిజ్య సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.స్థానిక ప్రధాన చౌరస్తా నుంచి ప్రారంభమైన ఈ భారీ ర్యాలీ రీగల్ షూ మార్ట్ సెంటర్, లక్ష్మీనగర్ టీ జంక్షన్, కళ్యాణ్‌నగర్ చౌరస్తా, సిటీ స్కాన్ సెంటర్, డాక్టర్స్ స్ట్రీట్, ఓల్డ్ అశోక్ సెంటర్ మీదుగా తిరిగి ప్రధాన చౌరస్తాకు చేరుకోవడంతో ఘనంగా ముగిసింది.ర్యాలీ సందర్భంగా లక్ష్మీనగర్ టీ జంక్షన్ వద్ద ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజాపాలనలో రామగుండం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రామగుండం భవిష్యత్ అభివృద్ధికి చేపట్టబోయే మరిన్ని కార్యక్రమాలను సైతం వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్ బాబు గార్ల సహకారంతో నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు, అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురాగలుగుతున్నామని తెలిపారు. రామగు ండం నియోజకవర్గంలో దాదాపు రూ.900 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు. రామగుండం అభివృద్ధి ఒక్కరి వల్ల సాధ్యమైంది కాదు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల కృషి, ముఖ్యంగా రామగుండం ప్రజల ఆశీర్వాదంతోనే ఈ అభివృద్ధి సాధ్యమవుతోంది. భవిష్యత్‌లో రామగు ండాన్ని మరింత అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దుతాం అని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. రామగుండంలో జరుగుతున్న అభివృద్ధిపై అవగాహన లేకుండా ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తిప్పికొట్టారు. ప్రతిపక్షాలు విమర్శలు చేయడం కాదు ఒక్కసారి రామగుండం వీధుల్లోకి వచ్చి జరుగుతున్న అభివృద్ధిని చూస్తే వాస్తవం ఏంటో వారికి అర్థమవుతుంది. ప్రజల కళ్లముందు జరుగుతున్న అభివృద్ధే మా పాలనకు నిదర్శనం అని అన్నారు. వెయ్యి రోజుల ప్రజాపాలనను ఆశీర్వదించిన రామగుండం నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శిరస్సు వంచి నమస్కారాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఎప్పటిలాగే ప్రజా క్షేత్రంలో ఉంటూ మరింత సమయాన్ని ప్రజలకు కేటాయించాలని, అర్హులైన ప్రతి నిరుపేదకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రత్యేక ప్రచార రోజులను ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలి



**-ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమావేశాలు**

**-జిల్లా ఎన్నికల అధికారిడ కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**

మంగళవారం సాయంత్రం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ బి చెన్నయ్య తో కలిసి గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా సవరణ పై సమావేశంలో ప్రత్యేక ఓటరు నమోదు, ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన సమస్యలను పరిష్కరిం చుకునేందుకు ఎన్నికల సంఘం నిర్వహి స్తున్న ప్రత్యేక ప్రచార రోజులను ప్రతి ఒక్క ఓటరు సద్విని యోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, సూచిం చారు. సెప్టెంబర్ 16 వరకు ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్ర మాన్ని నిర్వహిం చనున్నట్లు, సెప్టెంబర్ 5, 6, 12, 13 తేదీల్లో ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓలు) అందు బాటులో ఉంటారని తెలిపారు. ఈ అవకా శాన్ని ఉపయో గించుకొని ఫారం-6 ద్వారా నూతన ఓటర్లుగా నమోదు చేసుకోవడంతో పాటు, ఫారం-7, ఫారం-8కు సంబం ధించిన అభ్యం తరాలు, మార్పులు, చేర్పులు తదితర సమస్యలను పరిష్కరిం చుకో వచ్చని పేర్కొన్నారు. ఇంతకు ముందు ఎన్యూమరేషన్ ఫారా లు పొందని ఓటర్లు కూడా ఈ ప్రత్యేక ప్రచార రోజుల్లో ఫారం-6తో పాటు డిక్లరేషన్ ఫారాన్ని జత చేసి బీఎల్‌ఓలకు అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఓటర్లకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు బీఎల్‌ఓలు క్షేత్రస్థా యిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఎస్ఐఆర్‌లో భాగం గా నోటీసులు అందుకున్న ఓటర్లు హియ రింగ్‌కు హాజ రయ్యే సమయంలో సంబంధిత ధ్రువపత్రాలను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. రీ-హియరింగ్‌కు ఒకసారి మాత్రమే అవకాశం ఉన్నందున, ఓటర్లు తమకు సంబంధించిన అన్ని ఆధారాలను ముందుగానే సిద్ధం చేసుకొని హాజరు కావాలని సూచిం చారు. ప్రభుత్వం జారీ చేసిన వివిధ రకాల ధ్రువపత్రాల్లో ఆధార్, కుల ధ్రువీకరణ పత్రం, ఎస్ఎస్‌సీ ధ్రువపత్రం, జనన ధ్రువీకరణ పత్రం వంటి పత్రాలు ముఖ్యమైన ఆధారాలుగా ఉపయోగ పడతా యని తెలిపారు. 2004 తర్వాత జన్మించిన వారు తమ తల్లిదండ్రులిద్దరికీ సంబంధించిన ధ్రువపత్రాలతో పా టు సంబంధిత ఓటరు ధ్రువపత్రాన్ని సమర్పించాలని, 2004 కు ముందు జన్మించిన వారు తమకు సంబంధించిన ధ్రువప త్రాలతో పాటు తల్లి లేదా తండ్రికి సంబంధించిన ఆధారా లను విధిగా సమర్పించాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు దాదాపు లక్ష నోటీసులను ఓటర్లకు అందజేసి నట్లు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు నిర్ణీత సమ యంలో హియరింగ్‌కు హాజరై, అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించి ఎన్నికల సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవి కుమార్, ఎన్నికల డీటీ కల్పనతో పాటు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ తరఫున హబీబ్, బీజేపీ తరఫున రాజేందర్, టీడీపీ తరఫున బాలకృష్ణ, వైఎస్సార్‌సీపీ తరఫున ఎం.డి. హుస్సేన్, బీఆర్ఎస్, బీఎస్పీ పార్టీల ప్రతినిధులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది నిరసన





శంకరపట్నం మండల తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. రాష్ట్ర సంఘాల పిలుపు మేరకు చేపట్టిన ఈ నిరసనలో సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమ లు చేయాలని, పెండిం గ్‌లో ఉన్న డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, పీఆర్సీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్ఐ రాములు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కరించాలని కోరారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో తదుపరి కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో టీఆర్జీఈఏ సహాయ నాయకురాలు రజిని, ఆర్ఐ రాములు, జూనియర్ అసిస్టెంట్ల నాయకులు వినోద్, మండల జీపీఓ అధ్యక్షుడు ఎం.డి. జాఫర్, ఉపాధ్యక్షుడు కె. నరేష్, కార్యదర్శి రామారావు, జీపీఓలు స్వామి, సారయ్య, రాజు, తిరుపతి, నరేష్, ప్రవీణ్, భాస్కర్, శ్రీనివాస్, రమణ, శిరీష, సంపత్, రికార్డు అసిస్టెంట్ రాజు, టీఆర్జీఏ పింఛన్దారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జి. రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఎన్నిక

ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షులు సాపేవార్ కిష్టయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్, కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు మండల కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా మాలిక్ ఇద్రీజ్ ఖాన్, వంశీకృష్ణ, అబ్దుల్ అజీజ్, జనరల్ సెక్రెటరీగా రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గోవింద్ పటేల్, విజయభారతి, నగరం మహిరాజ్, జై భీమ్, సెక్రటరీగా రామారావు, సాయినాథ్, పోతా రెడ్డి, పాష, సభ్యులుగా విట్టల్, భోజందర్, సరోజ, లోలం మురళి తో పాటు పలువురుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధ్యక్షులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ .. గ్రామ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సైనికులుగా .

## అదనపు కట్నం వేధింపులతో వివాహిత ఆత్మహత్య





అదనపు కట్నం కోసం భర్త వేధించడంతో వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గూడెప్పాడ్‌లో చోటుచేసుకుంది. సిఐ సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం.. చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామానికి చెందిన బుర్ర చందర్ సోదరి చల్లా అఖిల (24)కు ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ గ్రామానికి చెందిన చల్లా ప్రవీణ్‌రెడ్డితో 2022 డిసెంబర్ 4న వివాహం జరిగింది. వీరికి కుమారుడు అధిక్‌రెడ్డి ఉన్నాడు. అదనపు కట్నం రూ.50 వేలు ఇవ్వాలని భర్త వేధింపులకు గురిచేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆగస్టు 31న భార్యాభర్తల మధ్య గొడవ జరిగినట్లు తెలిపారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 1న ఉదయం 7.30 నుంచి 8.40 గంటల మధ్య అఖిల ఇంట్లో ఉరేసుకుని మృతి చెందినట్లు సిఐ సంతోష్ తెలిపారు. ఫిర్యాదు మేరకు ఆత్మకూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి చర్యలు తీసుకోవాలి





**-మానవీయ కోణంలో సేవలు అందించాలి**
**-రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**
**-ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, పథకాల అమలు**
**-సంక్షేమం, రూల్ ఆఫ్ రిజర్వేషన్ తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో ఐడీఓసీలో సమీక్ష సమావేశం**

జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజల అభ్యున్నతికి అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యుడు రాంబాబు నాయక్ జిల్లా పర్యటనకు రాగా, జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె స్వాగతం పలికి.. పుష్పగుచ్ఛం అందజేశారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, కమిషన్ సభ్యుడు రాంబాబు నాయక్ తో కలిసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, పథకాల అమలు, సంక్షేమం, రూల్ ఆఫ్ రిజర్వేషన్ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ.. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అందుతున్న పథకాలు, సంక్షేమం, అట్రాసిటీ కేసుల పరిష్కారం గురించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే అన్ని పథకాలు అర్హులైన ఎస్సీ, ఎస్టీలకు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంఖ్య, అంబేద్కర్ ఓవర్సీస్ పథకం, కులాంతర వివాహాల ఆర్థిక చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, జాబ్ కార్డు కలిగిఉన్న ఎస్సీ, ఎస్టీలకు కల్పిస్తున్న పని వివరాలను అధికారుల ద్వారా సమీక్షించారు. ఇప్పటివరకు నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు ఛార్జ్ షీట్ దాఖలు వివరాలు తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద నమోదయిన కేసుల దర్యాప్తు త్వరితగతిన, పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. బాధితులకు నష్ట పరిహారం అందేవిధంగా చూడాలని వివరించారు. ప్రతినెలా చివరి వారంలో మండలాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహించాలని పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు అందరూ సమావేశాల్లో పాల్గొని, ప్రజల్లో ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం అమలుపరుస్తున్న పథకాలు, చట్టాల గురించి అవగాహన కల్పించాలని వివరించారు. ప్రజలకు మానవీయ కోణంలో సేవలు అందించాలని సూచించారు.ఖచ్చితంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించాలని సూచించారు. ఏవైనా అభివృద్ధికి సంబంధించి నిధులు పెండింగ్ ఉంటే రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి విడుదల అయ్యేటట్లు చూస్తానని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ ప్రజల అభ్యున్నతితో పాటు, జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా మరింత కృషి చేయాలని తెలిపారు. ఆయా శాఖల అధికారులు అందరికీ అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో లోని పారిశుధ్య కార్మికులకు ఎస్ బీ ఐ బ్యాంక్ ఖాతాలు తీయించాలని, దీంతో కార్మికులకు భీమా సౌకర్యం ఉందని తెలిపారు. లిజిల్లా కలెక్టర్ కు అభినంద నలిజిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సేవలను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అభినందించారు. జిల్లా కలెక్టర్ అందరికీ ఒకే న్యాయం చేస్తారని పేర్కొన్నారు. విద్యార్థులు, ప్రజలకు అందిస్తున్న ఉత్తమ సేవలను కొనియాడారు. ఎస్సీ, ఎస్టీలకు మరింత ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. పోలీసులు, ఇతర శాఖల అధికారుల సేవలను అభినందించారు.లికామన్ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనంలిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను జిల్లాలోని ఎస్సీ, ఎస్టీలకు క్షేత్రస్థాయిలో అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి పాఠశాల, రెసిడెన్షియల్ విద్యాలయా ల్లో విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తూ, ప్రతి రోజూ కామన్ మెనూ అమలు చేస్తూ విద్యా బోధన సాగిస్తున్నా మన్నారు. అన్ని విద్యాలయాల్లో ప్రత్యేక అధికారులను నియమించి తనిఖీ చేయిస్తూ.. విద్యార్థులతో కలిసి భోజనం చేసేలా చూస్తున్నామని, ఏమైనా ఇబ్బందులు ఉంటే ఎప్పటిక ప్పుడు పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థు లందరికీ ఉపకార వేతనాలు, కులాంతర వివాహాల ఆర్థిక సహకారం, అంబేద్కర్ ఓవర్సీస్ ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వివరించారు. జిల్లా ఎస్పీ మహేశ్ బి గితె మాట్లాడుతూ.. జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాలు తెలియజేశారు. కేసుల దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేస్తున్నట్లు వివరించారు. వివిధ దశల్లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు న్యాయం కలిగేలా చూస్తామని అన్నారు. కేసుల దర్యాప్తు పారదర్శకంగా చేపడతామని తెలిపారు.ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు వివరాలు వెల్లడించారు. ఎస్ డీ ఎఫ్ కింద ఎస్సీలకు 169 పనులు అంచనా వ్యయం రూ. 4 కోట్ల 29 లక్షలు, ఎస్టీ లకు 38 పనులు అంచనా వ్యయం రూ. 89 లక్షలతో పనులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ ఏడాది మొత్తం 32 అట్రాసిటీ కేసులు నమోదు అయ్యాయని పోలీస్ శాఖ అధికారులు వివరించారు.జిల్లాలో ఎస్సీ 09 ప్రీ మెట్రిక్ హాస్టళ్లలో 337 మంది బాలురు, 80 బాలికలు, మూడు పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో 106 మంది బాలురు, 179 మంది బాలికలు చదువుతున్నారని తెలిపారు. ఎస్సీ స్టడీ సర్కిల్ లో ఐదు నెలల ఫౌండేషన్ కోర్సు లో 97మంది అభ్యర్థులు ఉన్నారని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలు 3వ తరగతి నుంచి 7వ తరగతి వరకు 1330, 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు రూ.1540, ఇంటర్ నుంచి పీజీ వరకు రూ.2100 డైట్ చార్జీలు పెంచిందని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే కాస్మొటిక్ చార్జీలు దాదాపు మూడు ఇంతలు పెంచిందని వెల్లడించారు.ఎస్టీ ఆశ్రమ స్కూల్స్, పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో కలిపి 85 బాలురు, 63 మంది బాలికలు ఉన్నారని వెల్లడించారు. టీజీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ లో స్కూల్, కాలేజీలు, డిగ్రీ కాలేజీల్లో కలిపి 3527 మంది ఎస్సీ విద్యార్థులు, 245 మంది ఎస్టీ విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు.ఎస్టీ ఆశ్రమ పాఠశాలల్లో 85 మంది, పోస్ట్ మెట్రిక్ విద్యాలయంలో 63మంది, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో 63 మంది ఎస్సీలు, 2081 మంది ఎస్టీలు చదువుతున్నారని వివరించారు.90 శాతం సబ్సిడీ పై 89 ఈవీ టూ వీలర్లు, 70శాతం సబ్సిడీ పై త్రీ వీలర్లు 46, 100 శాతం సబ్సిడీ పై 10 సోలార్ యూనివర్సల్ పంపు కంట్రోల్, 80శాతం సబ్సిడీ పై ఒక్కొకరికి 2 గేదెలు 49 యూనిట్లు అందించే ప్రక్రియ కొనసాగుతున్నదని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న వెల్లడించారు.ఎస్టీ ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ 61 మందికి రూ.17,82,000, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ 871 మందికి రూ. రెండు కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ కింద జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లు 2,315 మంది ఎస్సీలు, 436 మంది ఎస్టీలకు ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. టీ ప్రైడ్ కింద గత ఆర్థిక సంవత్సరంలో ఎస్సీలకు 233 యూనిట్లకు రూ.6 కోట్ల 90 లక్షలు, ఎస్టీలకు 76 యూనిట్లకు రూ.2కోట్ల 66 లక్షలు మంజూరు అయ్యాయని వెల్లడించారు.ఈ ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ కులాంతర వివాహాలు చేసుకున్న 44 మంది జంటలకు 2,50,000 వేల చొప్పున రూ. 1,10,00,000 బడ్జెట్ మంజూరు అయిందని తెలిపారు.జిల్లాలో పంచాయతీ రాజ్ శాఖ ఆద్వర్యంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ లు 5 నిర్మాణాలు రూ 2 కోట్ల 25 లక్షలతో పనులు చేపట్టామని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డిఆర్ఓ జయశ్రీ, వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, డీఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాసులు, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి సంగీత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ అధికారులు, వివిధ సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com